సాహితీ వారం వారం వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
4-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 215, పేజీలు : 10+6 వెల : 8.00

**విపక్ష ఐక్యతకోసం నితీశ్ యత్నాలు** 5లో

**జమ్ములో నేడు గులాం నబీ మొదటి సభ**

# శిశు సంరక్షణకు చర్యలు

- బాలింతలు, చూలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- పిల్లల్లో న్యూమోనియా నియంత్రణకు న్యూమోకోకల్ వ్యాక్సిన్ కచ్చితంగా అందించాలి
- క్రమపద్ధతిలో పిల్లలకు 10వ్యాక్సిన్‌లు వేయాలి: సిఎం జగన్



**విజయవాడ, సెప్టెంబరు3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కార్యచరణను చేపట్టింది. అందులో భాగంగా నిర్దేశిత ప్రోటోకాల్‌ను అనుసరించి వారికి 10 వాక్సిన్‌లు అందించేందుకు చర్యలను తీసుకుంటుంది. ఇదే సమయంలో బాలింతలు, చూలింతల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కాన్పు సమయంలో గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం జరిగేందుకు అన్ని చర్యలను చేపట్టింది. చిన్న పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులను ముందుస్తుగానే నియంత్రించే వ్యాక్సినేషన్ ప్రక్రియను క్రమపద్ధతిలో నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేయాలని పభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి నిర్దిష్ట వయస్సులోపు ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ ద్వారా తొమ్మిది వ్యాక్సిన్‌లు అందించేది. ఇప్పుడు వీటితో పాటుగా పిల్లల్లో న్యూమోనియా మరణాల నివారణకు 10వ వ్యాక్సినేషన్ అందజేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్య శాఖ అధికారులు ఆదేశించారు. ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన వైద్య, ఆరోగ్యశాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. శిశు మరణాలను నియంత్రించడంలో మన ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమంలో పారదర్శకత ఉండాలని సీఎంజగన్మోహనరెడ్డి సూచించారు. ఏయే వ్యాధులు ప్రాణాంతకమో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించింది. వీటిని నియంత్రించేందుకు పిల్లలకు వ్యాక్సిన్‌లను క్రమ పద్ధతిలో అందజేస్తోంది. ఇందులో భాగంగా పిల్లల్లో న్యూమోనియా ప్రాణాంతక సమస్య మారుతున్నట్లు గుర్తించారు. అందుకే ఈ సమస్యను చిన్నతనంలోనే నియంత్రించేందుకు 10 వ్యాక్సిన్‌గా న్యూమోకోకల్ కాంజ్యుగట్‌వ్యాక్సిన్‌ను అందిస్తోంది. పిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నియంత్రణ అత్యంత కీలకంశంగా సీం జగన్ తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశనం చేసారు. ప్రభుత్వం వైద్యఆరోగ్య విషయంలో తీసుకుంటున్న ప్రతి చర్య కచ్చితంగా అమలు చేయాల్సి వుందన్నారు. ఆస్పత్రుల్లో పిల్లలకు వైద్యంతో పాటుగా వారికి అవసరమైన అన్ని మందులు ఆస్పత్రుల్లో ఉండాలన్నారు. పిల్లలు, మహిళలకు వైద్యం అందించే విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని మందుల్లో నాణ్యత లేకపోతే ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. అందువల్ల అక్కడ డ్రగ్ స్టోర్లలో కూడా తరచూ కచ్చితంగా తనిఖీలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. క్రమం తప్పకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా చూడాలని, తద్వారా వారి ఉత్పత్తులపై ఎప్పటికప్పుడు తనిఖీలు జరుగుతాయని పేర్కొన్నారు. సమర్ధవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ నిర్వాహణపై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సిఎం సూచించారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బందిలేరనే మాట రాకూడదన్నారు. వైద్యసేవలు అందడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదన్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్ధవంతమైన ఔషద నియంత్రణ కోసం, పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. 18-44 ఏళ్లవారికి వ్యాక్సినేషన్‌ను అందించే క్రమంలో కార్యచరణ అవసరమన్నారు. ప్రజా సంబంధాలుండే ఉద్యోగులు, సిబ్బందికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కోవిడ్‌నివారణచర్యల్లో భాగంగా కొనుగోలుచేసిన కాన్‌సన్‌ట్రేటర్లు. డీ-టైప్ ≫2



## రూ. 136 కోట్లతో ఇంటింటికి కుళాయి

**- మంత్రి ఆదిమూలపు**

**ఒంగోలు, సెప్టెంబరు3, ప్రభాతవార్త ప్రతినిధి:** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఏఐఐబీ స్కీం ద్వారా రూ.136 కోట్లతో మంజూరైన ఇంటి ఇంటికి కుళాయి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ వెంకాయమ్మ, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌లు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. తర్వాత మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర పైలాన్ ప్రారంభించడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ≫2

## రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల బెడద

**సచివాలయం. సెప్టెంబరు 3. ప్రభాతవార్త:** రాష్ట్రంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరగటంతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికి, ఎడతెరిపిలేని వర్షాల తరువాత రాష్ట్రంలోని అనేక లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు పారిశుధ్య సమస్యలు ఏర్పడి దోమల సంఖ్య క్రమంగా పెరిగి పలు జిల్లాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. అనారోగ్య పాలైన వారిలో ఎక్కువగా జ్వరం, చలి, ఒంటినొప్పులు, తలనొప్పి, జలుబు వంటి లక్షణాలు ఉంటున్నాయి. సాదారణ వైరల్ ఫీవర్ అనుకొని చాలా మంది బాధితులు మెడికల్ షాపుల నుంచి మందులు తెచ్చుకొని రెండు, మూడురోజులు వాడినకూడా వారికి జ్వరం, జలుబు, ఒంటినొప్పులు తగ్గకపోవటంతో బాధితులు ప్రభుత్వ, ప్రవేటు వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుంటున్నారు. వీరిలో చాలామందికి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి తగినచికిత్స అందిస్తు న్నారు. గ్రామీణ ప్రాంతాలు, మన్యం ప్రాంతాలతో పాటు ముంపు ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల ప్రాభావం కొంత ఎక్కువ ఉన్నట్లు అధికారులు గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నారు. రోజుకి రోజుకి పెరుగుతున్న సీజనల్ వ్యాధులను ఆరికట్టడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.



## పోలీసులు తలదించుకునే పరిస్థితి రాకూడదు

**- పవన్ కల్యాణ్**

**అమరావతి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పోలీసులు నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, లేకపోతే తలదించుకునే పరిస్థితులు ఎదురౌతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పశ్చిమ జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలను వైఎస్సార్సీ వర్గాలు అడ్డుకున్న తీరు వారిలోని భయాన్ని తేటతెల్లం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. విజయవాడలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్‌ను జనసేన జెండా ఆవిష్కరించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. జగ్గయ్యపేటలో జనసేన పతాక ఆవిష్కరణ కోసం పార్టీ శ్రేణులు నిర్మించుకున్న జెండా దిమ్మెను అర్ధరాత్రి వైఎస్సార్సీ వర్గానికి చెందిన కొందరు జెసీబీతో కూల్చివేసిన ఘటనలో దోషులపై కేసు నమోదు చేయడానికి బదులు ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం సరికాదని ఆయన విచారం వ్యక్తంచేశారు. ఇది ఎంతవరకు సమంజసమో పోలీసులు ఆలోచించుకోవాలని ఆయనసూచించారు. జనసేన శ్రేణులు తల పెట్టిన ప్రతికార్యక్రమాన్ని అను ≫2



శనివారం తిరువనంతపురంలో జరిగిన దక్షిణాదిరాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌కు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, తెలంగాణ గవర్నర్ తమిళిసై, తదితరులు

**ప్రత్యేక హోదా సహా**

# విభజన హామీలు అమలు చేయండి

**దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం**

**విజయవాడ, సెప్టెంబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించడంతో పాటుగా విభజన హామీలన్నింటిని అమలు చేయాలని దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్‌లో ఎపి ప్రభుత్వం డిమాండ్‌చేసింది. ఈ విషయంలో కేంద్రం సానుకూలరీతిలో స్పందించాలని విజ్ఞప్తి చేసింది. 8ఏళ్లుగా విభజన హామీలు అమలు విషయంలో తాత్సర్యం జరగడం వల్ల ఎపి ఆర్థికంగా నష్టాలను చవిచూస్తోందని స్పష్టం చేసింది. కేరళ రాజధాని తిరువనంతరపురంలో శనివారం దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్, విద్యుత్తుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో పలువురు అధికారులతో కూడిన ప్రతినిధి బృందం ≫2

# మేల్‌ఛాట్ వస్త్రం రగడ

**రూ.50లక్షలు చెల్లించాలని టిటిడికి వినియోగదారుల కోర్టు ఆదేశం**

**తిరుమల,సెప్టెంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** సేవ టిక్కెట్‌కోసం నగదు చెల్లించిన భక్తుడికి ఆ సేవలో పాల్గోనే భాగ్యం కల్పించకపోవడంతో విసిగిపోయి ఆవేదనతో వినియోగదారుల కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఏకంగా 50లక్షల రూపాయలు చెల్లించాలని టిటిడికి సంచలన ఆదేశాలిచ్చింది. ఈ తీర్పుతో టిటిడి షాక్‌కు గురైంది. వివరాల్లోకి వెళితే..



అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే సేవల్లో వారపు సేవ ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేకం, వస్త్రం సేవలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ సేవలకోసం ధనవంతుల నుంచి సామాన్యభక్తులు కూడా పడిగాపులు కాస్తుంటారు. అదృష్టంకొద్దీ ఈ సేవలో పాల్గోనే భక్తులకు జన్మజన్మల పుణ్యం కలుగుతుందనే ప్రగాఢ విశ్వాసం ఉంది. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఈ సేవలను ఆన్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో కేటాయిస్తుంది. ఈ సేవా టిక్కెట్లు అదృష్టంకొద్దీ బుక్‌చేసుకున్న భక్తులు దర్శనం కోసం ఎదురుచూస్తుంటారు. అయితే 2019 అక్టోబర్ నుంచి దేశవ్యాప్తంగానేగాక ప్రపంచాన్ని కరోనా వైరస్ పట్టిపీడించడంతో 2022 వరకు దాదాపు రెండు సంవత్సరాలు స్వామివారి ఆర్జిత సేవలన్నీ రద్దుచేసి, ఆలయంలో ఏకాంతంగా నిర్వహించారు. దీంతో ఆయా సేవా టిక్కెట్లు పొందిన భక్తులకు టిటిడి సేవలో పాల్గొని స్వామిదర్శనం చేయించలేకపోయింది. అయితే ఆ సేవలకు బదులు విఐపి బ్రేక్‌దర్శనాలకు అనుమతించింది. అయితే కొందరు భక్తులు సేవకు మాత్రమే హాజరుకావాలని వేచిచూస్తుంటారు. ఇలా తమిళనాడు సేలంకు చెందిన హరిభాస్కర్ భక్తుడు మేల్‌ఛాట్ వస్త్రంకోసం 2006లో టిటిడికి 12,500 రూపాయలు చెల్లించాడు. అయితే ఇప్పటివరకు ఆయనకుసేవకు సంబంధించి పాల్గొనే సమాచారంగానీ అవకాశంగానీ ఇవ్వలేదు. అప్పటినుంచి తరచూ ఆయన టిటిడిని సంప్రదిస్తూనే వస్తున్నారు. దాదాపు 16సంవత్సరాలుగా చూస్తున్నా టిటిడి నుంచి స్పందన లేకపోయింది.

కరోనా సమయంలో విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని టిటిడి తెలిపింది. అయితే ఇందుకు భక్తుడు హరిభాస్కర్ సుముఖత చూపలేదు. మేల్‌ఛాట్‌వస్త్రం సేవ(ప్రతి శుక్రవారం స్వామివారికి జరిపే)కావాలని పట్టుబట్టాడు. అతని విన్నపాన్ని టిటిడి పట్టించుకోకపోవడంతో భక్తుడు సేలంలోని వినియోగదారుల ఫోరం కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.


దీనిపై విచారణ జరిపిన వినియోగదారుల కోర్టు భాస్కర్‌కు సంవత్సరం లోపు సేవకు అనుమతించాలని లేకుంటే 50లక్షలు రూపాయలు బాధితునికి ఇవ్వాలని ఆదేశించింది. ఇప్పుడు సంచలనంగా మారిన ఈ తీర్పుతో టిటిడి సందిగ్ధంలో పడింది.

అయితే సేవకు అనుమతించడం మంచిదని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి. మరీ దీనిపై టిటిడి ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే. శనివారం వరకు టిటిడికి ఈ తీర్పుపై ఎలాంటి ఆదేశాలు, సమాచారం అందలేదని ఆలయ వర్గాలు చెబుతున్నాయి.

# చతికిల పడిన టిడిపి

**20 శాతమైనా నమోదుకాని సభ్యత్వం: ఎంపి విజయసాయిరెడ్డి**

**విశాఖపట్నం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఎంతగా మభ్యపెడుతున్నా సభ్యత్వ నమోదులో 20 శాతం కూడా చేరుకోలేక టిడిపి చతికిల పడిందని రాజ్య సభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. 70 లక్షల టార్గెట్‌గా పెట్టుకొని నాలుగునెలలైనా, టిడిపి నాయకులే బల్క్‌గా దొంగ సభ్యత్వాలు నమోదు చేస్తున్నా ఉపయోగం లేదని శనివారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ పార్టీ కార్యకర్తలే టిడిపి లేదు, ఏమీ లేదంటున్నారు. అధికారంలోకి రాలేనన్న ఫ్రస్టేషన్‌తో సొంత పార్టీనేతలను కరిచేలా ఉన్నాడు. నేనులేస్తే మనిషికాను, కేసులు పెట్టండి, లేకపోతే సహించమంటూ టిడిపి నేతలపై చంద్ర బాబు చిందలేస్తున్నారన్నారు. తానెపుడూ పొత్తుల గురించి మాట్లాడలేదంటూ మళ్లీ బొల్లి కబుర్లే చంద్ర బాబు చెబుతున్నారని, వన్‌సైడ్ లవ్ అంటూ విరహవేదనతో ఢిల్లీలో షేక్ హ్యాండ్ ఇవ్వగానే మిత్ర విందలా మెలికలు తిరగలేదా బాబూ? ఆయన ప్రశ్నించారు. మీది ఏ సైడ్ లవ్ అయినా 2024మాత్రం వార్ వన్‌సైడ్ అదీ వైఎస్ఆర్సీ సైడే అని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు రాబోయే ఎపి అసెంబ్లీ ఎన్నికలపై క్లారిటీ రావడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ఆయన తన ఆయోమయాన్ని పంచుతున్నారన్నారు. అంతా సవ్యంగాజరిగితే జగన్ అధికారంలో ఉండేది ఇక 18 నెలలే అని, మంగళగిరి పార్టీ సమావేశంలో చంద్రబాబు అన్నారంటే మనం ఏమనుకోవాలని? ఆయన ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమర్ధ పాలకపక్షం మరింత ప్రజారంజకంగా పరిపాలించాలంటే ... మంచిబాధ్యత, వివేకం గతప్రతిపక్షం కూడా ఉండాలన్నారు. ప్రసుత్తం ఉన్న జగన్ ప్రభుత్వం నిజంగా చలనశీలత, నిరంతర చైతన్యం ఉన్న పాలకపక్షమన్నారు. కానీ, 40 ఏళ్ల చరిత్ర ఉన్న టిడిపి చంద్రబాబు నాయకత్వంలో నూరు సంవత్సరాల వయస్సులో ఉండే వృద్ధాప్యాన్ని సంపాదించిందన్నారు. చినబాబు లోకేష్ 2017లో తండ్రి మంత్రివర్గంలో చేరాక టిడిపి పాలన, పార్టీ యంత్రాంగం పూర్తిగా భ్రష్టుపట్టాయని విమర్శించారు. బాధ్యతగల చురుకైన ప్రతిపక్షంగా తనపాత్రను టిడిపి సవ్యంగా పోషించలేకపోతుందన్నారు. చినబాబుకు పరిపక్వత లేదనుకుందాం, పోనీ 72 ఏళ్ల చంద్రబాబు ఏమైనా టిడిపిని సమరశీల ప్రతిపక్షంగా ముందుకు దూకించగలుగుతున్నారాని ఆయన ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి పార్టీ మీటింగ్‌లో చంద్రబాబు అన్నారంటే ఆయన మైండ్‌సెట్ ఏమాత్రంమారలేదని స్పష్టమవుతుందన్నారు. 44 ఏళ్ల రాజకీయ అనుభవం పెట్టుకుని ఆయన పనికిమాలినమాటలు పార్టీ నేతలతో మాట్లాడుతున్నారంటే ఆంధ్రా జనం ఏమనుకోవాలని ఆయన అన్నారు.




## తవాసిల్దారు కార్యాలయంలో గుండెపోటుతో రైతు మృతి

**47 సంవత్సరాలుగా స్థలం కోసం ఒంటరి పోరాటం**

**చివరికి స్థలం సాధించకుండానే మృతిచెందిన రత్నం బోయడు**

**చిత్తూరు, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పెనుమూరు మండల తహసిల్దారు కార్యాలయంలో శనివారం ఓ రైతు గుండెపోటుతో మృతి చెందాడు. తనకు చెందిన స్థలం తనకు ఇప్పించాలని 47 సంవత్సరాలుగా ఒంటరి పోరాటం చేసిన పెనుమూరు మండలం రామకృష్ణాపురానికి చెందిన రత్నం బోయడు(64) చివరికి ఆ స్థలం సాధించకుండానే తహసిల్దారు కార్యాలయంలోనే గుండెపోటుతో సొమ్మసిల్లిపడి మృతి చెందాడు. తహసిల్దారు కార్యాలయంలో రైతు రత్నం బోయడు మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయంను ముట్టడించారు. రైతు రత్నం బోయడుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. పెనుమూరు మండలం రామకృష్ణాపురం గ్రామంకు చెందిన రత్నం బోయడుకు గ్రామ సమీపంలో 2.52 ఎకరాలు డికెటి పట్టా వుంది. అయితే ఈ స్థలంపై కన్నేసిన కొంతమంది ఈ స్థలం రత్నం బోయడుకు దక్కనీయ కుండా రెవెన్యూ అధికారుల ద్వారా అడ్డుకొన్నారు. ఈ స్థలం కోసం 47 సంవత్సరాలుగా రత్నం బోయడు అధికారంలో వున్న పార్టీ నాయకులతో పాటు రెవెన్యూ అధికారులతో పోరాటం సాగిస్తున్నాడు. 2008 సంవత్సరంలో ఈ స్థలంలోనే రెవెన్యూ అదికారులు కొంతమందికి ఇంటి పట్టాలు ఇవ్వడంతో ప్రస్తుతం 13 మంది లబ్దిదారులు ఈ స్థలంలో ఇళ్లను నిర్మించుకొన్నారు.

ఈ 13 మంది లబ్దిదారులకు ఇచ్చిన స్థలం మినహాయించి మిగిలిన స్థలంను తనకు ఇవ్వాలని రత్నం బోయడు రెవెన్యూ అధికారులపై ఏళ్ల తరబడి పోరాటం సాగిస్తున్నాడు. ఈ వ్యవహారంపై రైతు రత్నం బోయడు కోర్టును సైతం ఆశ్రయించాడు. రెండు రోజుల క్రితం రత్నం బోయడు తన స్థలంను చదును చేయడానికి ప్రయత్నించడంతో రెవెన్యూ అధికారులు అడ్డుకొన్నారు. దీనిపై నిరసన తెలపాలని నిర్ణయించిన రత్నం బోయడు శుక్రవారం పెనుమూరు తహసిల్దారు కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేశాడు. శుక్రవారం సాయత్రం వరకు దీక్ష సాగించిన రత్నం బోయడు ఆపై మళ్లీ శనివారం ఉదయం తహసిల్దారు కార్యాలయంకుచేరుకొని దీక్ష ప్రారంభించాడు. ఈ సమయంలో ఆర్ఐ నారాయణ రెడ్డి రత్నం బోయడును తహసిల్దారు కార్యాలయంలోకి పిలడంతో ఆయన వెళ్లాడు. అక్కడ ≫2



## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 60.97 కోట్లు |
| మరణాలు-65.01 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 7211 |
| మరణాలు - 25 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 151 |
| మృతులు -0 |

## కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు 2లో

04-09Pg2exHMNWJQE:Layout 1 9/4/22 12:19 AM Page 1






తిరువనంతపురంలో శనివారం జరిగిన దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఘనంగా సన్మానించిన దృశ్యం

# తెలంగాణలో 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు3:** హైదరాబాద్ సంస్థానం... అధికారికంగా స్వతంత్ర భారత దేశంలో 1948 సెప్టెంబర్ 17వ తేదీన విలీనం అయింది. ఈ తేదీపై రాజకీయంగానూ ఎన్నో ఏళ్లనుంచి చర్చ నడుస్తోంది కూడా. తాజాగా... శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 2022 సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. అంతేకాదు.... సెప్టెంబర్ 16,17,18 తేదీలల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.... 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమానికి 2022 సెప్టెంబర్ 17 నాటికి 75 సంవత్సరాల్లోకి అడుగిడుతున్న నేపథ్యంలో.... సెప్టెంబర్ 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ సెప్టెంబర్ 16,17, 18 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా... 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేబినెట్ సమావేశం నిర్ణయించింది. ఈ వజ్రోత్సవాల ముగింపు వేడుకలను వచ్చే ఏడాది 2023 సెప్టెంబర్ 16,17,18 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది.

**తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభం**

తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ప్రారంభంలో భాగంగా 3రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను కేబినెట్ నిర్ణయించింది. సెప్టెంబర్ 16వ తేదీన... రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలతో భారీ ర్యాలీలు నిర్వహించాలని తీర్మానించింది.

**సెప్టెంబర్ 17న జాతీయ జెండాను ఆవిష్కరించనున్న సిఎం కెసిఆర్**

సెప్టెంబర్ 17న సిఎం కెసిఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయజెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తారు. అదే రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో మంత్రులు, మున్సిపాలిటీ, పంచాయతీకేంద్రాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేబినెట్ స్పష్టంచేసింది.. అదే రోజు మధ్యాహ్నం, హైదరాబాద్‌లోని బంజారాభవన్, ఆదివాసీభవనాలను సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం మీదుగా ఇందిరా పార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియం వరకు గుస్సాడీ, గోండు, లంబాడి తదితర కళారూపాలతో సాంస్కృతిక ప్రదర్శనలతో భారీ ఊరేగింపు ఉంటుంది.

# శిశు సంరక్షణకు చర్యలు

≫ సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దీని కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లాల వారికి ఆక్సిజన్ ఆక్సిజన్ ప్లాంట్లు నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లా విస్తీర్ణం, ఆస్పత్రుల సంఖ్యను బట్టి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అలా నియమించే సిబ్బందికి అవసరమైన శిక్షణను అందించాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీలో ఇందు కోసం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ అనంతరం వీరిని ఆస్పత్రి మేనేజ్‌మెంటుకు అప్పగించాలన్నారు. ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణకు సంబంధించి ఐటీఐ, డిప్లమో కోర్సులో ప్రత్యేకత కల్పించడం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీరిపేర్, ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. నైపుణ్యం ఉన్న మానవ వనరుల సేవలకారణంగా. ఆస్పత్రుల నిర్వహణ మెరుగ్గా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకతను విధానాలను అవలంభిస్తోంది. నాణ్యత కలిగిన ఔషదాలే ప్రజలకు అందుబాటులో ఉండాలనే పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భాగంగానే క్షేత్ర స్థాయి నుంచి ఆస్పత్రులపై తరచుగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయంలో అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా తనిఖీ అధికారులు వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆ మేరకు ఆయన విలేజీక్లినిక్కులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్‌సీలు. ఎహెచ్‌సీలు, జీజీహెచ్‌లు, టీచింగ్ హస్పటిళ్లకు ఆదేశాలు జారీచేసారు. ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత, నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. పిల్లల్లో న్యూమనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజ్యుగట్ వ్యాక్సిన్‌ను (పిసివి) ఇవ్వనున్నట్లు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికల అనంతర ప్రగతిని సీఎం జగన్మోహనరెడ్డి అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యల శాస్త్రీయంగా అమలు చేయాలన్నారు. పిల్లలకు న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాకి కచి్ఛతంగా పిల్లలకు ఇవ్వాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాల్సిందిగా సిఎం జగన్ సూచించారు. విలేజ్, వార్డు క్లీనిక్‌లు ఏర్పాటైన తర్వాత అక్కడి నుంచి పిల్లలకు సమర్ధవంతంగా వ్యాక్సినేషన్ అందించాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు, పీడియాట్రిక్ సింప్టమ్స్ (పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు (టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులందరికి వ్యాక్సినేషన్ జరిగిందా!, లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు. పాఠశాలలు తెరిచినందున అక్కడ కోవిడ్ నిబంధనలు సమర్ధంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. పాఠశాలల్లో కరోనా నిర్ధారణ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు.

# కుళాయి

≫ ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. కనిగిరి ఆర్డీఓ సందీప్‌కుమార్ మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ యనమల సరితారెడ్డి, డాక్టర్ పెరుగు మురళికృష్ణ, వైస్ చైర్మన్ పులిశాంతి, వైస్‌చైర్ పర్సన్ రాచపూడి మానిక్యరరావు, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు హుస్సేన్‌రెడ్డి, ఎస్‌కే మీరావలి, కంటు గురవయ్య, సంగు సుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లావణ్య, మేడం, కనిగిరి నగర పంచాయతీ కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా నాగమ్మ, నక్క ఉమా, ఎర్రబల్లి దేవరాజు, పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తమ్మినేని సుజాత, ఎస్‌కే జాస్మిన్, సీహెచ్ మాధవి, దాసరి పద్మ, శ్రీరామ్ సతీష్, సయ్యద్ రిజ్వాన, బేం దేవకి సత్యవతి, దేవకి సాయి రాజీవ్, ఎస్‌కే కరిమున్, పసుపులేటి దీప, పులి వియలక్ష్మీ, చింతం శ్రీనివాసులు, గూడూరి అబ్రహం లింకన్, ఎస్‌కే సాహెరాబాను, పట్టణ ప్రజలు, వైఎస్సార్సీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



తిరువనంతపురంలో శనివారం జరిగిన దక్షిణాది జోనల్ కౌన్సిల్ మీటింగ్‌లో తెలంగాణ గవర్నర్ తమిళిసైకి మొమెంటో బహూకరిస్తున్న కేరళ సిఎం పినరయ్ విజయన్

## కీచక సైకలాజిస్టుకు 16 రోజుల జైలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా వున్నారు. గుంటూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హాస్టల్‌లో వుంటున్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్‌పట్టా అందుకునిఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యాసాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే తాను లెక్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన సెల్‌ఫోన్ నంబర్ఇచ్చి మానసిక అంశంలోఏదైనా అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతాననని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు. నాగేష్ చెబుతున్న మాటలను నమ్మిన వందమందికిపైగా అమ్మాయిలు, వివాహితలు ఇతనికి ఫోన్ చేస్తే సెక్స్ చాటింగ్ చేయడంతో పాటు వారితో అసభ్యంగా మాట్లాడేవాడు. దీంతో కొందరుబాధితులు షీ బృందాలకు ఫిర్యాదు చేశారు. దీనిపై నిఘా వుంచిన సిటీ షీ బృందాలు కీచకసైకలాజిస్టు నాగేష్ ఆటకట్టించారు. ఇతగాడి శృంగారలీలల వ్యవహారానికి సంబంధించిన ఛాటింగ్ వివరాలను సేకరించారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా దీనిపై విచారించిన న్యాయస్థానం 16 రోజుల జైలు శిక్షతో పాటు జరిమానాను విధించింది.

# రాకూడదు

≫ మతి లేదన్న సాకుతో పోలీసులు అడ్డుపడటం అధికార పార్టీకి వత్తాసు పలకడంగానే భావించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. అధికార పార్టీ నేతలు అన్ని కార్యక్రమాలను ముందస్తు అనుమతితనే చేస్తు న్నారా అని ప్రశ్నించారు. వాడవాడల్లో పెట్టిన విగ్రహాలకు, జెండా దిమ్మలకు వారు వేస్తున్న రంగులకు మున్సిపల్, పంచాయితీల నుంచి అనుమతులు పొందుతున్నారా అని అన్నారు. అనుమతులు లేని వాటిని పోలీసులు తొలగిస్తారా అని ఆయన చెప్పారు. జనసేన ఉనికిని తీసిపారేయడం ఎవరితరం కాదని, ప్రజలే పార్టీని కాపాడుకుంటారని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతోనే ఇంత జరుగుతున్నా ఇంకా రోడ్డు మీదకు రాలేదన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాను రోడ్డెక్కక తప్పదని హెచ్చరించారు. పోలీసులు సర్వీసు కాలమంతా డ్యూటీలోనే కొనసాగుతారని, రేపు మరో పార్టీ అధికారంలోకి వస్తే తలదించుకునే పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నట్లు పవన్ చెప్పారు.

# రైతు మృతి

≫ ఆర్ఐ నారాయణరెడ్డికి రైతు రత్నం బోయడుకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. రత్నం బోయడు తన పేరిట వున్న స్థలంను తనకు అప్పగించాలని డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వివాదం పెరిగడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో రత్నం బోయడికి గుండెపోటు రావడంతో తహసిల్దారు కార్యాలయంలోనే ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. కుప్పకూలిపోయిన రత్నం బోయడును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే రత్నం బోయడు మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన రత్నం బోయడు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తహసిల్దారు కార్యాలయం ఎదుట చేరుకొని కార్యాలయంను ముట్టడించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:03/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 358493
2nd Prize Rs.7000/- 94102
3rd Prize Rs.3500/-
19126 20574 34836 41302 44048
50215 63856 67998 97701 98072
4th Prize Rs.200/-
0631 0724 4230 5004 5949 6144 6482
6817 8716 8824
5th Prize Rs.100/-
0512 1547 3063 3426 3526 6996 7063
7855 8699 9992
6th Prize Rs.50/-
0126 1542 2915 3976 5448 7027 8909
0439 1554 2932 4011 5462 7033 8934
0563 1711 2968 4012 5576 7123 9189
0608 1719 2984 4058 5754 7245 9351
0842 1828 3011 4076 5829 7515 9409
0945 2162 3143 4081 6021 7852 9412
0947 2167 3481 4121 6069 8066 9598
1022 2175 3627 4145 6181 8200 9634
1355 2266 3731 4151 6376 8222 9815
1388 2434 3797 4355 6380 8272 9925
1409 2496 3820 4421 6395 8329
1413 2515 3866 4906 6432 8643
1422 2547 3872 5261 6523 8777
1498 2665 3884 5290 6680 8781
1500 2748 3968 5430 6911 8830

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 625747
2nd Prize Rs.7000/- 07342
3rd Prize Rs.3500/-
20420 20618 21264 22875 23415
37300 56831 77202 90019 93096
4th Prize Rs.200/-
0412 0647 1728 1957 2685 3781 7043
8383 8589 9714
5th Prize Rs.100/-
0356 0889 1053 2419 4319 4361 5860
6234 7638 8721
6th Prize Rs.50/-
0056 0896 2595 4453 6052 7416 8789
0101 1038 2601 4728 6147 7424 9103
0113 1207 2893 4730 6196 7520 9140
0171 1260 3060 4742 6407 7669 9147
0189 1333 3106 4747 6489 7961 9256
0324 1360 3302 4759 6512 8076 9266
0355 1398 3333 4835 6524 8120 9741
0437 1554 3703 4848 6703 8281 9783
0441 1611 4028 4927 6776 8309 9861
0465 1870 4071 5135 6900 8315 9874
0498 1901 4276 5465 7144 8434
0512 1971 4304 5702 7191 8690
0661 2362 4306 5784 7357 8723
0664 2363 4427 6011 7376 8731
0698 2371 4435 6014 7399 8748

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:03/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 782769
2nd Prize Rs.7000/- 73463
3rd Prize Rs.3500/-
01734 03830 04566 09530 10537
27276 33343 85345 95914 99454
4th Prize Rs.200/-
0425 2042 2844 5425 5624 6431 7032
7548 7995 8750
5th Prize Rs.100/-
0386 2044 3706 4005 4179 4756 6739
7141 8861 9601
6th Prize Rs.50/-
0069 1814 3460 4158 6033 7883 9286
0082 1825 3602 4183 6110 7970 9321
0101 1886 3627 4261 6570 8223 9329
0204 1985 3636 4540 6628 8353 9339
0273 2238 3759 4605 6733 8380 9502
0401 2255 3808 4669 6940 8388 9693
0416 2273 3846 4924 7108 8400 9740
0640 2411 3875 5093 7171 8435 9826
0667 2719 3896 5111 7176 8565 9859
0752 2747 3897 5218 7366 8907 9983
1058 2777 3978 5464 7498 8990
1355 3040 4014 5589 7630 9053
1459 3162 4016 5641 7778 9071
1638 3163 4056 5699 7825 9185
1692 3407 4081 5819 7857 9194

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 489168
2nd Prize Rs.7000/- 18851
3rd Prize Rs.3500/-
07252 11310 14743 55003 55593
57498 65366 79748 84522 98447
4th Prize Rs.200/-
0652 1158 1804 2286 3115 4784 6519
8071 9085 9907
5th Prize Rs.100/-
0505 0784 1473 4276 6247 7054 8793
8919 9074 9979
6th Prize Rs.50/-
0090 1425 2769 4404 6187 7811 9210
0163 1581 2859 4635 6262 8031 9238
0199 1666 3108 4967 6289 8142 9275
0222 1717 3131 5043 6467 8155 9432
0358 1944 3350 5051 6533 8219 9507
0374 1977 3376 5194 6648 8228 9548
0635 1990 3468 5263 6651 8241 9557
0684 2288 3584 5281 6741 8354 9772
0692 2293 3977 5365 6951 8443 9779
0799 2359 3992 5377 6998 8508 9963
1020 2382 4053 5408 7174 8546
1058 2583 4160 5749 7384 8550
1092 2591 4190 5755 7456 8687
1278 2686 4279 5781 7520 8768
1360 2765 4285 5869 7661 8951

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:03/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 143682
2nd Prize Rs.7000/- 40565
3rd Prize Rs.3500/-
01113 24291 32888 38980 49823
50729 71592 72375 74925 83693
4th Prize Rs.200/-
0655 0840 1045 1946 2992 5780 5899
7481 9346 9991
5th Prize Rs.100/-
0679 1332 2784 4782 4882 6147 6626
8771 9102 9669
6th Prize Rs.50/-
0018 1027 2342 3968 5308 7098 8715
0024 1293 2384 4119 5684 7284 8913
0078 1302 2415 4148 5717 7333 9198
0099 1312 2480 4222 5728 7534 9348
0103 1456 2486 4296 5731 7742 9630
0183 1510 2782 4301 5817 7769 9654
0266 1517 3116 4347 5858 7902 9713
0317 1579 3212 4440 5920 7966 9848
0322 1835 3214 4481 6057 8180 9851
0363 1947 3336 4520 6236 8285 9932
0447 2052 3354 4794 6252 8337
0630 2189 3503 4972 6356 8434
0838 2201 3712 5163 6366 8465
0928 2267 3759 5235 6763 8689
1025 2292 3881 5276 6856 8713

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 845735
2nd Prize Rs.7000/- 63997
3rd Prize Rs.3500/-
01686 14851 30657 40735 46365
46373 82585 83418 83937 84832
4th Prize Rs.200/-
0877 1444 3160 4258 7463 7501 8351
8477 8730 9263
5th Prize Rs.100/-
0522 1354 2033 2389 3982 5394 8392
9205 9343 9364
6th Prize Rs.50/-
0305 1779 3225 5036 6360 8150 8993
0330 1836 3313 5155 6386 8214 9208
0356 1859 3343 5320 6421 8230 9212
0424 1912 3366 5322 6452 8264 9373
0549 2176 3581 5338 6667 8282 9397
0570 2241 3702 5371 6722 8341 9456
1138 2245 3868 5474 6906 8408 9499
1149 2328 3911 5491 6990 8433 9641
1164 2344 4156 5552 7016 8475 9716
1468 2401 4192 5683 7094 8515 9854
1507 2450 4442 5716 7154 8842
1555 2849 4465 5727 7360 8846
1656 2900 4587 5790 7863 8915
1751 3032 4629 5860 7874 8968
1768 3121 4719 6063 7978 8973

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:03/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 975998
2nd Prize Rs.7000/- 64092
3rd Prize Rs.3500/-
00259 03896 16771 41431 47491
57384 67663 75467 77639 90019
4th Prize Rs.200/-
0058 1165 5310 5497 5752 6102 6808
7661 7850 8114
5th Prize Rs.100/-
0000 1428 3007 4364 4501 5309 6671
6921 7239 8167
6th Prize Rs.50/-
0021 1514 3326 5141 7045 7746 9120
0070 1565 3380 5153 7046 7922 9185
0106 1609 3566 5343 7051 7971 9191
0267 1727 3589 5351 7145 8143 9192
0369 1978 3715 5834 7209 8361 9225
0663 2032 3852 5920 7262 8586 9272
0717 2120 4133 6064 7318 8597 9364
0829 2417 4233 6288 7347 8661 9368
0874 2605 4357 6438 7417 8710 9601
0876 2645 4473 6449 7428 8823 9736
0978 2799 4553 6534 7505 8954
1131 2841 4697 6553 7513 8968
1176 2962 5009 6829 7524 8991
1204 3019 5017 6902 7570 8997
1457 3129 5034 7039 7699 9082

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 748349
2nd Prize Rs.7000/- 92355
3rd Prize Rs.3500/-
01955 03391 08639 16543 22446
22479 32339 32798 59729 67821
4th Prize Rs.200/-
0944 2201 3622 5349 5936 6604 6979
9074 9655 9845
5th Prize Rs.100/-
0182 1402 2688 2781 3370 4009 4431
4772 7904 9893
6th Prize Rs.50/-
0097 1190 2469 4305 5274 7049 9150
0333 1337 2578 4391 5449 7074 9198
0339 1430 2663 4568 5539 7109 9237
0350 1501 2841 4616 5892 7179 9288
0474 1794 2951 4734 5913 7306 9378
0513 1995 3216 4747 5981 7629 9562
0531 2005 3244 4884 5994 7752 9596
0702 2057 3270 4924 6006 7780 9699
0769 2106 3354 4975 6018 7902 9741
0881 2112 3469 5059 6067 8250 9843
0920 2126 3546 5061 6298 8662
0988 2145 3766 5176 6322 8665
1170 2287 4146 5226 6553 8677
1176 2438 4148 5270 6563 8795
1183 2466 4234 5272 6676 9079

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:03/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 422608
2nd Prize Rs.7000/- 27464
3rd Prize Rs.3500/-
03701 05699 26209 26286 26961
30197 44173 68945 72980 81016
4th Prize Rs.200/-
1261 1568 3264 3680 3836 4655 4736
7087 9534 9821
5th Prize Rs.100/-
0098 0186 4355 4431 5222 5330 6344
6627 9885 9985
6th Prize Rs.50/-
0067 1275 2329 4252 5835 7110 8882
0214 1437 2637 4365 5924 7134 8918
0245 1446 2745 4418 6086 7243 9095
0285 1478 2752 4468 6131 7476 9110
0359 1595 2946 4630 6136 7551 9327
0363 1656 2964 4748 6216 7656 9484
0461 1700 2969 4840 6343 7679 9511
0582 1713 3145 4945 6402 7795 9597
0645 1924 3260 5164 6488 7844 9683
0696 2039 3422 5234 6571 7988 9854
0820 2060 3458 5241 6686 8110
0878 2119 3490 5247 6767 8346
0922 2144 3506 5356 6796 8393
1035 2194 3545 5380 6834 8524
1180 2303 3843 5796 7007 8831

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 632613
2nd Prize Rs.7000/- 36150
3rd Prize Rs.3500/-
09584 23665 23697 28195 48682
58631 66918 76176 84000 94080
4th Prize Rs.200/-
0098 1111 2000 2573 6468 6820 7553
8193 8836 9730
5th Prize Rs.100/-
0004 3081 3416 3459 5470 5809 6309
6539 7081 9418
6th Prize Rs.50/-
0058 0729 2071 3687 5748 7137 8714
0091 0744 2090 3811 5757 7170 8743
0195 0781 2117 3827 5935 7268 9097
0243 1051 2133 3904 6032 7706 9359
0257 1052 2150 4071 6039 7715 9381
0368 1079 2443 4144 6097 7913 9417
0437 1102 2514 4336 6261 8047 9539
0481 1171 2599 4483 6359 8325 9816
0493 1254 2675 4502 6372 8353 9920
0514 1280 2713 4628 6434 8446 9984
0564 1355 3118 4864 6452 8479
0588 1569 3210 5047 6622 8545
0597 1769 3214 5176 6847 8568
0635 1792 3246 5214 6868 8601
0727 1835 3574 5591 6974 8655

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:03/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 583433
2nd Prize Rs.7000/- 48737
3rd Prize Rs.3500/-
15406 26654 37917 48836 59548
61215 61747 72300 83897 94308
4th Prize Rs.200/-
3583 5342 5696 6578 6841 7662 8385
8626 8876 9422
5th Prize Rs.100/-
5022 5481 5566 5940 6122 8320 8847
9280 9294 9906
6th Prize Rs.50/-
0085 1167 2701 3743 5065 6955 8940
0164 1251 2762 3747 5218 7234 8965
0211 1332 2862 3905 5323 7248 9042
0325 1621 2865 3910 5423 7387 9059
0475 1652 2957 3928 5839 7454 9063
0506 1735 3084 3993 5963 7492 9124
0534 1784 3160 4083 6337 7525 9275
0565 1881 3177 4106 6357 7815 9406
0598 1882 3299 4275 6576 7911 9555
0633 1955 3346 4312 6646 7949 9914
0728 1993 3381 4318 6657 7952
0745 2114 3434 4349 6733 7966
0776 2236 3564 4429 6809 8386
0911 2368 3677 4598 6892 8409
1140 2429 3687 4756 6953 8644

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 836934
2nd Prize Rs.7000/- 58945
3rd Prize Rs.3500/-
14166 25135 36326 47375 47515
58711 69941 71801 82842 93560
4th Prize Rs.200/-
0992 2319 2381 2470 3039 4386 6244
8605 8909 9771
5th Prize Rs.100/-
1454 1613 3691 3957 4318 4607 5033
5597 7431 8986
6th Prize Rs.50/-
0019 2026 3126 4347 5390 7421 8901
0029 2164 3161 4447 5540 7441 8907
0188 2265 3321 4591 5580 7566 9003
0397 2293 3426 4604 5718 7574 9038
0441 2344 3449 4763 5787 7653 9069
0587 2345 3659 4823 5866 7698 9098
0827 2373 3721 4867 5903 7754 9348
0993 2558 3814 5050 6710 7817 9394
1162 2573 3817 5138 6900 8141 9461
1245 2584 3822 5162 6906 8321 9846
1601 2649 3832 5206 6928 8334
1771 2688 4016 5216 6993 8364
1822 2778 4084 5262 7150 8445
1854 2913 4165 5366 7171 8707
1958 2965 4194 5386 7371 8855

# మోడీ, జగన్‌లు తిరిగి అధికారంలోకి రాలేరు!

## బిజెపిలో అలకలు మొదలయ్యాయి

## దేశానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనే

## కేంద్ర మాజీ మంత్రి డా॥చింతా మోహన్



**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిలు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఏమాత్రం లేదని, కారణం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉండటం వల్లేనని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి డా॥చింతామోహన్ జోస్యం చెప్పారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 250 మంది ఎంపీల మద్దతు ఉన్న నితిన్ గడ్కరీని పార్లమెంట్ బోర్డు నుండి తొలగించడం దారుణమన్నారు. బిజెపిలో రాజ్‌నాథ్ సింగ్, వెంకయ్యనాయుడులు లాంటి వారు కూడా సంతోషంగా లేరు. అందుకే ఆ పార్టీలో అలకలు ప్రారంభమయ్యాయని అన్నారు. పేదప్రజల ఆంకాంక్షలు నెరవేర్చే కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈనెల 7 నుండి కన్యాకుమారి నుండి మొదలయ్యే రాహుల్‌గాంధీ పాదయాత్ర సఫలమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ విధేయుడిని త్వరలో ఎన్నుకోవాలనేది అందరి ఆకాంక్ష అని ఆయన అన్నారు. దానికోసం అన్వేషణ ఇప్పటికే ప్రారంభమయిందన్నారు. ఏపిలో విద్యా ప్రమాణాలు నాశనమవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఖరే కారణమన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా సరైన వైద్యం రోగులకు అందడంలేదని వాపోయారు. మోడీ గద్దె దిగడానికి ఒక్క గ్యాస్ బండ విషయం చాలన్నారు. దీంతో పాటు జిఎస్టీ, డీ మానిటైజేషన్ లాంటివికూడా మోడీ పరాజయానికి కారణమవుతాయన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలనలో ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారని, దేశ ప్రజలు మునుపటిలా సంతోషంగా ఉండాలంటే తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన సమయం ఆసన్నమయిందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ రవి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజేంద్రనాయుడు, పంటా శ్రీనివాస్‌రెడ్డి, పూల చంద్రశేఖర్, పూతలపట్టు ప్రభాకర్, యార్లపల్లి గోపిగౌడ్, తేజోవతి, శాంతి యాదవ్, మునిశోభ, మీడియా తసమన్వయకర్త చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# అమలు చేయండి

≫ పాల్గొంది. ప్రభుత్వం వాదనను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఈ సమావేశంలో విన్పించారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యుత్తు బకాయిల చెల్లించాలని తెలంగాణా ప్రభుత్వంపై కేంద్రం మరింత ఒత్తిడి పెంచాలన్నారు. దీంతో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. పోలవరం ప్రాజెక్ట్‌కు పూర్తి నిధులు ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంగా పూర్తి చేయడానికి కేంద్ర సహాయ, సహకారాలు కోసం ప్రయత్నం చేయాలన్నారు. పోలవరం సత్వరం పూర్తి కావాల్సిన అవసరతను వివరించాలన్నారు. 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలన్న మన వాదనను గట్టిగా విన్పించాలన్నారు. కంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీయింబర్సుమెంటు చేయాలని డిమాండ్ గట్టిగా విన్పించాలన్నారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హక్‌గా ఇవ్వాలని కోరాలన్నారు. ఇప్పటికే కేంద్రం దృష్టిలో పెట్టిన ఈ అంశాన్ని నిర్దిష్టకాలంలో అమలు చేయించాల్సిన అవసరాన్ని వివరించాలన్నారు. సహాయ, పునరావాస(ఆర్‌అండ్ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) రూపంలో చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. రెవెన్యు గ్రాంట్‌తో సాటుగా ఏడు ఉమ్మడి జిల్లాల ప్యాకుజీ నిధులు, రామాయపట్నం పోర్టు, బోగాపురం ఎయిర్ పోర్టు, కృష్ణా జలాల పంపిణీ, నీటిపారుదల శాఖ పరిధిలోని పలు సమస్యల గురించి ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన, విద్యుత్తు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రస్తావించారు. ఏపీ, తెలంగాణా రాష్ట్రాల నడుమ సమస్యలు చర్చలు ద్వారానే పరిష్కారం కావాలని కేంద్రమంత్రి అమిత్‌షా సమావేశంలో వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

4-9-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
అష్టమి ఉ.7-22; త.నవమి తె.5-07
జ్యేష్ఠ రా.7-39
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**వృషభం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** వ్యాపారులకు కొన్ని చోట్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. ధన వృద్ధి.

**సింహం:** మొండి బకాయిలు వసూలు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**కన్య:** అనుకోని ధన లాభ సూచనలు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**తుల:** సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** క్రీడాకారులకు సానుకూలం. ఆశించిన ఫలితాలు ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. సకాలంలో పనులు పూర్తి కావు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

**మీనం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 12 మంది ఉత్తమ గురువులుగా ఎంపిక

**ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక**

**5వ తేదీన జరిగే గురుపూజోత్సవం రోజు సన్మానం**

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రతీ ఏడాది గురుపుజోత్సవం సందర్భంగా ఉత్తమ గురువులను ఎంపిక చేసి వారికి అవార్డులు ప్రధానం చేసి సన్మానం చేసే కార్యక్రమం అనాదిగా కొనసాగుతుంది. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో మొత్తం 12 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కాగా 2 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరందరికీ ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో అవార్డులు అందజేయనున్నారు. వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో కొందరిని ఎంపిక చేసి వారికి అవార్డులు ప్రధానం చేయడానికి విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంది. ఏలూరులోని శనివారపుపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన జి.శారద, కామవరపుకోట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి.నాగరాజు, భుజబలపట్నం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన వి.వెంకట రాజారావు, బండివారిగూడెం ఎంపియుపి పాఠశాలకు చెందిన కె.శ్రీనివాసరావు, రంగాపురం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన షేక్ వష్మన్ పాషా, ముసునూరు శిల్క్ నగర్ ఎంపిపి పాఠశాలకు చెందిన కె.బాబూరావు, ఈదర మెయిన్ ఎంపిపి పాఠశాలకు చెందిన ఎం.వేణుగోపాలరావు, ఉప్పాకపాడు ఎంపిపి పాఠశాలకు చెందిన ఏ.శ్రీనివాసరావు, కలరాయనగూడెం ఎంపిపి పాఠశాలకు చెందిన కె.కుటుంబరావు, సీతంపేట ఎంపిపి పాఠశాలకు చెందిన కె.సుబ్బారావు, ఏలూరు శ్రీరామ్‌నగర్ ఎంపిపి పాఠశాలకు చెందిన ఆర్.నాగేంద్ర సింగ్, ఎస్‌కె.పల్లి ఎంపిపి పాఠశాలకు చెందిన వి.ఉదయలక్ష్మిలను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యాశాఖ ఎంపిక చేసింది. వీరందరినీ 5వ తేదీన జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, జడ్పీ సిఇఒ రవికుమార్, డిఇఒ ఆర్ఎస్. గంగాభవాని, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేస్తారు. అదే విధంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాకు చెందిన ఇరువురు ఎంపికయ్యారు. బుట్టాయగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పి.శ్రీనివాసరావు, అయ్యప్పరాజుగూడెం ఎంపియుపి పాఠశాలకు చెందిన ఎం.తిరుపతిలు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరిరువురికి ఈ నెల 5వ తేదీన విజయవాడలోని మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో గల ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అధికారులు అవార్డులు అందజేయనున్నారు.




# శ్రీకాళహస్తిలో లోక కల్యాణం కోసం వినాయక హోమాలు, పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శనివారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది.ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితి. సాంప్రదాయబద్ధంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శనివారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు.ఈ కార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సహాకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోలా.విశాలాక్షి, కోలా.బాలాజీ, బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. సహాపంక్తి భోజనాలు: వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారథ్యంలో భారీ ఎత్తున సహాపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు విఎంసి సర్కిల్ నుంచి అనుమతించలేదు.ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో పట్టణ సిఐ అంజూ యాదవ్, ట్రాఫిక్ నిర్వాహకులు రియాజ్‌బాషా, జనార్ధన్ నాయుడు వారి సహచరులు పర్యవేక్షించారు. పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతిరోజూ అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం చాలా చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. హోమాల్లో పాల్గొన్న ధర్మకర్తల మండలి.. శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న బేరివారి మండపం వినాయక చవితి సంబరాల్లో భాగంగా శనివారం నిర్వహించిన హోమాలు అభిషేకాల్లో శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు పాల్గొన్నారు. లోకకళ్యాణార్థం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రెండో దశలో 111 ఆలయాలు

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సనాతనధర్మ వ్యాప్తిలో భాగంగా ఎస్‌సి, ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో 111 ఆలయాల నిర్మాణం చేపట్టాలని తీర్మానించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఆలయాలను సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో రెండోదశలో నిర్మించేందుకు ఆమోదించారు. శనివారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనంలో ఇఒ ఛాంబర్‌లో శ్రీవాణిట్రస్ట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, మొదటి దశలో 502 ఆలయాలను నిర్మించడం జరిగిందన్నారు. రెండో దశలో ఎస్సీ,ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో ఎంపికచేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో ఆలయాల నిర్మాణం జరగనుందన్నారు. వీటిలో శ్రీవారి ఆలయాలు 9, రామాలయాలు 77, హనుమంతుని ఆలయాలు 2, శివాలయాలు 3,గ్రామదేవతల ఆలయాలు 20 ఉన్నాయని వివరించారు. ప్రతిరెండునెలలకోసారి ఆలయాల నిర్మాణంపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన 502 ఆలయాలకు, నిర్మాణం జరగనున్న 111 ఆలయాలకు భజన సామాగ్రి అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని హిందూ ధర్మప్రచారపరిషత్ అధికారులను ఆదేశించారు. ఈ ఆలయాల్లో అర్చకులుగా నియమించేవారికి శ్వేత భవనంలో నిత్యపూజా విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ ఛైర్మన్ తాళ్ళూరు విష్ణు, కార్యదర్శి త్రినాథ్, సంయుక్తకార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## భగవంతుడి సేవే పరమావధిగా తిరుమలనంబి కైంకర్యం

### అవతారమహోత్సవంలో వరాహమహాదేశికన్

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవేంకటేశ్వరస్వామి కైంకర్యానికి అంకితం చేశారని తమిళనాడు శ్రీరంగానికి చెందిన శ్రీమద్‌ఆండవన్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీవరాహామహాదేశికన్ జీయర్‌స్వామి తెలిపారు. తిరుమలనంబి తాతగారు శ్రీయమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనంతీర్థం నుంచి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి ఏడుకొండలవాడిని అభిషేకించేవారన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1049వ అవతార మహోత్సవాలు తిరుమలలో ఆలయానికి దక్షిణమాఢవీధిలో ఉన్న తిరుమల నంబి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీవరాహామహాదేశికన్ జీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలనంబి వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం నుంచి తీర్థం తీసుకువచ్చే సమ యంలో స్వామివారు జాలిపడి అంజ నాద్రిలో ఉద్భ వింపచేసిన ఆకాశ గంగతీర్థంతో అభిషేకం చేయాలని ఆజ్ఞాపిం చినట్లు పురాణాల కథనం. సాక్షాత్తు భగవంతుడు భగవద్గీతలో ఉపదేశించిన 700శ్లోకాలను సంగ్రహించి యమునాచార్యులు 32 శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని కొనియాడారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత వేదవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య చక్రవర్తి రంగనాథన్ కీలకోపన్యాసం చేస్తూ శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. స్వామివారికి పుష్పకైంకర్యం, మంత్ర పుష్ప కైంకర్యం, వేదపారాయణకైంకర్యం, ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉం టూ తిరుమల నంబి ఆపరభక్తుడిగా నిలిచాడని చెప్పారు. తిరుమలనంబి తనజీవితాన్ని స్వామివారి కైంకర్యానికి అంకితంచేసి వెంకన్న చేత తాత అని పిలిచుకున్నారని, అందుకు తాతాచార్య వంశీయులుగా పేరు వచ్చింది. అంతకుముందు తిరుమలనంబి ఆలయంలో వేడుకగా పూజలు చేసి ప్రసాద నివేదన సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలనంబి వంశీయుకులు కృష్ణమూర్తి తాతాచార్యులు, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం,తాతాచార్య వంశీయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు ఎపిటిఎఫ్ ప్రకటన

**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీటీఎఫ్) ఈ నెల5న టీచర్స్‌డేని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఆ రోజున జరిగే ప్రభుత్వ సత్కా రాలు, సన్మానాలను తిరస్కరించాలని పిలుపును ఇచ్చింది. ఆ మేరకు ప్రకటన విడుదల చేసింది.అక్రమ నిర్బంధాలు,బైండోవర్లు వంటి చర్యలు ద్వారా ఉపాధ్యాయుల ఆందోళనలను అణచివేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. సొంత ఫోన్లలో ఫోటోలతో హాజరు వేసేలా ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది.సీపీఎస్ రద్దు హామీని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఏపీటీఎఫ్ ఆరోపించింది.ప్రభుత్వం వైఖరిని తాము ఖండిస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సీపీఎస్‌ను రద్దు చేసి తీరాల్సిందేనని ఏపీటీఎఫ్ కోరింది. ఏపీటీఎఫ్ బాటలో మరి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## సాగునీటి ప్రాజెక్టుల గేట్లు రిపేర్‌లో ఉన్నది వాస్తవమే : మంత్రి అంబటి



**విజయవాడ,సెప్టెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టు ల గేట్లు అయిదారేళ్ళగా రిపేర్‌లో ఉన్న మాట వాస్తవమేనని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు ల గేట్లు కాదు కదా,చిన్న మరమ్మత్తులున్నా నిర్లక్ష్యం చేసారన్నారు.చిల్లిగవ్వ కుడా చంద్రబాబు ప్రాజెక్ట్‌లకు విడుదల చేయలేదన్నారు.గుండ్లకమ్మ గేట్లు కూరుకుపోవడం వల్ల 700ల క్యూసెకు ్కల మేర నీరు వృథాగా సముద్రంలో కలసిపోతుందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రాజెక్టులకున్న సమస్యలు,మరమ్మత్తులపై దృష్టి పెట్టారన్నారు.తమ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్ట్‌ల సేఫ్టీ పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అంబటి రాంబాబు అన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్టు విషయంలో విపక్షాలందంతా రాద్ధాంతమన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కూరుకుని పోవడం వల్ల నీరు సముద్రంలోకి చేరుతుందన్నారు.నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున గత రెండు రోజులుగా స్టాప్‌లాక్ ఏర్పాటు చేయలేక పోయామన్నారు.కొన్ని గేట్లు బాగోలదని అధికారులు ఇప్పటికే నివేదిక ఇవ ్వడంతో మరమ ్మత్తులకు అనుమతిని ఇచ్చామన్నారు. గేట్లు బాగుచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.అవసరమైతే నాగార్జునసాగర్ నీటితో రిజర్వాయర్ నింపుతామన్నారు. కొందరు కావాలనే అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు.అయిదారేళ్ళ నుంచి తుప్పు పట్టడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు.రెండు గేట్లు బాగోలేకపోవడంతో ఇప్పటికే స్టాప్ లాక్స్ ఏర్పాటు చేసామని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.గత ప్రభుత్వం డ్యాం సేఫ్టీకోసం ఎటువంటి వ్యయం చేయలేదన్నారు.రాజకీయంగా ఈ విషయాన్ని వాడుకోవాలని చూడటం సరికాదన్నారు.తను అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేకపోయిన చంద్రబాబు ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు,పులిచింతలలో కూరుకుని పోయిన గేట్లు రిపేర్ చేస్తున్నామన్నారు.

## నవరాత్రులకు మొదలైన క్యూలైన్ల పనులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది నిర్వహించే దసరా ఉత్సవాలకు విఘ్నేశ్వర దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రి వరకు సాగే భక్తుల క్యూలైన్ల పనులను ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ సమక్షంలో ఆలయ స్థానాచార్యులు శ్రీవిష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఈవోతో పాటు ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఎఈఈ బొప్పన అశోక్ బాబు, ఇంజనీరింగ్ సిబ్బంది, అర్చకులు ఉండి శ్రీను పాల్గొన్నారు.

- నిత్యన్నదాన విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురంకు చెందిన సుతావల్లి రమ్య సత్య వాసవి శ్రీజ కుటుంబసభ్యులతో సహా ఆలయ అధికారులకు రూ.1,69,037/-లు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు



వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

## నేడురాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు

**ప్రభాతవవార్త-ఏలూరు:** ఈ నెల 4వ తేదీన ఏలూరులోని ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.నిల్సన్ పాల్‌బాబు చెప్పారు. జిల్లాలో మొత్తం 21 పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా వీటిలో ఒకటి అధ్యక్ష, ఒకటి అసోసియేట్ అధ్యక్షులు, నాలుగు ఉపాధ్యక్షులు, ఒకటి కార్యదర్శి, ఒకటి ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఒకటి క్రీడా మరియు కల్చరల్ కార్యదర్శి, నాలుగు సహాయ కార్యదర్శులు, ఒకటి కోశాధికారి, 7 ఎగ్జిక్యూటివ్ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు.

ఈ ఎన్నికలు ఏలూరులోని ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో గల రెవెన్యూ భవనంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు నిల్సన్ తెలిపారు.

## పిడుగుపాటు బాధితునికి పునర్జన్మనిచ్చిన వైద్యులు

### దేశంలో రెండవ కెరోనా పెరాలసిస్ కేసు నమోదు

### అరుదైన వ్యాధి నుండి కోలుకున్న రైతు

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తూ పిడుగుపాటుకు గురై రెండుకాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతుకు మెరుగైన వైద్యం అందించి గుంటూరు న్యూరో సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగికి పునర్జన్మ ప్రసాదించారు.వివరాల్లోకెళితే ప్రకాశం జిల్లా పాతమాగులూరుకుచెందిన 36ఏళ్ళ సంగటి వెంకటరెడ్డి తన పొలంలో పనిచేస్తుండగా ఆయనకు అతి సమీపంలో పిడుగుపడటంతో కాళ్ళు,చేతులు చచ్చుబడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.బాధితుడ్ని గమనించిన అతని సోదరుడు నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌కి తరలించి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది.మెరుగైన వైద్యంకోసం వెంకటరెడ్డిని గుంటూరు కొత్తపేటలోని బ్రింద న్యూరో సెంటర్‌కు తరలించగా అక్కడి సినీయర్ న్యూరోసర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి రోగిని పరీక్షించి ఛాతిపై కెరోనా గ్రాఫిక్ మార్కింగ్ గాయాల ఆధారంగా అత్యంత అరుదైన కెరోనా పెరాలసిస్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు.రోగికి సుదీర్ఘకాలంపాటు మెరుగైన వైద్యమందించి రోగి పూర్తిగా కోలుకునేట్లు చేశారు.ఈ సందర ్భంగా బ్రింద ఆస్పత్రిలోఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ హనుమ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిడుగుపాటు షాక్‌కు గురై శరీరం చచ్చుబడిపోయిన కొందరు తమ కిక చికిత్స లేదనుకొని మంచానికే పరిమితమై జీవశ్చవంలా బ్రతుకులు వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంకటరెడ్డి విషయంలో పిడుగుపాటు వల్ల విడుదలైన విద్యుత్ వెన్నెముకలోకి ప్రసరించి అధికమొత్తంలో అడ్రినల్ హార్మోన్లు విడుదలై అకస్మాత్తుగా రెండు కాళ ్ళ చేతులు చచ్చుబడ్డాయన్నారు.అరుదైన వ్యాధి సోకినట్లు నిర్ధారించి మెరుగైన చికిత ్స అందించగా ఆయన పూర్తిగా కోలుకొని సాధారణ స్థితికి చేరుకున్నట్లు వివరించారు.ఇది దేశంలో నమోదైన రెండవ రాష్ట్రంలో తొలి కెరోనా పెరాలసిస్ కేసని వెల్లడించారు.అరుదైన ఈ కేసును అంతర్జాతీయ మెడికల్ జర్నల్స్‌కు పంపనున ్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కోలుకున్న వెంకటరెడ్డి వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.



# ఏలూరు జైల్లో భద్రతకు పటిష్ట చర్యలు : ఎస్పీ

### - 33 సిసి కెమెరాలు, రక్షణ గోడ చుట్టూ సోలార్ ఫినిషింగ్‌కు ప్రతిపాదన

### - జిల్లా జైల్లో వార్షిక సమీక్షలో ఎస్పీ శర్మ వెల్లడి

**ప్రభాతవార్త-ఏలూరు:** జిల్లా జైలులో కట్టుదిట్టమైన భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. శనివారం ఏలూరులోని కోటదిబ్బ ప్రాంతంలో గల జిల్లా కారాగారాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించి జైలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైలును పరిశీలింఇచ కల్పించాల్సి న అదనపు సదుపాయాలు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదించాలని సూచించారు. ఎస్పీ శర్మ మాట్లాడుతూ జైల్లో ఇప్పటి వరకు 16 నిఘా కెమేరాలు వున్నాయని, మరో 33 కెమేరాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జైలు అధికారులకు సూచించారు. అలాగే జైలు ప్రాంగణంలోని 24 అడుగుల ఎత్తులో వున్న రక్షణ గోడ చుట్టూ సోలార్ ఫినిషింగ్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. జైలు రూఫ్‌తో కలిసి జైలు నాలుగు దిక్కులా కనిపించే విధంగా రొటేట్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని దాని వల్ల జైలుకు మరింత రక్షణ ఏర్పడినట్లవుతుందన్నారు. జైలుకు రక్షణగా వుండే సిబ్బందిలో 7 గురు తక్కువగా వుండటంతో ఆ సిబ్బందిని కూడా త్వరితగతిన భర్తీ చేయాలని జైలు అధికారులకు సూచించారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల మానసిక స్థితిని గురించి ఎప్పటికప్పుడు నిఘూ వుంచి వారికి కౌన్సె లింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జైల్లో నేరాలకు పాల్పడి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. ఈ సమావేశంలో ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్పీ జీవిఎస్.పైడేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ కృష్ణంరాజు, సూపరింటెండెంట్ సిహెచ్‌ఆర్‌వి.స్వామి, జైలర్లు కె.వెంకట రెడ్డి, కె.శ్రీనివాసరావు, డిప్యూటీ జైలర్లు కె.సత్యనారాయణ, బి.సంపత్ కుమార్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ కృష్ణంరాజు, ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ రామకృష్ణ, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజలకు స్వామివారి ఆశీస్సులుండాలి

### శ్రీవారిసేవలో రాష్ట్రమంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న అఃఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## కాణిపాకంలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాత వార్త:** కాణిపాకం శ్రీవర సిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా వారాం తపు రోజుల్లో ఆలయంలో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది.

भारतीय खाद्य निगम | FOOD CORPORATION OF INDIA
16-20, బారాఖంబా లేన్, న్యూఢిల్లీ-110001
Azadi Ka Amrit Mahotsav

**నియామక ప్రకటన**

దేశం యొక్క ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) దేశవ్యాప్తంగా విస్తరించియున్న అన్ని డిపోలు మరియు కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్దేశపరచబడిన అర్హతలు, వయస్సు, అనుభవం మొIIలగు వానిని సంతృప్తిపరచు అర్హత గల అభ్యర్థుల నుండి **జోన్‌ల వారీగా నాన్-ఎగ్జిక్యూటివ్‌ల** నియామకం కోసం **ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను** ఆహ్వానించుచున్నది.

1. అభ్యర్థులు FCI వెబ్‌సైటు యొక్క ప్రధాన పేజీ క్రింద గల "కరెంట్ రిక్రూట్‌మెంట్"లో దరఖాస్తు చేయవలెను. ఇందుకోసం FCI వెబ్‌సైటు **https://fci.gov.in** కి వెళ్ళవలెను.
2. అర్హతా నియమావళి, రిజర్వేషను, వయస్సు మొIIలగు వాటి కొరకు అభ్యర్థులు తేది 03.09.2022 నాటి 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రచురించబడిన సవివర ప్రకటనను లేదా FCI వెబ్‌సైటు **https://fci.gov.in** ను చూడవచ్చును.
3. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారం సమర్పణ **06.09.2022న ఉ.10.00 గం.ల** నుండి ప్రారంభమవుతుంది, ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది **05.10.2022న 16.00 గం.లు**గా ఉంటుంది.

राष्ट्र के खाद्य सुरक्षा प्रहरी

4-9Pg4 :Layout 1 9/4/22 12:14 AM Page 1



# ప్రాణాలు హరిస్తున్న ఆపరేషన్లు!

నాగమణీంద్ర పల్లాపు

సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో.. వారి దగ్గరకు ఏఎన్ ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోగా.. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహించగా.. ఆగస్టు 26న చేవెళ్లలోనూ.. ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆపరేషనన నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ



ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తన నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతం వైద్య, ఆరగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు.

పిల్లలు పుట్టకుండా చేయించుకునే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందారు. ఆగస్టు 25న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో జరిగిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించింది. ఘటనపై పూర్తి విచారణ జరిపి వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశిస్తూ పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో 5 మంది సభ్యులతో విచారణ కమిటీని నియమించింది. విచారణ కమిటీ తన నివేదిక ఇచ్చే లోగా.. మరణించిన బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారం అందించడంతో పాటుగా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని.. వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువును చెప్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఏమి ప్రకటించినా.. మరణించిన వారిని తీసుకురాలేరు కదా అని బాధిత కుటుంబాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళలు మరణించిన ఘటనలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరగలేదు. దేశంలో ఇప్పటి వరకు ఒక్కసారి మాత్రమే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన తరువాత మహిళలకు ఇన్ఫెక్షన్ అయి 13 మంది మరణించారు. దేశంలో ఇది మినహా ఇప్పటి వరకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించిన దాఖలాలు లేవని వైద్యులు చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కూడా ఇలాంటి ఘటనలు జరగలేదు. సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోనూ ఎవరూ చనిపోలేదని వైద్యులు చెబుతున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. వారం రోజుల్లో నివేదికను ఇవ్వాలని ఆదేశించింది. ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షిక విచారణ ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్ విడుదల చేస్తామని కమిటీని లీడ్ చేస్తున్న పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ



ఆపరేషన్లు జరిగాయన్నారు. రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమం కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. కమిటీ ఇప్పటికే విచారణను పూర్తి చేసి తన నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. కమిటీ విచారణలో భాగంగా ఆపరేషన్ జరిగిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటన జరిగిన రోజున విధుల్లో ఉన్న సిబ్బందిని విచారించింది. అలాగే ఆపరేషన్ చేసుకున్న వారితో మాట్లాడింది. మరణించిన వారి కుటుంబ సభ్యులతో కూడా విచారణ కమిటీ సభ్యులు మాట్లాడారు. ప్రస్తుతం కొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా వారితో కూడా కమిటీ సభ్యులు మాట్లాడి వివరాలను సేకరించారు. అయితే ఆపరేషన్ చేసిన తీరు ఆపరేషన్ థియేటర్ పరిస్థితులు.. అక్కడ ఉండాల్సిన పరికరాల స్టెరిలైజేషన్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కమిటీ వాటిపై దృష్టి పెట్టింది. కమిటీ విచారణలోఆపరేషన్ జరిగిన థియేటర్‌లో సఫ్లోఫోకస్ అనే బ్యాక్టీరియా ఫామై నట్టు కమిటీ ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలిసింది. మరణించిన నలుగురికి ఈ బ్యాక్టీరియాతో ఇన్ఫెక్షన్ అయినట్టు కమిటీలోని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఈ ఇన్ఫెక్షన్ సోకలేదని కమి టీ గుర్తించినట్టు సమాచారం. అయితే సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ప్రత్యేక క్యాంపులను నిర్వహి స్తారు. అలా నిర్వహించిన అనంతరం ఎవరైతే ఆపరేషన్లు చేయించుకున్నారో వారి దగ్గరకు ఏఎన్ఎంలు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. ఇక్కడ కూడా ఆపరేషన్ అనంతరం ఏఎన్ఎంలు మరణించిన వారి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులును తెలుసుకోగా వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపును ఆగస్టు 25న నిర్వహించగా.. ఆగస్టు 26న చేవెళ్లలోనూ ఆగస్టు 27న మరోప్రాంతంలో కూడా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్లు నిర్వహించిన వైద్యుడే ఇక్కడ కూడా ఆపరేషన్లను నిర్వహించారు. అయితే ఆ రెండు ప్రాంతాల్లోనూ ఎటువంటి ఘటనలు జరగలేదు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో ఆపరేషన్స్ జరిగిన తీరును.. పరిస్థితులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి విచారణ కమిటీ తననివేదికను సిద్ధం చేసినట్టుతెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సంబంధించిన టార్గెట్లను సైతంవైద్య, ఆరోగ్య శాఖ తొలగించింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై రాష్ట్రంలో అవగాహన పెంచిన వైద్య, ఆరోగ్య శాఖ స్వచ్ఛందంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేలా చైతన్యం తీసుకొచ్చారు. అయితే సాధారణంగా నిర్వహించే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతోపాటు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేసివాటిల్లో ఆపరేషన్లను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి ప్రత్యేక క్యాంపునే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. అయితే సాధారణంగా ఇలాంటి ప్రత్యేకక్యాంపులను ఏర్పాటు చేస్తే ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి వారిని ఆపరేషన్‌కు ఒప్పించి తీసుకొని వస్తారు. ఆగస్టు25న కూడా అలాగే ఇష్టపూర్వకంగానే ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చిన మహిళలుఉన్నారు. ప్రత్యేక క్యాంపు రోజు 34 మందికి ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్లు చేసిన అనంతరం అందరూ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా సాధారణంగానే ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన తరువాత కొందరికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. దీంతో వారు ప్రైవేటు హుటాహుటినా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్స పొందుతూ ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు మరుసటి రోజు మరణించారు. దీంతో ప్రభుత్వంవెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించడంమిగిలిన వారికి వైద్య చికిత్సలు అందించడానికి చర్యలుతీసుకుంది. దీంతోపాటు ప్రజారోగ్య సంచాలకుడి నేతృత్వంలో విచారణ కమిటీని సైతం నియమించింది. కమిటీతన విచారణను దాదాపు పూర్తి చేసింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారిలో లక్షలో ఒకరు, ఇద్దరికి అయి ఫెయిలై తిరిగి పిల్లలు పుట్టేసందర్భాలు ఉంటాయి తప్పఆపరేషన్ వికటించిన సందర్భాలు లేవు. కానీ ఇబ్రహీంపట్నం క్యాంపులో నిర్వహించికుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించడం చాలాదురదృష్టం. ఆపరేషన్లు వికటించడంపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ●

# గంట కట్టేదెవరు?

బీహార్

ఎ.వి.వి ప్రసాద్

ఒకవంక దేశమంతా వినాయక చవితి వేడుకల్లో మునిగితేలుతున్నవేళ.. గత బుధవారం ఒక ప్రత్యేక అతిథి పట్నాలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇంటికి వచ్చారు. ముందే ప్రకటించిన పర్యటన కావడంతో ఆ అతిథికి స్వాగత సత్కారాలు చాలా ఘనంగానే లభించాయి. పట్నాలో చాలాచోట్ల ఆ అతిథికి స్వాగతం పలుకుతూ భారీ హోర్డింగ్‌లు కూడా వెలిసాయి. ముఖ్యమంత్రితోపాటు డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్, జెడియు, ఆర్‌జెడి నాయకులు ఆ అతిథికి పూలమాలలతో,శాలువలతో భారీగానే ఆదరాభిమానాలను ప్రదర్శించారు ఆయనే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్. గల్వాన్ లోయలో అమరులైన ఐదుగురు సైనికుల కుటుంబాలకు, సికిందరాబాద్ అగ్నిప్రమాదంలో మరణించిన 12 మంది బీహార్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి సిఎం కెసిఆర్ పట్నావచ్చారు. ఆయన పర్యటన వెనుక ప్రధాన ఉద్దేశంఅదే. అయితే ఆ పర్యటనను తన 'రాజకీయ మిషన్'కు సహజంగానే చాలా బాగా ఉపయోగించుకున్నారు ఆయన.ఆర్థిక సాయం పంపిణీ తర్వాత నితీష్‌తో కలిసి కెసిఆర్ నిర్వహించిన 'మీడియా మీట్' దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడానికి మళ్లీ బాగానే ఉపయోగించింది. ఆ సమావేశంలో కెసిఆర్ చేసిన కొన్ని ప్రకటనలు మళ్లీ పెద్ద సంచలనమే సృష్టించాయి. ఆయనకు కావలసింది కూడా అదే.అయితే నితీష్‌కు అది కొంచెం ఇబ్బందిగానే కనిపించింది. కెసిఆర్ తాను చేయదలచిన ఆర్థిక సాయం అందించి వెళ్లిపోతే నితీష్‌కూడా ప్రశాంతంగా కనిపించేవారు. కానీ కెసిఆర్ మీడియా మీట్‌లో కొత్త ఫ్రంట్ గురించి,వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తమవడం గురించి ప్రధానంగా ప్రస్తావించడంతో ఒకదశలో నితీష్‌కు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడి సమావేశం నుంచి లేవబోతుంటే, చేయిపుచ్చుకొని ఆయన్ని కెసిఆర్ కూర్చోబెట్టడం కనిపించింది. అలా రెండుమూడుసార్లు ఆయనలేవబోవడం,ఈయన కూర్చోబెట్టడం అన్ని ఛానళ్లు లైవ్‌లో చూపించాయి. జర్నలిస్టులు ఫ్రంట్‌పై ప్రశ్నల వర్షం కురిపించే సరికి కెసిఆర్ ఏదో సమాధానాలైతే ఇచ్చారుగాని వాటిలో స్పష్టత ఉన్నట్లు కనిపించలేదనే పలువురు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 'మీఫ్రంట్‌కు ప్రధాని అభ్యర్థి ఎవరు? అని పలువురు మీడియా ప్రతినిధులు గుచ్చి గుచ్చి ప్రశ్నించారు గాని, ఆ ప్రశ్నలకు నితీష్ చాలా ఇబ్బందిపడినట్లు, ఇరుకునపడినట్లే కనిపించింది. ఎందుకంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నికల తెరపైకి రావాలని నితీష్ చాలాకాలం నుంచే భావిస్తున్నారు. అందుకుకొన్ని ప్రయత్నాలు జరి గాయి కూడా.



కెసిఆర్

గతంలో ఆశించిన ఫలితాలు లభించని నితీష్ ఈసారి సమీకరణాలు మార్చేపనిలో ఉన్నారు. కెసిఆర్ పట్నారావడానికి ముందు రోజు తేజస్వియాదవ్ నితీష్‌తో సుదీర్ఘంగా చర్చించారనీ, కొన్ని ప్రతిపాదనలు చేశారనీ వినిపించింది. ప్రధాని అభ్యర్థిగా నితీష్ పేరు ప్రతిపాదించాలనీ, సమావేశంలో ఒక ప్రకటన చేయాలని కూడా అనుకున్నారు. ఆర్జేడీ చీఫ్ అయిన లాలూయాదవ్ ఇదేవిషయాన్ని కాంగ్రెస్‌తో అప్పటికప్పుడు చర్చించారని కూడా తెలిసింది.నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌లో కాంగ్రెస్ కూడా ఉంటుంది. కానీ కెసిఆర్ ప్రతిపాదిస్తున్న ఫ్రంట్ బిజెపిరహిత, కాంగ్రెస్ రహితంగా ఉంటుంది. ఇద్దరి ఆలోచనల్లోను చాలా తేడాఉంది. బీహార్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఒక భాగస్వామి. అందువల్ల కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన నితీష్ చేయకపోవచ్చు. ఆవిషయం కెసిఆర్‌కూ తెలిసినదే.అయినాగాని ఆయన బిజెపిలేని, కాంగ్రెస్‌లేని ఫ్రంట్ అనే ఆలోచన ప్రతిపాదించారు. పైకి ప్రకటించకపోయినా,తాను ప్రతిపాదించే ఫ్రంట్‌కునాయకత్వం వహించాలనే ఆలోచన కెసిఆర్‌కు ఎప్పటి నుంచో ఉంది. కానీ దానిని ఎంతమంది బలపరుస్తారన్నదే సందేహం. అందుకే దానిని ఆయన బహిరంగంగా ఇంకా ప్రకటించడం లేదు. నితీష్ ఆలోచనల్లోని ఫ్రంట్‌ను బలపరిస్తే మళ్లీ కాంగ్రెస్‌ను ఆమోదించవలసి వస్తుంది. తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు సాధ్యంకాదుగనుక జాతీయ ఫ్రంట్‌లో కూడా కాంగ్రెస్ ఉండరాదని ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇలా ఫ్రంట్ విషయంలో నితీష్ ఆలోచనలు వేరు, కెసిఆర్ ఆలోచనలువేరు. జాతీయ ఫ్రంట్ విషయంలో మమతా బెనర్జీ,కేజ్రీవాల్ వంటి మరికొందరు ప్రతిపక్ష ముఖ్యమంత్రుల ఆలోచనలు కూడా వేర్వేరు. అవన్నీ ఇంకా చాలా మార్లు చర్చించవలసిన అంశాలు.కానీకెసిఆర్‌తో కలిసి ఏదైనా ఒక ప్రతిపాదనకు కట్టుబడితే దాని గురించి దేశమంతా ప్రచారమైపోతుంది.గనుక సమావేశంలో నితీష్ కిమ్మనకుండా ఉండిపోయినట్లు కనిపిస్తుంది. కొత్త ఫ్రంట్ గురించి మాట్లాడినవన్నీ కెసిఆర్ ఆలోచనలే. వాటిలో ఎన్నిటికి నితీష్ కలిసివస్తారో ఇప్పటికైతే తెలీదు. కొత్త ఫ్రంట్ అనేది ఏ రూపంలో ఉంటుందో, దానిలో ఏ పార్టీలు భాగస్వాములుగా ఉంటాయో ఇంకా స్పష్టతలేదు. కెసిఆర్ ప్రయత్నిస్తున్నట్లే మిగిలిన ప్రతిపక్ష సిఎంలు కూడా ఎవరి ఆలోచనలతో వారు ఉన్నారు.ఒక ఫ్రంట్ అంటూ రూపుదిద్దుకొంటే,దానినాయకత్వం ఆ తర్వాత చర్చించే విషయం గనుక, దానిపై ఒకస్పష్టత రావడానికి మరి కొంత సమయం పట్టవచ్చు. కొత్త ఫ్రంట్‌లో కాంగ్రెస్ ఉండాలని మిగిలిన వారు ప్రతిపాదిస్తే కెసిఆర్ రాజీ అయినా పడాలి, లేకుంటే ఆఫ్రంట్‌కు దూరంగానైనా ఉండాలి. అప్పుడు ఈ ప్రయత్నాలన్నీ వృథానే అవుతాయి. ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది గనుక రాబోయేరోజుల్లో ఈ ప్రయత్నాలకు ఒక స్పష్టమైన రూపం ఇవ్వడానికి కెసిఆర్ కూడా ప్రయత్నించవచ్చు. ఈలోగా పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలనే దానిపైనే చర్చలు సాగుతూంటాయి. ఎవరి గంట వారిదే అవుతుందో, అందరూ కలిసి ఒకే గంట కడతారో చూడవలసి ఉంది. ●

# సోవియట్‌కు మహానేత 'గోర్బచేవ్'

రష్యా

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో అత్యంత జనాదరణ పొందిన వ్యక్తి, దౌత్యవేత్తగాను, రాజకీయ నేతగాను, ఒక సంయుక్త కూటమి దేశాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ప్రజానేతగా ఒక కమ్యూనిస్టు ఉద్యమనేతగా ఖ్యాతినార్జించిన నేత అస్తమించాడు. సోవియట్ రష్యా కూటమిలో కొత్త తరం ప్రారంభం అయింది. కూటమి విచ్ఛిన్నం కాకుండా సంయుక్త దేశంగానే కొనసాగేందుకు చేసినకృషి, ప్రపంచదేశాలతోపాటు అటు అమెరికాతో కూడా సామరస్యవాతావరణంలో చర్చలు జరిపిన నేతగా సోవియట్ యూనియన్ చిట్టచివరి అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ చరిత్రలో నిలిచిపోయారు. ప్రపంచంలోనే అతిపెద్ద కమ్యూనిస్టు దేశం గోర్బచేవ్ రాజీనామాతో విచ్ఛిన్నం అయింది. 15 స్వతంత్ర రిపబ్లిక్ దేశాలుగా ఆవిర్భవించాయి. ఆర్మేనియా, అజర్‌బైజాన్, బెలారస్, ఎస్టోనియా, జార్జియా, కజకిస్తాన్, కిర్గిస్థాన్, లాత్వియా, లిథువేనియా, మాల్దోవా, రష్యా, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్‌లు స్వయంప్రతిపత్తి ఉన్న దేశాలుగా ప్రకటించుకున్నాయి. అప్పటినుంచి అదే స్థాయిలో కొనసాగుతూ ప్రపంచ దేశాలతో సంబంధాలు నెరపుతున్నాయి. ఉప్పునిప్పుగా కొనసాగిన అమెరికా మాత్రం ప్రపంచంలోనే సూపర్‌పవర్‌గా ఎదిగింది. 1991 డిసెంబరు 25తో సంయుక్త సోవియట్ కూటమి విచ్ఛిన్నానికి బీజం పడింది. అదేరోజు గోర్బచేవ్ రాజీనామా కూడా చేయడం అందరికీ తెలిసిందే.అంతకుముందు అదే ఏడాది ఆగస్టులో తిరుగుబాటు ప్రయత్నం జరిగినా అది విఫలం అయింది. ప్రపంచంలో ఒకవైఫల్య రాజ్యంగా సోవియట్‌కు పేరు పడింది. వాస్తవానికి విచ్ఛిన్నానికి ముందు గోర్బచేవ్ సభ్యదేశాలతో సంప్రదింపులు కూడా జరిపారు. మరో కూటమి ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చినా ఆచరణలోకి కొన్ని సభ్యదేశాలు సుముఖత వ్యక్తం చేయలేదు. రాడికల్ కమ్యూనిస్టులు,ఆర్మీ, ఇంటిలెజెన్స్ ఏజెన్సీ కెజిబి కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. క్రిమియాలోని గోర్బచేవ్‌ను తనఇంట్లోనే గృహనిర్బంధంచేసారు. అయితే ముందస్తు వ్యూహంతో ఈ తిరుగుబాటు జరగకపోవడంతో అప్పటి గోర్బచేవ్ సన్నిహితుడుగా ఉన్న బోరిస్ ఎల్ట్సిన్ భారీఎత్తున నిరసనలు జరగడంతో తిరుగుబాటు కూడా విఫలం అయింది. అయితే గోర్బచేవ్‌ప్రభావం మాత్రం మసకబారింది. 1991 ఆగస్టు 20న కొత్తయూనియన్ ఒప్పందంపై సంతకం చేయాలని గోర్బచేవ్ ఆశించినా ఆచరణలోకి రాలేదు. కొత్తయూనియన్ ఏర్పాటుకాకుండా తిరుగుబాటు నేతలు అడ్డుకున్నా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మాత్రం నిలువరించలేకపోయారనేది నగ్న సత్యం. సార్వభౌమాధిపత్యంతో యుఎస్ఎస్ఆర్ కూటమి దేశాలతో కొత్త సమాఖ్యను సృష్టించుకోవడం ద్వారా సోవియట్ కూటమిని రక్షించుకోవచ్చన్న గోర్బచేవ్ ఆశలు అడుగంటిపోయాయి.



మిఖాయిల్ గోర్బచేవ్

సుమారు నాలుగు దశాబ్దాల క్రితం గోర్బచెవ్ తర్వాత సోవియట్ యూనియన్‌గా అవతరించిన దేశానికి బోరిస్ ఎల్ట్సిన్ అధ్యక్షుడిగా వచ్చినసంగతి తెలిసిందే. మొత్తం 15 రాజ్యాంగ దేశాల నుంచి ముగ్గురు నేతలతో సమావేశం జరిపినా బెలావెజా ఒప్పందం పేరిట ఒక ప్రకటన కూడా విడుదల చేసారు. సోవియట్ యూనియన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కామన్వెల్త్‌ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్‌ను ఏర్పాటు చేసేందుకు ఈ ఒప్పందం. వాటిలో సోవియట్ యూనియన్ దేశాలను చేర్చాలని నిర్ణయించారు. గోర్బచేవ్ అంగీకరించలేదు. ఏదో ఒక రూపంలో సోవియట్ యూనియన్‌ను కొనసాగించాలని చివరివరకూ తపనపడిన వ్యక్తి మిఖాయిల్ అనే చెప్పాలి. కామన్వెల్త్‌లో చేరేందుకు ఎనిమిది దేశాలు 1991 డిసెంబరు 21న సంతకం చేయడంతో పాటు కామన్వెల్త్‌లో చేరాయి. దీనితో సోవియట్ యూనియన్ మనుగడకు అన్ని దారులు మూసుకుపోయాయి. తదనంతరం క్రెమ్లిన్ మొత్తం బోరిస్ ఆధీనంలోకి వచ్చాయి. అధ్యక్షభవనం ఎల్ట్సిన్ ఆధీనంలోకి వెళ్లిపోయింది. చిట్టచివరి క్షణాల్లో గోర్బచేవ్ ఎంతో ఉద్వేగంగా కనిపించి కన్నీటి పర్యంతం అయ్యారని కూడా ఆనాటి కొందరు రాజ్యాంగ నిపుణులు తమతమ స్వీయచరిత్రల్లో ఉటంకించారు. అప్పటికే గోర్బచేవ్ ప్రసంగంపై కత్తిరింపులు వచ్చాయి. కేవలం ఒక టివిప్రోగ్రాంగా మాత్రమే ప్రసారం చేసారు. గోర్బచేవ్ ప్రసంగంలో అధ్యక్షుడు బోరిస్ పేరు ప్రస్తావించకపోవడంతో ఎర్రజెండాలను తొలగించి రష్యాజెండాలను ఆవిష్కరించాలని ఆదేశాలు జారీచేసారు. ప్రపంచదేశాలతో సత్సంబంధాలను కొనసాగించడంతోపాటు, అణ్వాయుధ వ్యాప్తిని నియంత్రించేందుకు గోర్బచేవ్‌చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాకుండా మరో సమాఖ్యగా అవతరించేందుకు గోర్బచేవ్ చేసిన అవిరళ కృషి అప్పటి ఆర్మీ, కెజిబి, ఇతర పాలకపక్ష నేతలకు సైతం రుచించకపోవడంతో గోర్బచేవ్‌తోనే సంయుక్త సోషలిసు రష్యా కూటమి పతనం అయిందని చెప్పాలి. చివరిక్షణాలవరకూ కూడా ప్రపంచదేశాల్లో రష్యా ప్రాభవం కొనసాగాలని, అమెరికాకు ఎక్కడికక్కడ చెక్‌పెడుతూ వచ్చింది అప్పటి రష్యాకూటమి పాలకవర్గం. అలాంటి మహానేతకు చివరి క్షణాల్లో అధికార లాంఛనాలతో కూడా అంత్యక్రియలు జరగలేదు. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు గోర్బచేవ్‌కు ఉన్న అభిప్రాయబేధాలే ఇందుకు కారణమని ఇప్పటికీ ఆదేశంలో చెప్పుకుంటుంటారు. రాజీనామా చేసిన తర్వాత కూడా పుతిన్ గోర్బచేవ్‌లు ఇద్దరూ పరస్పరం చర్చించుకున్న సందర్భాలు అతితక్కువేనని చెప్పాలి. ఏది ఎలా ఉన్నా సోవియట్ యూనియన్ ప్రపంచదేశాల్లో తిరుగులేని శక్తిగా కొనసాగేందుకు అవిరళ కృషిచేసిన గోర్బచేవ్ అస్తమయంతోనే సోవియట్ ప్రాభవంకూడా మసకబారుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# నూతన నియామకాలతోనే జ్ఞానయజ్ఞం పూర్తి!

అలేఖ్య

దేశంలోనే నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయడంలో రాష్ట్రం ముందు వరుసలో ఉండటంతో ఏ సందేహం లేదు. జాతీయ విద్యావిధానం 2020లో గుర్తించిన నిజమైన సమస్యలలో ఒక బోధన. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా కేవలం ఉపన్యాసాలు ఇవ్వటంతోనే బోధనను సరిపెడుతున్నారు. భారతదేశం అంతటా విద్యావ్యవస్థలో బోధన ఆధిపత్యరూపం బోధకుని నేతృత్వంలో జరిగే ఉపదేశాత్మకమైనది. ఉపన్యాసాలనే బోధనా పద్ధతిగా ఎక్కువగా ఉపయోగించడం జరుగుతోంది. విద్యార్థి విని నోట్స్ రాసుకోవాలని భావిస్తున్నారు. ఈ విధానంలో ఉపాధ్యాయుడు చురుకైన పాత్రను పోషిస్తాడు కాని విద్యార్థి నిష్క్రియాత్మక పాత్రను పోషిస్తాడు. అందుకనే ఉపాధ్యాయులు ఉపన్యాసాలు ఇవ్వడం కంటే ఎక్కువ అనుభవపూర్వక అభ్యాస పద్ధతులను ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని నూతన విద్యావిధానం పేర్కొంటోంది. అభ్యాసం అంతర్గతీకరణను మెరుగుపరచడానికి దానిని మరింత ఆనందాయకంగా మార్చడానికి కేవలం ఉపన్యాసాలే కాకుండా తప్పనిసరిగా లఘుచిత్రాలు రోల్‌ప్లేలు, ప్రదర్శనలు అనుకరణ వంటి పద్ధతులను ఉపయోగించడం ద్వారా మరిన్ని మెరుగైన ఫలితాలను పొందవచ్చు. అంటే ఉపాధ్యాయులకు మళ్లీ శిక్షణ ఇవ్వడంతోపాటు బి.ఎడి సిలబస్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటుంది. విద్య విద్యార్థి వ్యక్తిత్వాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించాలి. విద్యార్థులకు విలువలను అందించాలి. వారికి కరుణ, శ్రద్ధ, ప్రేమ పెంపొందించే విధంగా చూడాలి. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వభారతి విశ్వవిద్యాలయంగా మారిన శాంతినికేతన్‌లో అలాంటి ప్రయోగాన్ని చేశారు. ఇటువంటి ప్రయత్నాలు నేటి కార్పొరేట్ కళాశాలలో ఎక్కడా మనకు కానరావు. విద్య అనేది నిజమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించడమే కాకుండా, అభ్యాసకులు నైతికంగా, హేతుబద్ధంగా, కరుణతో, శ్రద్ధగా ఉండేలా చేయాలి. ఆ సమయంలో లాభదాయకమైన, సంతృప్తికరమైన ఉపాధి కోసం వారిని సిద్ధం చేయాలి. జాతీయ విద్యా విధానం 2020 ముఖ్య అంశం విద్యావిధానం తక్కు సిలబస్ ఉండేటట్లు చూసి, విమర్శనాత్మకంగా ఎలా ఆలోచించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి, సృజనాత్మకంగా, బహువిధంగా ఎలా ఉండాలి, మారుతున్న సమాజానికి తగ్గట్టు కొత్త విషయాలను ఎలా ఆవిష్కరించాలి, స్వీకరించాలి గ్రహించాలి అనే దాని గురించి మరింత దృష్టి పెట్టాలి. బోధనా విధానం విద్యను మరింత అనుభవపూర్వకంగా, సంపూర్ణంగా, సమగ్రంగా, విచారణ, ఆధారితంగా, ఆవిష్కరణ- ఆధారితంగా, అభ్యాసనకు కేంద్రీకృతంగా, చర్చ-ఆధారితంగా, అనువైనది, ఆనందించేలా చేయడానికి అభివృద్ధి చేయాలి. ఇది ఉపాధ్యాయులను శక్తివంతం చేయడానికి, వారి పనిని వీలైనంత సమర్థవంతంగా చేయడానికి వారికి సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యావ్యవస్థలో ప్రాథమికసంస్కరణలకేంద్రంగా ఉండాలని నూతన జాతీయ విద్యావిధానం గుర్తుచేస్తోంది. ప్రాథమిక విద్యాస్థాయి నుండి ఉన్నత విద్యకు నిచ్చెనమెట్లుఎక్కేవరకు, నాణ్యత, సమానత్వం, సమగ్రత వంటి విలువలను విద్యార్థులకు తప్పనిసరిగా పరిచయం చేయాలి. సంస్కరణలను చేపట్టడం ద్వారా ప్రస్తుత అభ్యాసన విధానాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా సాధించవచ్చు. కొత్త విద్యావిధానం విద్యార్థులందరికీ వారి నివాస స్థలం, ఆర్థిక, లేదా సామాజిక స్థితితో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యావ్యవస్థను అందించాలని చెబుతోంది. చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న, వెనుకబడిన, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటుంది. అందుకనే మన రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను అతి స్వల్పకాలంలో తీసుకురావడం జరిగింది. నాడు నేడుతో పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం దగ్గర నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశపెట్టడం, సిబిఎస్ఈ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం, తెలుగు ఇంగ్లీషు రెండు భాషలలో పాఠ్యాంశాలు ఉండే విధంగా పుస్తకాలను ముద్రించి ఇవ్వడం వంటివి అభ్యాసనలో తీసుకొచ్చిన కొన్ని మార్పులు.అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలల్లో రోజుకు 40 నిమిషాలపాటు వివిధ సబ్జెక్టులను బోధిస్తున్నారు. ఒక తరగతిలోని పిల్లవాడు మొదటి పీరియడ్‌లో 40 నిమిషాల పాటు ఇంగ్లీషు, ఆ తర్వాత గణితం, సోషల్ స్టడీస్ హిందీ మొదలైనవాటిని అభ్యసించవచ్చు. ఒకరోజులో 40 నిమిషాల వ్యవధిలో రోజుకు ఎనిమిది సబ్జెక్టులను బోధించిన తర్వాత పిల్లవాడు ఎంతవరకు అభ్యసించగలడు, అర్థం చేసుకోగలడు అనే విషయాన్ని ఒకసారి ఆలోచించాలి.కొంత మంది వెనుకబడ్డ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకోకపోవడంవల్ల ప్రైవేట్ కోచింగ్ తరగతులకు హాజరవుతున్నారు. సాధారణ పాఠశాలలో బోధన,కోచింగ్ తరగతిలో బోధన మధ్య వ్యత్యాసం చాలా ముఖ్యమైనది.కోచింగ్ క్లాస్‌లో, 2-3 గంటలపాటు ఒకేసారి ఒక సబ్జెక్టు మాత్రమే బోధింపబడుతుంది. కోచింగ్ సెంటర్ వారు విద్యార్థులకు అనేక సార్లు బోధించడమే కాకుండా ఇంటికి తీసుకెళ్లి వినడానికి, నేర్చుకోవడానికి వారికి వీడియోలు, పెన్‌డ్రైవ్‌లను కూడా అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు వాటి ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ కోచింగ్ పరిశ్రమ వార్షిక ఆదాయాన్ని రూ. 24వేల కోట్లకు పెరిగినట్లు ప్రభుత్వం నియమించిన కమిటీ2015లో అంచనా వేసింది. ఇటువంటి కోచింగ్ తరగతులు కేవలం ధనవంతులైన పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండటంవల్ల గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక పేద పిల్లవాడు, నేటి వ్యవస్థలో నాణ్యమైన విద్య లేదా ప్రైవేట్ ట్యూషన్ అందుబాటులో లేకపోతేవాళ్లు విజయం సాధించలేరు. పేద అట్టడుగు నేపథ్యం గల పిల్లలు కోచింగ్ క్లాసులలో చేరేందుకు చాలా అరుదుగా ముందుకు వస్తారు. అలాంటి పిల్లలు ఈ సమస్యలను అధిగమించినప్పటికీ, వారు సహేతుకమైన ఉత్పాదక విద్యను పొందుతారా అనేది చెప్పలేం. ఇటువంటి విద్యావిధానాన్ని అసమానతల విద్యావిధానం కిందకే వస్తుంది. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్పొరేట్ పాఠశాలలో పేద పిల్లలకు 25 శాతం తప్పనిసరిగా సీట్లు కేటాయించడమే కాకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థికి దేశంలోనే ప్రముఖ ఈ అభ్యాసన సంస్థ ఆడియో, వీడియో పాఠాలను ఉచితంగా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌కు చెందిన ప్రొఫెసర్ జూడ్ హెన్రిక్స్ మునిసిపల్ స్కూల్ పిల్లలు, ముంబైలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లే సంపన్న కుటుంబాల పిల్లలపై తులనాత్మక అధ్యయనం చేశారు. మునిసిపల్ పాఠశాలల్లోని పేద విద్యార్థులు సమానమైన లేదాఅంతకంటే ఎక్కువ ఐక్యూ కలిగి ఉన్నారని, నిజాయితీగా, నిబద్ధతతో ఉన్నారని అతని పరిశోధన నిరూపించింది.ధనిక కుటుంబానికి చెందిన ఇతర పిల్లలలాగా చదువు కుంటే మరింత మెరుగైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించగలరు అని నివేదిక స్పష్టంచేసింది. అయితే 70శాతం మంది పేదపిల్లలు 10వ తరగతి తర్వాత డ్రాప్ అవుట్ అవుతున్నారని ఆయన గుర్తించారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ పాఠశాలను కూడా ప్రభుత్వపాఠశాల విభాగం కిందకు తీసుకొచ్చి అందరి పేద పిల్లల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కోసం అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం చేయడమే కాక మధ్యాహ్నభోజన పథకంలో పౌష్టికమైన ఆహారాన్నిఅందిస్తూ పేద విద్యార్థులకు ఆకలి అనేది తెలియకుండా చేయడం వల్ల వారి సంతోషంగా చదువుకోగలుగుతున్నారు. ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి,మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటుచేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది. ●



**ఇప్పటికే అనేక విప్లవాత్మకమైన మార్పులతో పాఠశాల విద్యావిధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం పాఠశాలలను కూడా హేతుబద్ధీకరించి, మూడవ తరగతి నుండే ప్రతిపాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండేటట్లు ఏర్పాటు చేస్తోంది. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా నర్సరీ ఎల్‌కెజి, యూకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఇక పాఠశాలస్థాయిలో మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం గనుక అతిత్వరలోనే నూతన నియామకాల ద్వారా భర్తీచేయగలిగితే రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఈమహాజ్ఞానయజ్ఞం పూర్తవటమే కాకుండా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం కూడా అవుతుంది.**

# ఒక్కరోజులో కరోనా కేసులు 7,211, మృతులు 25

## దేశంలో మొత్తం బాధితులు 4,44,47,148

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు3:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,211 కేసులు నమోదయ్యాయి. 25మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,47,148కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,65,016 మంది కోలుకోగా54,167మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,02,377కి చేరగా,79,44,923మంది వరకు కోలుకున్నారు.1,48,257మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,58,702కి చేరింది. అందులో 66,78,212మంది కోలుకున్నారు. 70,845మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,53,205కి చేరింది. అందులో 40,07,910 మంది కోలుకున్నారు. 40,244 మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,69,624కి చేరింది. అందులో 35,26,532 మంది కోలుకున్నారు. 38,036 మంది మరణించారు.

# భవిష్యత్తు అవసరాలకనుగుణంగా దేశ విద్యావ్యవస్థ మారాలి

## ఐఐటి వజ్రోత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థలు రూపొందాలని, భవిష్యత్తుకు అనుగుణంగా దేశం తనను తాను రక్షించుకుంటూ ముందుకుపోగలిగితే మంచి భౌగోళిక ప్రయోజనాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలోని ఐఐటి వజ్రోత్సవాల్లో పాల్గొని ఆమె ప్రసంగించారు. భారత్‌లో ప్రతిభకు కొదవలేదని అయితే ప్రతిభను వెలికితీసి వినియోగించుకోవడంలోనే అసలైనశక్తి ఇమిడి ఉందన్నారు. దేశంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వసంస్థలు భవిష్యత్తుకు అనుగుణంగా రూపొందాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కొత్త బోధనా విధానం, అభ్యాసక గణాంకాలు, భవిష్యత్తు ఆధారిత శాస్త్రీయ బోధన అవసరం అవుతుందని ఆమె అన్నారు. ప్రఖ్యాతిగాంచిన భారత ఐఐటిలు ఈ అవసరాలను తీర్చగలవని ఆమె ఆకాంక్షించారు. దేశంలోని యువత రాన్ని ఈదిశగా తీర్చిదిద్ది అవసరమైన విజ్ఞాన గను లుగా మార్చాలని, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే ధీటైన శక్తిమంతులుగా వారిని తయారుచేయాలని ఆమె సూచించారు. భారత్ ప్రతిష్టను ఇనుమడింపచేసే విధంగా ఐఐటిలున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. విద్యారంగం, సాంకేతికరంగపరంగా ఐఐటిలు ఇప్పటికే ప్రపంచదేశాలకు తమ సామర్థ్యం వెల్లడించాయని, తద్వారా భారత్ శక్తిసంపత్తులను కూడా తెలియజెప్పాయన్నారు. ఐఐటిల చరిత్ర స్వాతంత్ర్య భారతావని చరిత్ర వంటిదన్నారు. అంతర్జాతీయ యవనికపై భారత్ నిలిచేందుకువీలుగా ఐఐటిలు అవిరళ కృషిచేసాయన్నారు. ఐఐటిల అధ్యాపకబృందం, పూర్వ విద్యార్థులు ప్రపంచానికి తమ మేధోసంపత్తిని చాటిచెప్పారన్నారు. 2047 నాటికి దేశం శతసంవత్సర వేడుకలు జరుపుకుంటుందని, స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లుపూర్తవుతుందని, అప్పటికి ఇప్పటికీ మనచుట్టూ ఉన్న ప్రపంచం పూర్తిగా మారిపోయిందన్నారు. నాలుగోపారిశ్రామిక విప్లవమే ఇందుకు నాందిపలికిందన్నారు. 25 ఏళ్లక్రితం మనకు ఈస్థాయి లేదని, ప్రస్తుతం ప్రపంచాన్ని కృత్రిమ మేధ, యాంత్రీకరణ విధానాలు ఎంతో కీలకం అయ్యాయని పరివర్తనానికి కీలకంగా మారాయన్నారు. జనాభా పెరుగుతున్నకొద్దీ మనకు భవిష్యత్తు వ్యూహాలు కూడా అవసరమని, ముందు చూపుతోనే భవిష్యత్తు అవసరాలకు ఇప్పటినుంచే పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రపంచానికి వాతావరణ మార్పులు తీవ్రస్థాయిలో కొత్త సవాల్‌గా మారుతోందని రాష్ట్రపతి అన్నారు. అత్యధిక జనాభా ఉన్న దేశంగాను అభివృద్ధిచెందుతున్న దేశంగా మన ఇంధన అవసరాలు ఆర్థిక వృద్ధికి ఎంతో అవసరమవుతాయని అన్నారు. ఇందుకోసం ప్రస్తుతం మనం వాడుతున్న శిలాజ ఇంధనాలనుంచి పునరుత్పత్తి ఇంధన విభాగంవైపు మారాల్సి ఉందని, రానున్న కాలంలో ప్రపంచం పర్యావరణ మార్పులపరంగా సాంకేతిక పరిష్కారాలకోసం ఎదురుచూస్తోందన్నారు. భారత్‌లోని మన యువ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు మానవాళికి ఈ దిశగా ఎంతో మేలు చేస్తారని ద్రౌపతి ముర్ము తన ఆకాంక్షను వ్యక్తం చేసారు.

# నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నల్సా)కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌గా యుయులలిత్ నియామకం జరిగిన తర్వాత ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీనితో తర్వాత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న చంద్రచూడ్‌ను నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉత్తర్వులు జారీచేసారు. నల్సాను 1987లో ఒక ప్రత్యేక న్యాయసేవల చట్టంద్వారా ఏర్పాటు చేసారు. దేశంలోని బలహీనవర్గాలకు సత్వర న్యాయం అందించేందుకుగాను ఈ సంస్థను ఏర్పాటు చేసారు. చీఫ్‌జస్టిస్ ఈ సంస్థ పాట్రన్ ఇన్ ఛీఫ్‌గా వ్యవహరిస్తారు. ఆ తర్వాత సీనియర్ అయిన న్యాయమూర్తి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉంటారు. అలాగే లలిత్ సేవలు కేవలం 73 రోజులపాటుమాత్రమే ఉండటంతో తదుపరి న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ నియమితులయ్యే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతికి ముందు జస్టిస్ చంద్రచూడ్ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసారు. అంతకుముందు బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసారు.

# దేశ వాణిజ్య ఎగుమతులు 750 బిలియన్ డాలర్లు

## కేంద్ర వాణిజ్యశాఖ అంచనా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ దేశ వాణిజ్య ఎగుమతులు ఈ ఏడాదిలో 750 బిలియన్ డాలర్లను అధిగమించగలవని వాణిజ్యశాఖప్రకటించింది. వాణిజ్యశాఖ కార్యదర్శి బివిఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆగస్టు నెలలో వాణిజ్య ఎగుమతులు 33 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, గతేడాది ఇదేనెలలో కూడా అదేస్థాయిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సేవలరంగ ఎగుమతులు 95 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, మొదటి నాలుగునెలల కాలంలో గరిష్టానికి చేరినట్లు తెలిపారు. అదే గత ఏడాది ఇదే కాలంలో 26 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. భారత వాణిజ్య ఎగుమతులు అంతర్జాతీయంగా ఎన్ని అడ్డంకులు, సమస్యలు సవాళ్లు ఎదురయినా ఈ ఏడాది 750 బిలియన్ డాలర్లను అధిగమిస్తాయన్నారు. అలాగే సేవలరంగ ఎగుమతులు కూడా 300 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని, ఉత్పత్తుల ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. వాణిజ్యశాఖ సొంత ఎగుమతుల అంచనా 470 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో ఆగస్టునెలలో ఎగుమతులు గణనీయంగా పెరిగాయన్నారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 50 శాతం, బియ్యం 42శాతం, రసాయనాలు 14శాతం పెరిగాయన్నారు. క్రిస్మస్ ఆర్డర్లకు సంబంధించి కొంత ఆందోళన ఉందని, ఎగుమతిదారుల ఆర్డర్ బుక్స్ పూర్తిగా నిండిపోయాయయని కొన్ని ప్రాంతాలనుంచి బయ్యర్లే షిప్‌మెంట్లు అప్పుడే పంపించవద్దని కోరుతున్నారన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ఎగుమతుల పరంగా కొన్ని ఆంక్షలు పెంచాల్సిందేనని, అందువల్లనే గోధుమలపై ఆంక్షలు విధించామని ఇనుము, ఉక్కు పెల్లెట్లను కూడా ఇదే ఆంక్షల జనాబితాలో ఉంచినట్లు తెలిపారు. గత ఏడాది ముడి ఇనుముపై ఆంక్షలు పెంచామన్నారు. ఆగస్టునెలలో దిగుమతులు 61.68 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత ఏడాది ఆగస్టుకంటే 37శాతం పెరిగాయని చెప్పారు. గడచిన ఐదునెలలుగా చూస్తే 318బిలియన్ డాలర్లవరకూ దిగుమతులు జరిగాయన్నారు. బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు భారీగా ఉన్నాయి. దిగుమతుల్లో 25శాతం కేవలం వినియోగరంగ ఉత్పత్తులేనని, 75శాతం ముడిసరుకుల దిగుమతి ఉందన్నారు. మొత్తం సంవత్సరానికి వాణిజ్యలోటు 160 నుంచి 180 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనావేసారు. జమలపరంగా 90 బిలియన్ డాలర్లు ఉంటే కరెంటుఖాతాలోటు జిడిపిలో మూడుశాతానికి చేరుతుందని అన్నారు. భారత్ నుంచి చైనాకువెళ్లే ఎగుమతులు కూడా తగ్గాయని, 35 శాతం తగ్గి 6.8 బిలియన్ డాలరన లెగుమతులు జరిగాయని, అదే గత ఏడాది 10.6 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు తెలిపారు. బంగారం దిగుమతులు 47శాతం తగ్గాయని, ఏడాదిక్రితం 6.7బిలియన్ డాలర్లు ఉంటే ప్రస్తుత ఆగస్టులో 3.5బిలియన్ డాలర్లుమాత్రమే ఉన్నట్లు తేలింది. 12.84 శాతం దిగుమతులు తగ్గాయి. ఎంత అధ్వాన్నంగా ఉన్నా వాణిజ్య ఎగుమతులు 450 బిలియన్ డాలర్లుగా ఉంటాయని వాణిజ్యశాఖ కార్యదర్శి వివరించారు. ఈనెలాఖరులోనే భారత్ నూతన విదేశీ వాణిజ్యవిధానాన్ని ప్రకటిస్తుందని, దీనివల్ల ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు.

# ఎయిమ్స్ పేరు మార్పిడిపై ఫ్యాకల్టీ అభ్యంతరం



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 3:** దేశవ్యాప్తంగా 20కిపైగా ఉన్న అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థలు (ఎయిమ్స్)పేర్లు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రాంతాలవారీగా ఉన్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను ఈ చరిత్రాత్మక సంస్థలకు పెట్టాలని తద్వారా ఆయాప్రాంతాలకు భౌగోళిక గుర్తింపు కూడా పెరు గుతుందని కేంద్రం భావిస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక దృశీకరణ ఇవ్వకపోయినా ఆయా సంస్థల్లోని ఫాకల్టీ విభాగాలనిపుణులు మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఎయిమ్స్‌ద్వారానే ఈ సంస్థలకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని, ఈ పేర్లు లేకుంటే వాటి గుర్తింపు లేకుండాపోతుందని వారు చెపుతున్నారు. ఎయిమ్స్ ఫాకల్టీ అసోసియేషన్ ఇందుకు సంబంధించి సంఘ సభ్యులనుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. ఫ్యాకల్టీసభ్యులకు లేఖలురాసిన ఎఫ్ఎయిమ్స్ ఢిల్లీ శాఖ గుర్తింపు నష్టపోతే సంస్థకు గుర్తింపుకూడా కోల్పోతామని, దేశంలోను, అంతర్జాతీయంగా కూడా ఎయిమ్స్‌కు గుర్తింపు హరించి పోతుందని అన్నారు. ఫెయిమ్స్ అధ్యక్షుడు డా.అచల్‌కుమార్ శ్రీవాస్తవ తన లేఖలో పేరుతోనే సంస్థకు గుర్తింపు వస్తుందని, శతాబ్దాలుగా కొన్ని సంస్థలు ఎలా చెలామణీ అయ్యాయని వారు చెప్పారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, హార్వర్డ్ యూనివర్సిటీలు తమ పేరుతోనే అంతర్జాతీయ గుర్తింపునకు వచ్చాయన్నారు. అదేవిధంగా కోల్‌కత్తా, బాంబే, మద్రాస్ యూనివర్సిటీలు కూడా అదేపేరుతో కొనసాగుతున్నాయని, ఆప్రాంతాల్లోనే ఈ వర్సిటీలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇపుడు ఎయిమ్స్‌కు పేరు మార్పువల్ల ఆసంస్థలకు ఎంతోనష్టం వాటిల్లుతుందని అన్నారు. 1956లో ఎయిమ్స్‌ను వైద్యవిద్యలో ప్రతిష్టాత్మక సంస్థలుగా ఏర్పాటుచేసారన్నారు. పరిశోధన, వైద్యవిద్య, రోగుల సంరక్షణకోసం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ పేరు మార్పిడి ఆలోచన ఈ తరుణంలో సంస్థ గుర్తింపునకు భంగం కలిగిస్తుందని ఫెయిమ్స్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో ఎన్నో ఎయిమ్స్ పనిచేస్తున్నాయని, ఇపుడు ప్రధానమంత్రి స్వాస్త్య సురక్ష యోజన కింద మరికొన్ని స్థాపన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. వాటి ఆరోగ్యపరమైన, వైద్యపరమైన పేర్లతోనే ఇవి గుర్తింపునకు వస్తాయని, వాటి ప్రాంతాలకు సైతం గుర్తింపు తెస్తాయన్నారు.

# ప్రపంచదేశాల్లో 61 కోట్లకు చేరుతున్న వైరస్ కేసులు

## 65 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, సెప్టెంబరు 3:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు నమోదవుతుండటం గమనార్హం. ప్రతి పదిలక్షల జనాభాలో 78,217 మందికి వైరస్‌సోకుతుంటే వారిలో 834 మంది చనిపోతున్నారు. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 60.97 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.04 లక్షలమంది చనిపోయారు. మరో 9119 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.46 కోట్లమందికి కరోనాసోకి 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9288 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.93 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.44 కోట్లమందికి వైరస్‌సోకి 14.68 లక్షలమంది చనిపోయారు. మరో 12,453 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులు ఉంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.50 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,57,412 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,15,155 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.22కోట్లమందికి కరోనా సోకింది. 19,603 మంది చనిపోయారు. 1.19కోట్లకుపైగా రికవరీలు కాగా మరో రెండు లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాడుతున్నారు.



# విపక్ష ఐక్యతకోసం నితీష్ ఢిల్లీ పయనం

## సోనియా, రాహుల్‌తో భేటీ

## హార్యానా మాజీ సిఎం చౌతాలను కూడా కలవనున్న బీహార్ సిఎం

**పాట్నా,సెప్టెంబరు 3:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ విపక్షపార్టీలను సమైక్యపరిచే లక్ష్యంతో ఈనెల 5వ తేదీ ఢిల్లీపర్యటనకు వెళుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలనాటికి దేశంలోని విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు నితీష్ బాధ్యతలు భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. రెండురోజుల తర్వాత నితీష్‌కుమార్ బీహార్‌కు తిరిగి వస్తారని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సీనియర్ నాయకులతో భేటీ అవుతారని ప్రస్తుతం రాష్ట్రంలో తమకు మిత్రపక్షంగా ఉన్నందున ముందు కాంగ్రెస్ పార్టీనుంచే ప్రారంభిస్తారని జెడియునేతలు చెపుతున్నారు. గతనెలలో బిజెపినుంచి బైటకు వచ్చినప్పటినుంచి నితీష్‌కుమార్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో టచ్‌లోనే ఉన్నారు. జెడియు నేతను జాతీయ స్థాయిలో కీలకపాత్రపోషించాలని పార్టీనేతలు ఎప్పటినుంచో ఒత్తిడి తెస్తున్నారు. అలాగే హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓంప్రకాష్ చౌతాలను కూడా కలుసుకుంటారు. చౌతాలా ఇపుడు తన పార్టీ జాతీయ లోక్‌దళ్(ఎన్‌ఎల్డీ)ని పునరుద్ధరించే ప్రయత్నాల్లోఉన్నారు. ప్రస్తుతం రెండోసారి బిజెపి పాలనలో ఉన్న హర్యానాను తనవైపు తిప్పుకునేందుకు వీలుగా ఎన్ఎల్డీని ఆయన పటిష్టం చేస్తున్నారు.

# విభజన చట్టంలోని హామీలు ఏమయ్యాయి?

## హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఎవరిది?

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన రెండు రోజులుగా కేంద్ర మంత్రిగా మీరు ప్రవర్తిస్తున్న తీరు, దానికి ప్రతిగా రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ప్రతిస్పందిస్తున్న విధానం అభ్యంతరకరంగా ఉందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు బహిరంగ లేఖ రాసారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ఇరు ప్రభుత్వాలు కలిసి తీవ్ర అన్యాయంచేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, విభజన చట్టంలోని హామీల అమలుపై ఏ రోజు దృష్టిపెట్టలేదన్నారు. కానీ రేషన్ దుకాణాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఫోటోల పంచాయతీ మాత్రం పతాక స్థాయికి తీసుకుని వెళ్లడం మీస్థాయికి తగ్గట్లుగా లేదన్నారు. విభజన చట్టం హామీలు, హైదరాబాద్ వరదలు వాటి పరిహారం, గోదావరి వరదలు రైతులకు పంట నష్టం పరిహారం, తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు, ఎంఎంటిఎస్ విస్తరణ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల నియంత్రణ, నిత్యావసర ధరల నియంత్రణ లాంటి అంశాలపై దృష్టి పెట్టి, ప్రజలకు మేలు, ఉపశనం కలుగుతుందన్నారు. కానీ వాటిని గాలికి వదిలేసి ఇప్పుడు మునుగోడు ఎన్నికల నేపథ్యంలో వీధినాటకాలు తెరలేపడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లిప్తత నిర్లక్ష్యం, చేసిన అన్యాయంపై ఇప్పటికే పలు సార్లు లేఖలు రాసానన్నారు. మీ సహచర మంత్రుల దృష్టికి తీసుకుని వచ్చానన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్న మీ దృష్టికి సైతంతీసుకుని రావాలన్న ఉద్దేశ్యంతో ఈ లేఖ రాస్తున్నానని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం విషయంలో కాలక్షేపం చేస్తుండగా, ఖమ్మం జిల్లా బయ్యారంతో ఉక్కు కర్మాగారాన్ని మోడి ప్రభుత్వం అటకెక్కించింది అన్నారు. విభజన చట్టం హామీ మేరకు 4000 మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్ విషయంలో నిర్లిప్తత ఉందన్నారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వెనుకబడిన జిల్లాలకు నిధుల విషయంలో అన్ని జిల్లాలకు రూ.50కోట్లు ఇవ్వాల్సి ఉండగా, బిజెపి ప్రభుత్వం ఇచ్చింది సున్నా అన్నారు. తెలంగాణకు బిజెపి దోకా చేస్తుందన్నారు. విభజన చట్టంతో సంబంధం లేకుండా 2013లో యుపిఏ ప్రభుత్వం ఐటిఐఆర్‌ను మంజూరు చేస్తే, అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుచేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి దక్షిణ తెలంగాణకు ఎంతో కీలకం అయిన ఆ ప్రాజెక్టును రద్దు చేశారన్నారు. నిజామబాద్ పసుపు బోర్డు మాట ఇచ్చి తప్పారని, ఎరువులపై భారం వేసి రూ.30వేల కోట్లు వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. ఉపాధి హామీపథకం 2022-23లో రూ.25వేల కోట్ల వాత పెట్టారన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు జాతీయ విపత్తు సహాయం కింద ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. ఈ విషయం కేంద్ర మంత్రి లోకసభలో ప్రకటించారన్నారు. హైదరాబాద్ డ్రగ్స్ అడ్డాగా మారిందన్నారు. కేంద్రం జోక్యం చేసుకోవాలని, కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని స్వయంగా కోర్టును ఆశ్రయించనన్నారు. డ్రగ్స్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడానికి కారణంఏమిటన్నారు. కెసిఆర్‌తో మీకు ఉన్న చీకటి బంధంపై తెలంగాణ సమాజానికి బలమైన అనుమానాలు ఉన్నాయన్నారు. ఆ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మునుగోడులో మరోసారి ఇద్దరు కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి బయలు దేరారన్నారు.

# జమ్ములో నేడు ఆజాద్ మొదటి బహిరంగసభ

## గులాంనబీ బ్యానర్లు, పోస్టర్లతో నిండిపోయిన రహదారులు




**జమ్ము, సెప్టెంబరు 3:** కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికిసైతం రాజీనామాచేసిన కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభలోప్రతిపక్షనేతగా వ్యవహరించిన గులామ్‌నబీ ఆజాద్ జమ్ములో తన మొట్టమొదటి ర్యాలీని నిర్వహించనున్నారు. తన సొంతరాజకీయ పార్టీని ప్రారంభించేందుకు అనువుగా ఆయన జమ్ములో ఆదివారం లెక్కకుమించిన సమావేశాలు, బహిరంగసభల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. స్థానికులకే ఉపాధి, స్థానిక భూములు స్థానికులకే అన్న నినాదంతో ఆయన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాతనుంచి స్వీయ పాలననుంచి గొప్ప స్వయంప్రతిపత్తివైపు వెళ్లిన జమ్ముకాశ్మీర్‌లో అనితరసాధ్యమైన మార్పులు తెచ్చేందుకు ఆజాద్ సిద్ధం అవుతున్నారు. కేంద్రపాలిత ప్రాంత రాష్ట్రంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం డిమాండ్లకు సానుకూలంగా మార్చాలని నిర్ణయిం చినట్లు చెపుతున్నారు. 370వ అధికరణంలో ఉపాధి, భూమి రెండూ కూడా జమ్ముకాశ్మీర్‌ప్రజలకు కీలకంగాపనిచేసాయి. ప్రస్తుతం మార్పు లుచేసిన చట్టాలను వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్ కాకుండా భూమి, ఉపాధి పరంగా స్థానికులకే చెందాలన్న డిమాండ్‌తో కొన్ని కొత్తచట్టాలను తీసుకురావాలని ఆజాద్ భావిస్తున్నట్లు సమాచారం. కాశ్మీర్ సమస్య పరంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించకుండా స్థానికులకే ప్రాధాన్యం అన్న డిమాండ్‌తో సొంతపార్టీని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రత్యేక హోదాను కూడా గులాంనబీ టచ్‌చేయబోరని తెలుస్తోంది. గులామ్‌నబీతోపాటు జమ్ముకాశ్మీర్ అప్నీపార్టీ చీఫ్ అల్తాఫ్ బుఖారీ ఇద్దరూ కూడా 370వ అధికరణంపై తమ వాణి వినిపించిన నేతలుగా నిలిచారు. జమ్ముకాశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగప్రతిపత్తిని కోల్పోయిన తర్వాత 370వ అధికరణం ఉత్పన్నం కాబోదని ఆజాద్ వాదించారు. ఇపుడు ఆజాద్ భారీ పోస్టర్లతో నిలువెత్తు బ్యానర్లతో ఎక్కడా చూసినా జమ్ము రోడ్లు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులుందరూ ఆజాద్‌తో కలిసారు. అలాగే జి:23 అసమ్మతి గ్రూపు నేతలు కూడా ఆజాద్ నిర్వహించే సమావేశానికి వస్తారన్న అంచనాలున్నాయి. ఆజాద్ కొత్త రాజకీయ ఉద్యమానికి జమ్ముకాశ్మీర్‌లో భారీ ఆదరణ లభిస్తుండటంతో కొత్తప్రాంతీయ పార్టీ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# మణిపూర్ బిజెపిలో జెడియు ఎమ్మెల్యేల విలీనంపై హైకోర్టుకు వెళతాం

## మణిపూర్ కాంగ్రెస్‌తోపాటు జెడియుసైతం ప్రత్యేక వ్యాజ్యాలు

**గువాహతి, సెప్టెంబరు 3:** ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లో ఆరుగురుజెడియు ఎమ్మెల్యేల్లో ఐదుగురు ఎమ్మెల్యేలను బిజెపిలో విలీనంచేయడంపై న్యాయస్థానంలో సవాల్‌చేస్తామని మణిపూర్ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఎమ్మెల్యేలు అనుసరించిన తీరు రాజ్యాంగ వ్యతిరేకమని, వారి విధానాలు అనర్హతవేటును మరింత సులభతరం చేసాయని అన్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు ప్రకారం వారిపై అనర్హత వేటు వేసే అవకాశం ఉందని, పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టంప్రయోగించనున్నట్లు తెలిపారు. పదోషెడ్యూలులోని రెండు, నాలుగు, పేరాల్లో విలీనంపరంగా ఎలాంటి అనర్హత వేటు ఉండదని, అయితే రెండు పార్టీలమధ్య విలీనం జరిగితే అది పార్టీఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకునేందుకు దోహదంచేస్తుందన్నారు. విలీనంకచ్చితంగా రెండు పార్టీలమధ్య మూడింట రెండొంతుల మెజార్టీతో జరగాలని సూచించినట్లు కాంగ్రెస్‌ప్రతినిధి నింగోంబామ్ బూపేంద మీటీ తెలిపారు. ఇందుకు సంబంధించి హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం దాఖలుచేసి వారిని అనర్హులుగా ప్రకటించాలనికోరతామన్నారు. పార్టీపరంగా కాకపోయినా ప్రైవేటుగా అయినా కేసులు దాఖలుచేస్తామని ప్రకటించారు. జెడియు కూడా హైకోర్టులో ప్రత్యేక వ్యాజ్యం ద్వారా వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరనున్నట్లు సమాచారం. అసెంబ్లీ స్పీకర్ ఐదుగురు జెడియు ఎమ్మెల్యేల విలీనాన్ని ఆమోదించారు. జెడియులో ఇపుడు మహ్మద్ అబ్దుల్ నసీర్ ఒక్కరే మణిపూర్‌లో ఎమ్మెల్యేగా ఉన్నారు. శనివారం బిజెపి ఐదుగురు ఎమ్మెల్యేల చేరికను స్వాగతించింది. 60స్థానాల్లో జెడియు 38 స్థానాలకు పోటీచేసింది. బిజెపికి మద్దతిస్తున్నట్లు రాష్ట్ర గవర్నర్‌కు సైతం లేఖ ఇచ్చింది.

# నిరాడంబరంగా గోర్బచేవ్ అంత్యక్రియలు

## భార్య సమాధిపక్కనే మిఖాయిల్ సమాధి



**మాస్కో, సెప్టెంబరు 3:** సోవియట్‌యూనియన్ సంస్కరణల రూపశిల్పి, అంతర్యుద్ధం ముగింపునకు నాందిపలికిన మాజీ సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ అంత్యక్రియలు అత్యంత నిరాడంబరంగా ముగిసాయి. ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. క్రెమ్లిన్‌లో గోర్బచేవ్‌కు అధికార లాంఛనలతో అం త్యక్రియల నిర్వహణకు తిరస్కరించింది. గోర్బచేవ్ ప్రాభవంపై ప్రస్తుత పాలకవర్గం కొంతమేర అసహనంతోనే ఉంది. సోవియట్ విచ్ఛిన్నానికి గోర్బచేవ్ కీలకమన్న వాదన ఇప్పటికీ ప్రస్తుత నేతల్లో ఉంది. అంతేకాకుండా ఆర్థిక సంక్షోభం కారణంగా లక్షలాదిమంది రష్యన్లు కడుపేదరికంలోకి వెళ్లిపోయారన్న వాదన ఉంది. అందువల్లనే పుతిన్ తన సహచరవర్గంతో చర్చించిన అనంతరం ఈ అంత్యక్రియలకు హాజరుకాలేదని తెలుస్తోంది. అయితే అంతకుముందు పుతిన్ ప్రైవేటుగా హాజరయి మాస్కో ఆసుపత్రిలో గోర్బచేవ్‌ను ఉంచి శవపేటికను సందర్శించి నివాళి అర్పించారు. అధికారికంగా మాత్రం రష్యా అధ్యక్షుడి బిజి షెడ్యూలు కారణంగానే అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారని వెల్లడించారు. అధ్యక్షుడికి అనేక సమావేశాలు, అంతర్జాతీయ ఫోన్‌కాల్స్ స్పందించడంలో బిజీగా గడిపారని, వచ్చేవారం హాజరుకానున్న మధ్య తూర్పుదేశాల బిజినెస్ ఫోరమ్ సమావేశాలకు ముసాయిదా రూప కల్పనలో బిజీగా ఉన్నందువల్లనే హాజరుకాలేదని మాస్కో అధ్యక్షభవనం ప్రతినిధి వెల్లడించారు. 91 ఏళ్ల గోర్బచేవ్‌ను మాస్కోలోని నోవోదెవిచి స్మశానవాటికలో సమాధి చేసారు. ఆయన సతీమణి రైసా సమాధి పక్కనే ఆయన సమాధిని ఏర్పాటు చేసారు. హౌస్‌ఆఫ్ యూనియన్స్ పిల్లర్ హాల్‌నుంచి ర్యాలీగా ఆయన భౌతిక కాయాన్ని స్మశాన వాటికకు తరలించారు. గోర్బచెవ్ కుమార్తె ఇరినా ఆయన ఇద్దరు మనుమలు శవపేటిక పక్కనే వాహనంపై కూర్చుని ర్యాలీగా వెళ్లారు. గోర్బచేవ్‌కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు ప్రకటిస్తే మాస్కో పాలకులు విదేశీ నేతలను కూడా ఆహ్వానించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలతో నెలకొన్న వైషమ్యాలు, ఉద్రిక్తతల కారణంగాను, ఉక్రెయిన్‌పై రష్యా దండ యాత్రపరంగా ఈ అధికార లాంఛనాలతో అంత్యక్రియల నిర్వహణకు తిరస్కరించారని తెలుస్తోంది.

# రేపటి నుండి చేపపిల్లల పంపిణీ

## ● మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరుల్లో ఈ నెల 5వ తేదీ నుండి చేప పిల్లల పంపిణీ ప్రారంభమవుతుందని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఈ సంవత్సరం 68 వేల కోట్ల రూపాయలతో 26,778 నీటి వనరుల్లో 88.53 కోట్ల చేప పిల్లలను విడుదల చేస్తామన్నారు. ముందుగా సీజనల్ చెరువుల్లో విడుదల చేయాలని సూచించారు. చేప పిల్లల పంపిణీని మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పంపిణీని పర్యవేక్షించేందుకు మత్స్య మిత్ర యాప్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. చేప పిల్లలను సరఫరా చేసే వాహనం, ఎక్కడెక్కడ ఎన్ని వదిలారు తదితర వివరాలన్నింటినీ ఈ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీటన్నింటిని పర్యవేక్షించేందుకు కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం చేప పిల్లలు లేనట్లయితే తిరస్కరించాలని స్పష్టం చేశారు. జెడి స్థాయి అధికారులు వారికి కేటాయించిన జిల్లాల్లో వారంలో మూడు రోజులు పర్యటించి చేప పిల్లల పంపిణీని పర్యవేక్షిం చాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధార్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఘటనపై

# ఫోర్సెనిక్ నివేదిక తర్వాతే తుది రిపోర్ట్

## ● బాధ్యులపై కఠినచర్యలకు సర్కారు సిద్ధం
## ● పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఘటనపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టినట్టు పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చాక ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పిస్తామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 12 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయన్నారు. అయితే మొదటిసారిగా దురదృష్టవ శాత్తు ఇబ్రహీంపట్నం సీహెచ్‌సీలో డీపీఎల్ సర్జరీ చేయించుకున్న వారిలో నలు గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీనివాసరావు తెలిపారు. ఆపరేషన్లు జరిగిన హాస్పిటల్ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండగా.. ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ ఫ్యామ్లీ వెల్ఫేర్ కమిషనర్ పరిధిలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో విచారణ నిష్పక్షపాతంగా జరగాలన్న ఉద్దేశంతో ఆ రెండు డిపార్ట్‌మెంట్ల హెడ్స్‌కి బదులు విచారణ అధికారిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా ఉన్న తనకు బాధ్యతు అప్పగించడం జరిగిందన్నారు. చర్యల్లో భాగంగా ప్రాథమికంగా హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. సర్జరీలు చేసిన డాక్టర్‌కు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నోటీసులు ఇచ్చిందన్నారు. వైద్యుడి లైసెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేసిందని శ్రీనివాస్ తెలిపారు. క్యాంపుఒ పాల్గొన్న ప్రతి ఒక్కరినీ తాము విచారించినట్టు చెప్పారు. స్టెరిలైజేషన్‌లో జరిగిన లోపాల వల్లే బాధితులు ఇన్ఫెక్షన్‌కు గురైనట్టు ప్రాథమికంగా భావిస్తున్నట్టు డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఫోర్సెనిక్ నివేదిక వచ్చాక తుది రిపోర్ట్‌ను ప్రభుత్వానికి, ప్రభుత్వ అనుమతితో మీడియాకు అందజేస్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు అవసరమైన నిబంధనలను రూపొందిస్తున్నారని చెప్పారు. ఘటనకు గల కారణాలను అన్వేషిస్తూనే బాధిత మహిళలకు ప్రభుత్వ అండగా నిలిచిందన్నారు. ముందు జాగ్రత్తచర్యల్లో భాగంగా వారిని నిమ్స్, అపోలో హాస్పిటళ్లకు తరలించి ఉచితంగా చికిత్సను అందిస్తున్నామన్నారు.

వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేం దుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అక్కడ వైద్యాధికారులను నియమిం చిందన్నారు. చికిత్స పొందుతున్న వారంతా ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉండగా.. ఇప్పటికే 12 మందిని డిశ్చార్జ్ చేశారన్నారు. మిగిలిన వాళ్లను కూడా ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పాత కక్షలతో తండ్రీకొడుకుల అపహరణకు కుట్ర



కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



పరారీలో ఉన్న లంక మురళీకృష్ణ

## కిడ్నాప్ చేసిన కొడుకుని తీవ్రంగా కొట్టిన వైనం
## కిడ్నాప్ సూత్రధారి గడ్డిఅన్నారం కార్పొరేటర్
## కార్పొరేటర్‌సహా పదిమంది అరెస్టు.. మరో ఐదుగురు పరార్

**హైదరాబాద్ (ఎల్.బి. నగర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పాతకక్షల నేపథ్యంలో యువకుడిని కిడ్నాప్ చేసిన ఘటనలో ఓ కార్పొరేటర్‌తోపాటు మరో 9మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. అపహరణ జరిగిన 24 గంటల్లోపే పోలీసులు కిడ్నాపర్లను పట్టుకున్నారు. ఈ ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టి కాల నీలో నివాసం ఉండే మాజీ రౌడీషీటర్ లంక లక్ష్మీనారాయణతో గత యేడాది కాలంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి(38) మధ్య విభేదాలు తలెత్తాయి. లంక లక్ష్మీనారాయణ స్థానిక కార్పొరేటర్‌పై అనేక ఆరోప ణలు చేస్తుండడంతో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. కాగా లంక లక్ష్మీ నారాయణకు తన తమ్ముడు లంక మురళీకృష్ణ మధ్య ఆస్తి తగాదాలు కూడా ఉన్నాయి. దీంతో మురళికృష్ణ కార్పొరేటర్ ముఖ్యఅనుచరుడు బిజెపి నాయకుడు శ్రవణ్‌ను కలిసి ఆస్తి తగాదా సెటిల్ చేయాలని కోరడంతో ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో కార్పొరేటర్, శ్రవణ్ కలిసి లంక లక్ష్మీ నారాయణను కిడ్నాప్‌నకు కుట్ర చేశారు. అందులో కుట్రలో భాగంగా తన స్నేహితుడు, వనస్థలిపురానికి చెందిన పునీత్‌తివారి(32)తో కలిసి పథకం రూపొందించారు. అన్ని ఖర్చులు, ఏర్పాట్లు తానే చూసుకుంటానని పునీత్‌తివారికి కార్పొరేటర్ తెలిపాడు. దీంతో పునీత్‌తివారి తన స్నేహితులతో కలిసి వనస్థలి పురంలో కిడ్నాప్‌కు సంబంధించి ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈనెల 1న సాహెబ్‌నగర్‌లో మద్యం సేవించారు. అర్ధరాత్రి స్విఫ్ట్, ఆల్టో కార్లలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు లంక లక్ష్మీనారాయణ నివాసానికి వచ్చి ఆయన కొడుకు లంక సుబ్రహ్మణ్యం తన స్నేహితులతో కలిసి ఇంటివద్ద వినాయక మండపం వద్ద మాట్లాడుతున్నారు. అక్కడికి వచ్చిన వ్యక్తులు లక్ష్మీనారాయణతో మాట్లాడా లని చెప్పడంతో తన తండ్రి నిద్రపోతున్నాడని, ఇంత అర్ధరాత్రి ఏంపని ఉందని సుబ్రహ్మణ్యం వారిని ప్రశ్నించాడు. చౌరస్తా వద్ద గొడవ జరుగుతోందని చెప్పడంతో తన స్నేహితులను సుబ్రహ్మణ్యం అక్కడికి పంపించాడు. వాళ్లు వెళ్లగానే గుర్తుతెలియని వ్యక్తులు సుబ్రహ్మణ్యంను బలవంతంగా కారులోకి తోసేసి కొట్టుకుంటూ తీసుకువెళ్లారు. దుండగులు మునగనూరు, హాయత్‌నగర్ ఇతర ప్రాంతాల్లో తిప్పుకుంటూ సుబ్రహ్మణ్యంను తీవ్రంగా కొట్టారు. అనంతరం నల్గొండ జిల్లా చింతపల్లికి తీసుకువెళ్లారు. లంక లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి చింతపల్లిలో ఉన్న కిడ్నాపర్లను పట్టుకొని సుబ్రహ్మ ణ్యంను కాపాడారు. రెండు రోజులుగా విచారణ చేపట్టిన పోలీసులకు కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రధానసూత్రధారి అని పోలీసులు నిర్ధారించారు. కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారీల వద్ద ఉన్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ఆధారాలను సేకరించినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కార్పొరేటర్‌తోపాటు పునీత్‌తివారి, వనస్థలిపురం శారదనగర్‌కు చెందిన పోతబోయిన మంజునాథ్ అలియాస్ చింటూ (24), సచివాలయనగర్‌కు చెందిన ఐటీ రిక్రూట్‌మెంట్ ఉద్యోగి పాలపర్తి రవి (38), ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఖండాల పవన్‌కుమార్ అలియాస్ పవన్ (24), ప్రశాంత్‌నగర్‌కు చెందిన రావుల హేమంత్(23), గాంధీనగర్‌కు చెందిన రేవల్లే చంద్రకాంత్(24), విశాఖ పట్నం మధురవాడ అయ్యప్పనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బాలివాడ ప్రణీత్ (25), విశాఖపట్నం గాంధీనగర్ కాలనీకి చెందిన కుంభగారి కార్తీక్(25), అల్వాల్ సిటిజెన్‌కాలనీకి చెందిన మెరుపోజు రవివర్మ(24)లను పోలీసులు అరెస్టు చేశారు. లంక లక్ష్మీనారాయణ సోదరుడు మురళీకృష్ణ, శ్రవణ్, మహేష్, మారుతి, సాయికిరణ్ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా పునీత్‌తివారి, రవివర్మ, కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, హేమంత్, కోటేశ్వర రావు మరికొందరిపై మరో కిడ్నాప్ వ్యవహారంలో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆగస్టు 28న కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పరారీలో ఉన్న వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

### తీవ్రగాయాలతో సుబ్రహ్మణ్యం

కిడ్నాప్‌నకు గురైన సుబ్రహ్మణ్యం తీవ్రగాయాలతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిడ్నాప్ వ్యవహారాన్ని బాధితుడు సుబ్రహ్మణ్యం మీడియాకు వివరించారు. కిడ్నాపర్లు బట్టలు ఊడదీసి చంపేస్తానని కత్తితో బెది రిస్తూ విచక్షణారహితంగా కొట్టారని తెలిపారు.

రవివర్మ అనే వ్యక్తి తన షూస్ లేస్‌తో కాళ్లను కట్టేసి కర్రలతో చితకబాదారని వాపోయారు. 16 యేళ్ల బాలికను తండ్రీకొడుకులు రేప్ చేశారని చెప్పాలంటూ విడియో రికార్డు చేశారని, తన తండ్రిపై పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టాలని బెదిరించినట్లు తెలిపాడు.

వెంటనే ఇల్లు ఖాళీ చేసి 15రోజుల్లో వెళ్లపోకపోతే చంపేస్తామని హెచ్చరించారన్నారు. మట్టపల్లి కొండ వద్ద స్నానం చేశాక తడిబట్టలపై నుంచే చితకబాదారని, అమ్మవారికి నర బలి ఇచ్చేందుకు మొద్దు, కత్తి ఏర్పాటు చేశారని తెలిపారు. సమయానికి ఎస్ఒటి పోలీసులు రాకుంటే నా ప్రాణం పోయేదని పోలీసులకు ధన్యవాదాలు తెలిపాడు.

# మాదాపూర్ ఎస్ఐకి రెండేళ్ల జైలు శిక్ష

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గతంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ రాజేంద్రను దోషిగా తేలి్చన కోర్టు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్‌లో రాజేంద్ర ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా 2013లో రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐగా విధులు నిర్వహించే సమయంలో రాజేంద్ర లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఓ వ్యక్తి వద్ద నుంచి 10వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా రాజేంద్రను పట్టుకున్నారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ మీద అకస్మాత్తుగా దాడులు నిర్వహించిన ఏసిబి అధికారులు బాధితుడి నుంచి తీసుకున్న డబ్బును రాజేంద్ర వద్ద నుంచి రికవరీ చేశారు. అనంతరం ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దఖలు చేశారు. నాడు ఎస్ఐ రాజేంద్రను సైబరాబాద్ కమీషనర్ సస్పెండ్ చేయగా, కొన్ని రోజుల అనంతరం తిరిగి రాజేంద్ర విధుల్లో చేరాడు. ప్రస్తుతం ఎస్ఐ రాజేంద్ర మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు.

# రెండేళ్ల తరువాత భక్తుల మధ్య శ్రీవారి బ్రహ్మోత్సవాలు



## 27నుంచి వాహనసేవలు - 20న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం -26న అంకురార్పణ

**తిరుమల,సెప్టెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది ఏడుకొండల వెంకన్న బ్రహ్మోత్సవాలను భక్తుల మధ్య జరివించేందుకు టిటిడి సిద్దమైంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తోంది. తొమ్మిదిరోజులు జరిగే దేవుని బ్రహ్మోత్సవాలకు టిటిడి అన్ని ఏర్పాట్లుచేస్తోంది. ఈనెల 27న మొదలయ్యే శ్రీవారి ఉత్సవాల్లో తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. వరుసగా రెండవరోజు నుంచి తొమ్మిదవరోజు వరకు చక్రస్నాన మహోత్సవంతో అక్టోబర్ 6వతేదీ ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27న సాయంత్రం ధ్వజారోహణం, అక్టోబర్ 1న గరుడసేవ, 2వతేదీ సాయంత్రం స్వర్ణరథం, 4న రథోత్సవం, 5న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు. ఈ ఉత్సవాలకు శ్రీకారంగా ఈనెల 20న మంగళవారం కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం, 26న సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.

బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మీడియాకు వెల్లడించారు. 27వతేదీ సాయంత్రం 5.15నుంచి 6.15గంటల వరకు ధ్వజారోహణం,రాత్రి 9గంటలకు పెద్దశేషవాహన సేవ జరుగుతుంది. 28వతేదీ ఉదయం 8గంటలకు చిన్నశేషవాహనసేవ, రాత్రి 9గంటలకు హంసవాహనం, మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం ఉంటుంది. 29వతేదీ ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరవాహనం, 30వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం,అక్టోబర్ 1న ఉదయం మోహినీఅవతారం, రాత్రి 7గంటలకు గరుడసేవ, 2వతేదీ ఉదయం హనుమంతవాహనం, సాయంత్రం స్వర్ణరథం, రాత్రి గజవాహనం, 3వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 4వతేదీ ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, చివరగా 5వతేదీ ఉదయం 6గంటలనుంచి 9వరకు చక్రస్నానం,రాత్రి ధ్వజావరోహణం జరుగుతాయి.

# మూషికవాహనంపై అలరించిన విఘ్ననాధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన మూషికవాహనంను అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారికి మూషికవాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె , అగరంపల్లె, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె, గ్రామాదుల విశ్వకర్మ వంశస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకస్వాములు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి అలంకరించి ధూప దీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మరోమారు ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో అలంకరించిన మూషికవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన ఎస్ఐకి జైలు శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తొమ్మిదేళ్ల క్రితం పది వేల రూపా యల లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఓ ఎస్ఐకి రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాంపల్లిలోని ఎసిబి కోర్టు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించింది. ఎసిబి డిజి అంజనీ కుమార్ దీనికి సంబంధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. 2013 జూన్ మూడవ తేదీన సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న కె.రాజేంద్ర ఓ కేసులో పోలీసు స్టేషన్‌లో వున్న వాహనాన్ని విడుదల చేసేందుకు ఫిర్యాదుదారుడు ఇర్షాద్ ఖురేషి అనే వ్యక్తి నుంచి పది వేల రూపాయల లంచం తీసుకున్నాడు. దీనిపై ముం దుగానే సమాచారం వుండడంతో ఎసిబి అధికారులు పక్కాగా వ్యవహరించి ఎస్ఐ రాజేంద్రను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి లంచం సొమ్మును జప్తు చేసి, రిమాండు కు తరలించారు. అనంతరం ఈ కేసుకు సంబంధించి ఎసిబి అధికారులు ఎసిబి కోర్టుకు ఛార్జిషీట్ సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన వాదప్రతివాదనలు తొమ్మిదేళ్ల పాటు సాగాయి. దీనిపై శుక్రవారం ఎసిబి కోర్టుల న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ అప్పటి ఎస్ఐ రాజేంద్రకు రెండు వేరు వేరు సెక్షన్ల కింద నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానాను విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

# ఎన్వీ రమణ మేనత్త శారదాదేవి కన్నుమూత



**గుంటూరు లీగల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గుంటూరులోని ప్రముఖ న్యాయవాద కుటుంబానికి చెందిన గుంటుపల్లి శారదాదేవి (92) శనివారం వృద్ధాప్యంతో తుదిశ్వాస విడిచారు. సుప్రీంకోర్డు మాజీ ప్రధానన్యాయమూర్తి ఎన్.వి.రమణకు ఈమె మేనత్త కాగా ఈమె భర్త దివంగత గుంటుపల్లి రామయ్యచౌదరి జిల్లా జడ్జ్‌గా పలు జిల్లాల్లో పనిచేశారు. ఈమె రెండవ కుమారుడు దివంగత గుంటుపల్లి రామలింగేశ్వరరావు గుంటూరు జిల్లాలో ప్రముఖ క్రిమినల్ లాయర్‌గా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్‌ల చైర్మన్‌గా, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేశారు. లక్ష్మీపురం లోని వారి స్వగృహంలో ఉన్న శారదాదేవి పార్థివదేహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచలి శివాజీ ఇతర నగర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

# కలెక్టర్‌తో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టింది

## ఐటి, పరిశ్రమ శాఖ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్‌కు మంత్రి కెటిఆర్ అండగా నిలిచారు. కలెక్టర్‌తో కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవర్తించిన తీరు భయపెట్టిందన్నారు. బిజెపి నాయకుల ప్రవర్తనతో ఐఎఎస్ అధికారులు భయపడుతు న్నార న్నారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ గౌరవప్రదమైన ప్రవర్తన కెటిఆర్ అభినందనలు తెలిపారు.

కష్టపడి పనిచేస ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులను ఇలాంటి రాజకీయ నేతలు నిరుత్సా హపరుస్తున్నారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బిర్కూర్‌లో పర్యటనలో భాగంగా జరిగిన ఘటనపై మంత్రి స్పందిస్తూ కలెక్టర్‌కు మద్దతు నిలవడమే కాకుండా కేంద్రమంత్రి వ్యవహారంపై విమర్శలు గుప్పించారు.

# కీచక సైకాలజిస్టుకు 16 రోజుల జైలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అతని పేరు డాక్టర్ బి.పి నాగేష్. వయస్సు 42 సంవత్సరాలు. భార్య పిల్లలు కూడా ఉన్నారు. గుం టూరు జిల్లా ఈపూర్ సొంత స్థలం. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదా పూర్‌లో హాస్టల్‌లో వుంటు న్నాడు. మానసిక విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకుని ఈ విభాగంలో అనర్గళంగా ఉపన్యా సాలు ఇవ్వడంలో ఇతగాడు మంచి దిట్ట. హైదరాబాద్‌లోని అనేక పేరెన్నికగల కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ దండిగా సంపాదిస్తున్నాడు. అయితే ఇతగాడి విద్యా ర్హతలు, ఉద్యోగ వివరాలు బాగానే వున్నా వ్యవహారశైలి మాత్రం చండాలంగా వుండడం గమనార్హం. లెక్చరర్‌గా వెళ్లే కాలేజీలలో అమ్మాయిలు, మహిళల వద్దకు వెళ్లి తన నంబర్ ఇచ్చి మానసిక అంశంలో అనుమానాలు వుంటే తనను సంప్రదించాలని, అన్ని వివరాలు చెబుతానని, అనుమానాలు తీరుస్తానని నమ్మబలికేవాడు.

# హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ సిఎండిగా చౌబే

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో కీలకమైన ప్రభుత్వ యాజ మాన్యంలోని హైడ్రో పవర్ దిగ్గజం నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టరుగా యమునా కుమార్ చౌబే బాధ్యతలు నియమితులయ్యారు. ఈయన మూడు నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకూ సిఎండిగా పనిచేస్తున్న అభయ్ కుమార్ సింగ్ పదవీ విరమణ చేయడంతో ఈ పదవిని యమునా కుమార్ చౌబేకు అప్పగించారు. చౌబే ఖర్‌పూర్‌లోని ఐఐటి నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యూయేట్ చేశారు. 1985 సంవత్సరంలో జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో సివిల్ విభాగంలో ప్రొబేషనరీ ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలాగే బుందేల్‌ఖండ్ సౌర ఉర్జా లిమిటెడ్ బోర్డులో ఛైర్మన్‌ను, చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్టు లిమిటెడ్‌లోను, రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డులో నామినీ డైరక్టరుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎన్‌హెచ్‌పిసికి చెందిన చమేరా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలను నిర్వ హిస్తున్నారు. అంతేకాకుండా నేషనల్ హైట్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్‌లో డైరక్టరుగా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నారు. కాంట్రాక్టులు, డిజైన్, ఇంజినీరంగ్, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ నిర్మాణ ప్రాజెక్టులతో సహా వివిధ విభాగాల్లో 37 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ కాన్సెప్ట్ నుండి కమీషనింగ్ వరకూ హెడ్రో ప్రాజెక్టు అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలోలన అపార అనుభవాన్ని సంపాదించినట్టు ఎన్‌హెచ్‌పిసి సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు అసోంఆర్టీసి నుంచి రూ. 151 కోట్ల ఆర్డర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అసోం రోడ్డు రవాణా సంస్థ నుంచి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సుల కోసం లెటర్ ఆఫ్ అవార్డ్ అందుకుంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీకి ఇదే తొఇ ఆర్డర్. ఔట్ రైట్ కొనుగోలు ప్రాతిపదికన ఈ ఆర్డర్ లభించింది. వచ్చే 9 నెలల్లో బస్సులను కంపెనీ డెలివరీ చేయనుంది. అలాగే ఐదేండ్ల పాటు బస్సుల మెయింటెన్స్ కూడా ఒలెక్ట్రానే చేయనుంది. ఈ 100 బస్సుల ఆర్డర్ విలువ రూ. 151 కోట్లు. ఈ సందర్భంగా ఒలెక్ట్రా గ్రీన్ టెక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ కెవి ప్రదీప్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలు, అసోం నుంచి తొలిసారిగా ఆర్డర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆర్డర్‌తో దేశం నలుమూలల తమ బస్సులు నడుస్తున్నట్టు అవుతుందన్నారు. తమ బస్సులు ఇప్పటికే దేశీయ రోడ్లపై 5 కోట్ల కిలోమీటర్లకు పైగా నడిచి కార్బన్ కాలుష్యాలను గణనీయంగా తగ్గించగలిగాయన్నారు.



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 4 సెప్టెంబర్ 2022
7



## శ్రీసంపత్ వినాయగర్ శ్రీవత్స గణపతిగా దర్శనం

అల్లిపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా శనివారం శ్రీ స్వామివారు శ్రీవత్స గణపతిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ స్వామి వారు వివిధ రకాల పూలతోను అలంకరించి ప్రసన్న వదనంతో దర్శనమిచ్చారు.



వినాయక చవితి సందర్భంగా సీతమ్మధార వద్ద బల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ దైవం ముందు అందరూ సమానమే. నేను మీలో ఒకడిని అని ప్రసంగించి జనంతో కలిసి గణపతి ప్రసాదం స్వీకరించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లవేళలా అనుగ్రహం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని తెలియజేయడం జరిగింది.

(విశాఖపట్నం-ప్రభాతవార్త)

# అంతా గమనిస్తున్నాం..!

**ప్రమాదభరితంగా వాహనాలు నడిపే వారిపై నిఘా - ర్యాష్ డ్రైవింగ్ చేస్తే క్రిమినల్ కేసులే - కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ - రెండు రోజుల్లో 26 మందిపై కేసులు నమోదు : విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్**



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో బైక్ రేసులతో పాటు అజాగ్రత్తగానూ, ప్రమాదభరితంగానూ వాహనాలు నడిపే వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. గడిచిన కొద్దిరోజుల నుంచి పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా అట్టివారి సమాచారం వెనువెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి ప్రమాదభరితంగా వాహనాలను నడిపే వారిని పట్టుకొని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అప్పగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తర్వాత వారి వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా గడిచిన రెండు రోజుల్లో నగరంలోని వివిధ ప్రధాన కూడళ్ళలో నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో గురుద్వారలో ఒకటి, ద్వారకానగర్‌లో మూడు, మద్దిలపాలెంలో రెండు, వెంకోజీపాలెంలో మూడు, హనుమంతవాకలో ఐదు, కార్‌షెడ్ జంక్షన్‌లో మూడు, కొమ్మాదిలో రెండు, శాంతిపురంలో రెండు, పోర్టు హాస్పిటల్ జంక్షన్‌లో ఒకటి, సత్యం జంక్షన్‌లో ఒకటి, సిరిపురం జంక్షన్‌లో ఒకటి మొత్తం 26 కేసులను సంబంధిత వాహనదారులపై పెట్టి వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులకు పట్టుబడిన వారందరూ 25 ఏళ్లలోపు వయస్సు కలిగిన యువకులుగా గుర్తించారు. వీరిలో అధిక శాతం విద్యార్థులు కూడా ఉన్నారు. ఎక్కడైతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయో ఆయా ప్రదేశాలలో పోలీసులు నిఘా పెడుతున్నారు. రోడ్డు ప్రమాదాల ద్వారా మరణించిన కేసులను పరిశీలించినట్లైతే అధిక శాతం ద్విచక్ర వాహనదారులు మరణిస్తున్నట్టు, వీరిలో హెల్మెట్ ధరించకపోవడం వలన భారీ వాహనాలకు అతి దగ్గరగా ప్రయాణించి, ఓవర్ టేక్ చేయు ప్రయత్నంలో, అతివేగంతో నడుపుతున్న వాహనం మీద అదుపు కోల్పోయి, సెల్ఫ్ యాక్సిడెంట్‌ల ద్వారా మరణిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రమాదాలకు గురైన వారిలో యువకులు ఎక్కువగా ఉండడం గమనార్హం.

**కమాండ్ కంట్రోల్ ద్వారా నిఘా : సీపీ శ్రీకాంత్**

విశాఖనగరంలో అతివేగంగా, ప్రమాదకరంగా జిగ్‌జాగ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసే వాహనదారులకు సిటీ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ఎవరూ గమనించుటలేదని, పోలీసులకు కనిపించకుండా వెళ్లిపోతున్నామని అనుకొని ర్యాష్ డ్రైవింగ్ చేస్తే పొరపాటు పడినట్టేనన్నారు. అటువంటి వాహనదారులను పోలీస్ కమాండ్ కంట్రోల్ ద్వారా నిఘా పెట్టి అట్టివారిపై గుర్తించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తస్మాత్ జాగ్రత్త అని ఈ సందర్భంగా హెచ్చరించారు. కావున సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## టిడ్కో, జగనన్న తోడు లబ్దిదారులకు

# రుణాలు మంజూరు వేగవంతం చేయాలి

**బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున**




విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

టిడ్కో, జగనన్న తోడు కార్యక్రమాల కింద లబ్దిదారులకు రుణాల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ కలిసి బ్యాంకుల వారీగా లక్ష్యాలు, మంజూరు చేసిన రుణాల తదితర అంశాలపై బ్యాంకర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు బ్యాంకులు రుణాల మంజూరులో వెనుకబడి వున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలకు సంబంధించి లబ్దిదారులకు రుణాలను మంజూరు చేయడంలో జాప్యం చేయవద్దన్నారు. ఈ విషయంపై రోజు వారి రిపోర్టును తనకు పంపాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. డేటాను అప్‌డేట్ చేయాల్సిందిగా జీవీఎంసీ యూసీడీ పీడీని ఆదేశించారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ రుణాల మంజూరులో జిల్లా ముందంజలో ఉండేందుకు కృషిచేయాలన్నారు. సీఎస్సార్ కింద వివిధ బ్యాంకులు చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. సిఎస్సార్ నిధులతో సంక్షేమ హాస్టల్స్ అభివృద్ధి పరిచేందుకు, మౌళిక సదుపాయాలు కల్పన తదితర కార్యక్రమాల అమలుకు తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం వుంటోందన్నారు. ఈ ఏడాది నుంచి డిగ్రీ రెండో సంవత్సరం చదివే విద్యార్థులకు అక్టోబర్, నవంబర్ రెండు నెలల పాటు, ఫైనల్ ఇయర్ చదివే విద్యార్థులకు ఆరు నెలలు పాటు ఇండస్ట్రీస్, బ్యాంకింగ్, లోన్ ప్రోసెసింగ్ తదితర రంగాల్లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీంతో విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు. శిక్షణా సమయంలో విద్యార్థులకు ఎటువంటి భృతి చెల్లించనవసరం లేదన్నారు. వివిధ బ్యాంకులు విద్యార్థులకు ఇంటర్న్ షిప్‌కు ముందుకు రావాలని కోరారు. ఈ ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సరస్ డ్వాక్రా ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నారని, ఈ ఎగ్జిబిషన్‌కు సుమారు 28 రాష్ట్రాల నుంచి స్వయం సహాయక సంఘాలు స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నాయన్నారు. ఎగ్జిబిషన్ వద్ద మొబైల్ ఎటీఎంలను ఏర్పాటు చేయాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# చతికిల పడిన టీడీపీ

**20 శాతం సభ్యత్వ నమోదు కాలేదు**
**రెచ్చిపోతే పచ్చపార్టీ అధికారంలోకి రాదు బాబయ్యా!**
**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఎంతగా మభ్యపెడుతున్నా సభ్యత్వ నమోదులో 20 శాతం కూడా చేరుకోలేక టీడీపీ చతికిల పడిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఎద్దేవా చేశారు. 70 లక్షల టార్గెట్ గా పెట్టుకొని నాలుగునెలలైనా, టీడీపీ నాయకులే బల్క్‌గా దొంగ సభ్యత్వాలు నమోదు చేస్తున్నా ఉపయోగం లేదని శనివారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ పార్టీ కార్యకర్తలే టీడీపీ లేదు, ఏమీ లేదంటున్నారు. అధికారంలోకి రాలేనన్న ఫ్రస్టేషనత్‌తో సొంత పార్టీ నేతలను కరిచేలా ఉన్నాడు చంద్రమని, నేను లేస్తే మనిషికాను, కేసులు పెట్టండి, లేకపోతే సహించమంటూ టీడీపీ నేతలపై చంద్రబాబు చిందులేస్తున్నారన్నారు. తానెప్పుడైనా పొత్తుల గురించి మాట్లాడలేదంటూ మళ్లీ బొల్లి కబుర్లే చంద్రబాబు చెబుతున్నారని, వన్‌సైడ్ లవ్ అంటూ విరహవేదనతో ఢిల్లీలో షేక్ హ్యాండ్ ఇవ్వగానే మిత్ర వింధలా మెలికలు తిరగలేదా బాబూ ? ఆయన ప్రశ్నించారు. మీది ఏ సైడ్ లవ్ అయినా 2024 మాత్రం వార్ వన్ సైడ్ అదీ వైఎస్ఆర్‌సీపీ సైడే అని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు రాబోయే ఏపీ అసెంబ్లీ ఎన్నికలపై క్లారిటీ రావడం లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ఆయన తన ఆయోమయాన్ని పంచుతున్నారన్నారు. అంతా సవ్యంగా జరిగితే జగన్ అధికారంలో ఉండేది ఇక 18 నెలలే అని, మంగళగిరి పార్టీ సమావేశంలో చంద్రబాబు అన్నారంటే మనం ఏమనుకోవాలని ? ఆయన ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమర్థ పాలకపక్షం మరింత ప్రజారంజకంగా పరిపాలించాలంటే ... మంచి బాధ్యత, వివేకం గత ప్రతిపక్షం కూడా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న జగన్ ప్రభుత్వం నిజంగా చలనశీలత, నిరంతర చైతన్యం ఉన్న పాలకపక్షమన్నారు. కానీ, 40 ఏళ్ల చరిత్ర ఉన్న టీడీపీ చంద్రబాబు నాయకత్వంలో నూరు సంవత్సరాల వయస్సులో ఉండే వృద్ధాప్యాన్ని సంపాదించిందన్నారు. చినబాబు లోకేష్ 2017లో తండ్రి మంత్రివర్గంలో చేరాక టీడీపీ పాలన, పార్టీ యంత్రాంగం పూర్తిగా భ్రష్టుపట్టాయని విమర్శించారు. బాధ్యతగల చురుకైన మిగతా 11లో

# డొంకాడలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రవిసుభాష్

**సమస్యలపై వినతి**



నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రవిసుభాష్ మండలంలోని డొంకాడ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామానికి శనివారం మధ్యాహ్నం వచ్చిన ఆయన సచివాలయంలో అమలవుతున్న సేవలను పరిశీలించి అక్కడున్న ప్రజలను సేవల పట్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ సమయంలో గ్రామస్తులు సర్పంచ్ చందన కొండలరావు, ఎంపీటీసీ వీసం నానాజీ (మండల పరిషత్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో పలు సమస్యలు వివరించారు. క్షుణ్ణంగా విన్న కలెక్టర్ పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ గ్రామానికి వచ్చిన కలెక్టర్ దృష్టికి మెరక గ్రామాల ప్రజలు పడుతున్న విద్యుత్ సమస్యను వివరించి రైల్వే అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని, ఆగిపోయిన 48 జలసిరి బోర్లు కొట్టించాలని, జగనన్న ఇండ్ల స్థలాలు మూడు కి.మీ దూరంలో ఇచ్చారని, ఆ స్థలాలు అనుకూలమైన చోట ఇవ్వాలని కోరారు. ప్రధానంగా సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్ లేరని తక్షణమే నియమించాలని నానాజీ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ ఆర్డీవో భవానీ శంకర్‌కు పరిష్కారానికి ఆదేశించారు. కలెక్టర్‌తో గ్రామానికి సంబంధించి పలు విషయాలు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వివరించారు. కలెక్టర్‌తో పాటు పర్యటించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో వివిధ గ్రామలనుంచి వచ్చిన పలువురు వినతిపత్రాలు అందజేశారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇవో ఆర్డీ వెంకటనారాయణ, ఎంఇవో డివిడి ప్రసాదులు ఉన్నారు.

# ప్రజల ఆదరాభిమానాలు మరువలేనివి

## ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

మాడుగుల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రజల ఆదరాభిమానాలు ఎనలేనివని, ప్రతి గడపలోను ప్రజలు ప్రభుత్వాన్ని ఆదరిస్తున్న తీరు, చిరునవ్వులతో పలుకుతున్న స్వాగతాలు ఉత్సాహాన్ని కలిగిస్తుందని, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం కె.కోటపాడు మండలం వెలమ పాలెం (కె.జె.పురం) గ్రామంలో ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్న ఆయనకు గ్రామంలోని తప్పిటగుళ్ల సంప్రదాయ నృత్యం ద్వారా ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి గడపకు ప్రభుత్వ అధికారులకు వెంటబెట్టుకుని పర్యటించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు





పొందుపరిచిన పుస్తకాలను అందజేస్తూ వారు పొందుతున్న పథకాలను వివరించారు. ప్రతీ ఇంటికి ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయి, డ్రేనేజీ వ్యవస్థను పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికి న్యాయం జరగదని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని దానిలో భాగంగానే రహదారులు మంచినీరు కాలువలు వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నామని దానిలో భాగంగానే రహదారులు మంచినీటి కాలువలు వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అద్యక్షులు రెడ్డి జగన్ మోహన్, ఎంపీడీఓ, శశిదేవి ఎమ్మార్వో రమేష్ బాబు స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వారంలోగా కేజీబీవిల్లో

# నియామకాలు పూర్తి

**డిఇవో లింగేశ్వరరెడ్డి**



నక్కపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో ఉన్న కేజీబీవి పాఠశాలల్లో అతిధి ఉపాధ్యాయులు నియామకాలు వారంలోగా పూర్తి చేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి చెప్పారు. మండలంలోని వేంపాడు వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా నియామక కమిటీ వచ్చిన దరఖాస్తులను పరిశీలించారని, ఆ పరిశీలన పూర్తయ్యిందని వారంలోగా నియామకాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాడు నేడు ద్వారా 6/6 పాఠశాలకు రెండో విడత పనులు ప్రారంభించారని, వీటిలో 19 జూనియర్ కళాశాలలు, 71 అంగన్వాడీ భవనాలు మంజూరయ్యా యన్నారు. 232 కోట్లు మంజూరే చేశామన్నారు. రాష్ట్ర విద్యాశాఖ నిబంధనల మేరకు ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ 219 పాఠశాలలను దగ్గరలో ఉన్న పాఠశాలల్లో విలీనం చేయడం జరిగిందని 47 పాఠశాలలను అక్కడున్న పరిస్థితులను బట్టి విలీనం చేయలేదని చెప్పారు. నాడు నేడు ద్వారా మొదటి విడత జరిగిన పనులను పరిశీలించిన మీదట అక్కడున్న సమస్యలు ఏమైనా ఉంటే (టీమన్ కమిటీ ద్వారా గుర్తించిన వాటిని మిగతా11లో

# హుకుంపేటలో భారీ వర్షం

**అరకు ప్రధాన రహదారి పెదగరువు- మాసాడబ్రిడ్జీ పైనుంచి ఉధృక్తతంగా ప్రవహించిన వరదనీరు**
**సుమారు నాలుగు గంటల పాటు స్తంభించిన రాకపోకలు**



పాడేరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

శనివారం హుకుంపేట మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో పంట పొలాలు, కాల్వలు, గెడ్డలు, వాగుల్లో నుంచి వర్షపు నీరు పొంగి ప్రవహిస్తూ ఉధృక్తంగా పారాయి. శనివారం మధ్యాహ్నం నుంచి 2గంటల వరకూ కురిసిన భారీ వర్షం సాయంత్రం వరకూ భారీ వర్షం కురుస్తునే ఉంది. దీంతో ఒక్క సారిగా గెడ్డలన్నీ వరదనీటితో ఉధృక్తంగా ప్రవహిస్తూ ఉండటంతో అటువైపుగా వెళ్లే గ్రామాలకు సుమారు నాలుగు గంటల పాటు ప్రజలు రాకపోకలతో పాటు వాహన రాకపోకలు స్థంభించుకుపోయాయి. పాడేరు- అరకులోయ వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో హుకుంపేట మండలం పెదగరువు-మాసాడ గ్రామాలకు రహదారి మధ్యలో ఉన్న బ్రిడ్జిపై నుంచి ఉధృక్తంగా వరదనీరు ప్రవహిస్తూ ప్రమాద స్థాయిలో ఉండటంతో అరకు మిగతా11లో





వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తనయుడు శివ నందేశ్, కుటుంబ సభ్యులతో కలిసి శనివారం వారణాసిలో పవిత్ర గంగానదిలో పుణ్య స్నానమాచరించి శ్రీకాశీవిశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

(ప్రభాతవార్త-భీమునిపట్నం)

## అడ్డురోడ్డు, తిమ్మాపురంలో

# భారీ అగ్నిప్రమాదం



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అడ్డురోడ్డులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. ఆసుపత్రిలో ఉన్న వైద్య పరికరాలతో పాటు మెడికల్ దుకాణంలో ఉన్న మందులు కాలి బూడిదయ్యాయి. నక్కపల్లి ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం రావడంతో సిబ్బంది మంటలను అదుపుచేశారు. రెవెన్యూ సిబ్బంది ఆస్తి విలువ అంచనా వేయాల్సి ఉందని ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రక్తవర్ణ అలంకరణలో గణపతి



చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 4వ రోజు హరిద్రచూర్ణ రక్తవర్ణ అలంకరణలో కార్యసిద్ధి గణపతి స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి నిర్వహించారు.

## చోడవరంలో మనం మన గ్రంథాలయం



చోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ వారి ఉత్తర్వుల ప్రకారం విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశానుసారం మనం మన గ్రంథాలయం కార్యక్రమంలో చోడవరం శాఖ గ్రంథాలయంలో స్వీపర్ లత చేత గ్రంథాలయంలో బూజులు దులిపించి రాక్స్ లో వున్న పుస్తకాలు సర్దించి గ్రంథాలయ ఆవరణలో వున్న చిన్న చిన్న మొక్కలు తీయించి గ్రంథాలయం ఆవరణ అంతా తుడిపించి బ్లీచింగ్ శుభ్రం చేయించడం జరిగిందని గ్రంథాలయ అధికారిణి జి.తిరుమల కుమారి తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజు



చోడవరం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

చోడవరం గణపతి ఉత్సవాల సందర్భంగా శనివారం కోఆపరేటివ్ కాలనీ ఇందిరా పార్కులో మాజీ ఎమ్మెల్యే కేయస్ఎన్ఎస్‌రాజు స్వామివారిని దర్శించు కున్నారు. కమిటీ వారు మాజీ ఎమ్మెల్యే రాజును సాదరంగా ఆహ్వానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. తామర చెరువు వీధి దుర్గా కాలనీలో స్వామివారిని మాజీ ఎమ్మెల్యే రాజు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బి.తాతయ్యలుబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాయుడు స్వామివారిని దర్శించుకుని భారీగా జరిగే అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ కాలనీ బాలగణపతి యువజన సభ్యులు ఇంటి ప్రకాష్, బొబ్బిలి ప్రసాద్, బొడ్డు కృష్ణ, వప్పు శ్రీనివాస్, ఎలకా మల్లిబాబు, పట్నాల సంతోష్, నూకరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పవన్ జన్మదినాన్ని 51కేక్‌లు కట్ చేసిన అభిమానులు



చోడవరం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం తురకలపూడి లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 51 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా జనసేన సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్‌ను ఆహ్వానించారు. ఆయన చేతుల మీదుగా 51 కేక్‌లు కట్ చేయించి జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సిరిపురపు రమేష్ మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలో తురకలపూడి గ్రామ పంచాయతీ జన సైనికుల కంచుకోట అని వీరి ఆనందాన్ని చూస్తుంటే మన అన్న పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని మనందరం ఆ దిశగా కష్టపడి అనుకున్నది సాధించాలన్నారు. గ్రామంలో వున్న రామాలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. దామునాపల్లిలో జనసైనికులు వీర మహిళలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. తదుపరి సభ్యత్వ కిట్లను జన సైనికులకు పంపిణీ చేశారు.

## చోడవరం కె.కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టిక ఆహార ఉత్సవాలు



చోడవరం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

చోడవరం కె.కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో ఘనంగా పౌష్టిక ఆహార ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్ కృష్ణవేణి మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నట్లయితే ఉట్టబోయే బిడ్డ ఆరోగ్య వంతంగా పుడుతుందని తెలిపారు. అలాగే బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వలన బిడ్డకు సమృద్ధిగా పాలు పుంటాయని అలాగే గర్భిణీ స్త్రీలు సమృద్ధ వేవలు తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు కళ్ళు బాగా కనబడతాయని తెలియజేశారు. గర్భిణీలకు బాలింతలకు పది రకాల పిండి వంటలు తయారు చేశారు. గర్భిణీలు బాలింతలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. తమకు ఏ అవసరమున్నా వెంటనే తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎం చప్పా హిమా, సచివాలయం రక్షక బటులుల మౌనిక, ఆశ కార్యకర్త ద్వారపురెడ్డి అరుణ శ్రీనివాస్ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## పేట గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

### పలు సమస్యలపై ఆరా



పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాకలెక్టర్ రవిసుభాష్ శనివారం పాయకరావుపేట మండలం ఈదటం, కుమారపురం మంగవరం గ్రామాలలో పర్యటించి ఆయాప్రాంతాల ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు.మంగవరం ఈదటం గ్రామంలో ఆ గ్రామకార్యదర్శి సమీర విదులు సక్రమంగా నిర్వహించడం లేదని ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదన్న విషయం పట్ల కలెక్టర్ రవిసుభాష్ దృష్టికి సమస్య తెలియజేసారు.దీంతో గ్రామసర్పంచ్ రమణ, ఎంపీటీసి జిమ్మ అలాగే పలువురు గ్రామస్తుల ద్వారా కార్యదర్శి సమీరపై వచ్చిన అభియోగాలు పట్ల అడిగితెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన సమస్యపై ఉమ్మడి జిల్లా వ్యవసాయశాఖ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చిక్కాల రామారావు కలెక్టర్‌కు వివరించారు. గృహనిర్మాణ కట్టడాల పట్ల స్పందన లేదని స్థలాలు ఖాళీగానే ఉన్నాయని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సమస్యను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మండలంలోని కుమారపురం ఆ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను కలెక్టర్ రవిసుభాష్ పరిశీలించి త్వరితగతిన కట్టడాలు పూర్తిచేయాలని ఆదేశాలజారీచేశారు. మంగవరం సందర్శించిన కలెక్టర్‌కు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యకేంద్రం సౌకర్యాలసమస్యలను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఆర్డీఓ భవానీశంకర్, హౌసింగ్ ఏఈ శామ్యూల్, తహశీల్దార్ జయప్రకాష్,వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, వంగలపూడి రాము, బాబ్జి తదితరులు ఉన్నారు.

## మంచినీరు పైప్ లైనుకు శంకుస్థాపన



గాజువాక, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు మింది స్కూలిన భవనం ఏరియా దగ్గర మంచినీరు పైపు లైనుకు శనివారం శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 17లక్షల రూపాయలతో ఈ పైపు లైనును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గుడివాడ అనూష లతీష్, వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్, నాయకులు సంధాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉత్తరాంధ్ర క్రికెట్ పోటీల ముగింపు



గాజువాక, సెప్టెంబర్3, ప్రభాతవార్త

గాజువాక ఆదర్శగ్రౌండ్స్‌లో ఉత్తరాంధ్ర క్రికెట్ పోటీల ముగింపు సభ ఎఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, జనసేన రాష్ట్ర నాయకులు తిప్పల రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ గత నెల రోజులుగా 98టీంలు మధ్య హోరాహోరీగా జరిగిన క్రికెట్ పోటీలలో మొదటి స్దానం విశాఖ జిల్లా పెందుర్తి టీం గెలుపొందారని రెండు మూడు స్దానాల్లో విజయనగరం, ఉడాకాలనీ టీంలు గెలిచాయని అన్నారు. మొదటి స్దానం వారికి లక్ష రుపాయలు నగదు, ట్రోఫీ, రెండవ స్దానం వారికి 50వేల రుపాయల నగదు, ట్రోఫీ, మూడవ స్దానం వారికి 20వేల రుపాయల నగదు అందజేసి అభినందించారని అన్నారు. రెండవ బహుమతికి ఇచ్చిన 50వేల రుపాయలను కెఎన్ఆర్ సహాయం చేసారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకర్‌రావు, డాన్స్ మాష్టార్ వెంకట్, ఆర్మీ గోవింద్, ఏఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు సంజీవని, అమ్మ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, హనీ గ్రూప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించిన కార్పొరేటర్ బొండా జగన్



గాజువాక, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

కణితి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో శిశు ఆధార్ నమోదు కేంద్రాన్ని శనివారం 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ శనివారం ఆధార్ నమోదు కేంద్రం నిర్వహణ జరుగుతుందని స్దానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచింఆచరు. కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీబీఎల్‌లో దర్శనమిస్తున్న 12 అడుగుల వినాయకుడు



గాజువాక, సెప్టెంబర్3, ప్రభాతవార్త

షీలానగర్ ఎస్టీబీఎల్ సినీ వరల్డ్‌లో 12అడుగుల వినాయకుడును ఏర్పాటు చేశారు. ఎంతో సుందరంగా ఉన్న ఈ గణనాధుడుని చూసేందుకు పరిసర ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున తరలివ స్తున్నారు. వినాయక చవితి నుండి 11రోజుల పాటూ ఈ వినాయకుడు ప్రత్యేక పూజలందు కొనున్నాడని నిర్వాహకులు మహేష్ తెలిపారు. ఆఖరి రోజున అన్నసమారాధన, మందుగుండు, పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపుగా అనుపు మహోత్సవం జరుగుతుందని చెప్పారు.

## షీలానగర్ వద్ద కారు దగ్ధం



గాజువాక, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వద్ద పార్కు చేసి ఉన్న కారు శనివారం అగ్నికి ఆహుతైంది. కారులోంచి మంటలు రావడంతో స్దానికులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితై షార్టు సర్క్యూట్ అయిందా లేదా ఎవరైనా గుర్తు తెలియని అగంతుకులు నిప్పు పెట్టారా అనేది తెలియాల్సి ఉంది.

## ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాలు



గాజువాక, సెప్టెంబర్3, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్దానిక కాశీపాలెం, కణితి, ఎన్టీఆర్ నగర్, పాత వడ్లపూడి ప్రాంతాల్లో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని ప్రారంభించారు. భక్తులకి ఆయనే ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో మింది గోవింద్, కర్రి కృష్ణ, ఎస్.వెంకటరమణ, వెంకటరావు, అవిరెడ్డి సూర్యనారాయణ, ఏ.పోలారావ్, పెంటారావు, కె.చంటి, వెంకట్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో కుంకుమ పూజలు



గాజువాక, సెప్టెంబర్3, ప్రభావతార్త

జీవీఎంసీ 67వ వార్డు గాజువాక హైస్కూల్ రోడ్డులోని కృష్ణానగర్‌లో దివాకర్, ఆదిలక్ష్మి దంపతులు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శనివారం సామూహిక కుంకుమ పూజలు, సరస్వతి పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ ప్రతీ ఏటా ఇక్కడ వినాయకునిని ఏర్పాటు చేసి ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తా_మని అన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసి బాణసంచా, పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అనుపు మహోత్సవం చేస్తామని చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి మండపం వద్ద అన్నసమారాధన, సాయింత్రం అనుపుమహోత్సవం నిర్వహిస్తామని పరిసర ప్రాంత భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అధికారుల తీరుపై ఎంపిటిసి సభ్యుల అలక

### కొద్దిమంది సభ్యులతోనే సర్వసభ్య సమావేశం



పరవాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

తమకు విధులు లేవు, హక్కులు లేవు అంటూ తమకు ఎందుకు ఈ పదవి అంటూ మండలంలో కొందరు ఎంపిటిసి సభ్యులు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంకు హాజరుకాలేదు. దీంతో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అద్యక్షతన కేవలం ఎంపిపితో కలిపి ఆరుగురు ఎంపిటిసి సభ్యులతోనే సమావేశాన్ని నిర్వహించారు. ఇదే సమావేశంలో పాల్గొన్న పెదముషిడివాడ ఎంపిటిసి సభ్యులు ఒమ్మి వెంకటరావు సభను కోరం లేకుండా ఎలా నిర్వహిస్తారంటు ఎండిఓ హేమసుందరరావును ప్రశ్నించారు. దీంతో ఎండిఓ హేమసుందరరావు మాట్లాడుతూ సభలో మీతో కలిసి ఆరుగురు ఎంపిటిసి సభ్యులు హాజరు అయ్యినందున ఎంపిపి వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ సమావేశంను నిర్వహిస్తున్నారని అన్నారు. సమావేశం నిర్వాహణకు కోఆప్షన్ సభ్యుడు ఎలా సంఖ్యకు ఆధారం అవుతారని సభలో ప్రస్తావన రావడంతో ఎంపిడిఓ హేమసుందరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం రూల్ 13, 14 ప్రకారం సమావేశం నిర్వాహణకు మండలపరిషత్ కోఆప్షన్ సభ్యుల హాజరు లెక్కలోకి తీసుకుంటారని ఈ సమావేశం నిర్వాహణకు కోరం సరిపోయిందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల తీర్మాణాలకు మాత్రం తగినంత మంది ఎంపిటిసిలు హాజరు కానందున సమావేశంలో ఎటువంటి తీర్మాణాలు చేయడం లేదని సభలో సభ్యులకు తెలియజేసారు. సమావేశంలో ప్రధాన అంశంగా మండలంలో ఓటరు కార్డులకు ఆధార్ కార్డుల అనుసంధానం సరిగా జరగడం లేదని వీటిపై ప్రజా ప్రతినిధులు దృష్టిసారించి నెల 15వ తేదీలోపుగా ఓటరు కార్డుకు ఆధార్ కార్డును అనుసంధానం చేసుకునే విధంగా చూడాలని తహశీల్దార్ ప్రకాశరావు సభ్యులను కోరారు. తరువాత జరిగిన చర్చల్లో జనగన్న కాలనీల్లో మౌళిక సదుపాయాల్లో భాగంగా విద్యుత్ స్ధంబాలు, లైన్లు వేయకపోవడంతో ఇళ్ల నిర్మించుకున్న లబ్దిదారులు చీకట్లో ఉంటున్నారని వెంటనే జగన్న ఇళ్ల కాలనీలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ఎపిఇపిడిసియల్ ఎఇ శేషసాయిని కోరగా మండలంలో మొదటి విడతగా గొర్లివానిపాలెం కాలనీలో విద్యుత్ లైన్లు పనులు అవుతున్నాయని అవి పూర్తి అయినవెంటనే పరవాడ, వెన్నలపాలెం జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో లైన్లు వేస్తామని అన్నారు. తాణాం గ్రామంలో గత సంవత్సరన్నార కాలంగా రామాలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్సఫర్మర్‌ను మార్పు చేయమని తామ లేఖ రాసిన వారు పట్టించుకోవడం లేదని తాణాం సర్పంచ్ కన్నూరు దేవి సమావేశంలో అన్నారు. తాణాం గ్రామం విస్తరిస్తున్నందున కొత్తగా వీధిదీపాలు ఏర్పాటుకు విద్యుత్ లైన్లు వేయాలని కోరామని అ పనులు ఇప్పటికి పూర్తి కాలేదని అన్నారు. వెంటనే పనులు అయ్యేవిధంగా చూడాలని అన్నారు. సమావేశంలో ఎంపిటిసి సభ్యులు పైల శ్రీనువాసరావు, బంగారాజు, వరలక్ష్మి, ఒమ్మి వెంకటరావు, కోప్షన్ సభ్యుడు అప్పన్న, ఎండిఓ హేమసుందరరావు, తహశీల్దార్ ప్రకాశరావు, ఎంఇఓ సునీత,ఇఓఆర్‌డి పద్మజ, ఐసిడియస్ సిడిపిఓ లలితకుమారి, సర్పంచ్‌లు సిరపురపు అప్పలనాయుడు, బొద్దపు శ్రీనువాసరావు, కన్నూరు దేవి, మెటూరి సన్యాసినాయుడు, లక్ష్మి, కల్పన, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చింతవానిపాలెంలో 'అక్షర భారత్-అక్షర వెలుగు'



కొయ్యూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గ్రామాలు శతశాతం అక్షరాస్యతను సాధించడం ద్వారా ఆ గ్రామాలు అభివృద్ధివైపు పయనిస్తాయని కొయ్యూరు ఎంపిటిసి కూనిశెట్టి మల్లిఖార్జున్ అన్నారు. శనివారం మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిపాలెంలో 'అక్షరభారత్-అక్షరవెలుగు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలోని నిరాక్షరాసులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోజనులు, నిరాక్షరాసులు ప్రతరోజూ ఏఓ ఒక అనుకూలమైన సమయంలో ఓ గంటసమయం అక్షరాభ్యాసానికి వెచ్చించాలని సూచించారు. దీరివలన సునాయాసంగా అక్షరాస్యతను సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో వార్డుమెంబర్ ఎం.పొట్టయ్య, అక్షరభారత్-అక్షరవెలుగు' ప్రాజెక్టు విలేజ్‌కోఆర్డినేటర్ వాసానిర్మలకుమారి, పలువురు గ్రామపెద్దలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెవిటి మిషన్ పంపిణీ చేసిన జనసైనికులు



అగనంపూడి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గత 15 సంవత్సరాలుగా 2 చెవులు పనిచేయని వృద్దురాలుకు వైద్య సహాయం అందించి చెవిటి మిషన్ ఏర్పాటు చేసిన జనసైనికులను పలువురు అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గాజువాక నియోజకవర్గం కొత్తురు జనసేన నాయకులు నీలం రమేష్ బాబు,సీతిన నాగరాజు,దామోతు శేషులు ఆద్వర్యంలో 2చెవులు పనిచేయని శీతిన పార్వ తమ్మకు చెవులకు ట్రీట్‌మెంటు చేయించి చెవులు వినిపించె విధంగా చెవిటి మిషన్ అందించారు.ఈకార్యక్రమంలో జివియంసి 85వవార్డు జనసేన ఇన్‌చార్జి గవర సోమశేఖర్ తో పాటు పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో కొళాయిల ఏర్పాటు

### సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు



పరవాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గ్రామంలో ఇంటింటికి కొళాయిల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి 1.96 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు తెలిపారు. శనివారం సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మితో పాటు స్థానిక బిసి కాలనీలో జలజీవన్ మిషన్ ఆద్వర్యంలో ఏర్పాటుచేయబోయె కొళాయి కనక్షన్‌లకు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలోఎండిఓ హేమసుందరరావు, వైసిపి సిఇసి సభ్యులు ఎంపిటిసి2 పైల శ్రీనువాసరావు,ఆర్‌డబ్ల్యుయస్ జెఇ షణ్ముఖ,పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, ఉపసర్పంచ్ బండారు రామారావు, కాలనీ నాయకులు పైల (టివి) అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లులో మనం.. మన గ్రంథాలయం



నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఉత్తర్వుల మేరకు ప్రతినెలలో వచ్చే తొలిశని వారమనం,, మనగ్రంధాలయం పరిస రాల శుభ్రపరచడం వంటి కార్యక్రమం గ్రంధాల యాధికారికెజనార్ధన్ ఆధ్వర్యంలో చేపట్టారు. నక్కపల్లి మండలంలోని చినదొడ్డిగల్లు శాఖాగ్రం ధాలయంలశనివారం పుస్తకాలర్యాకులు ఫ్యాన్లు కిటికీలు బీరువాలు శుభ్రపరచడం అలాగేగ్రంధాలయం ఆవరణలో చుట్టూఉన్న పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టారుఈకార్యక్రమంలో గ్రంధాలయఅభివృద్ధికమిటీచైర్మన్ ఎ.అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ,పాఠకులు యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్ పరిశీలన



నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం దోసలపాడు గ్రామనందు ఎస్‌డ్లపిసి షెడ్‌ను ఎంపీడీఓ దెందుకూరి సీతారామరాజు, ఇఓపిఆర్‌ఆర్‌డి వెంకటనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పాడేరు జిల్లా కేంద్రంలో వెలసిన పోస్టర్లు



పాడేరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా గిరిజనయువత భవిత అనే పోస్టర్‌ను అల్లూరి గిరిజనస్ఫూర్తి సంఘం సభ్యుల పేరిట శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న పలు ముఖ్యకూడల్లో వెలిసాయి.గిరిజనయువతి భవిత పేరిట వెలసిన పోస్టర్‌లో పోలీసులు వారు కల్పించినుచిత శిక్షణను వినియోగించుకొని ఉద్యోగం పొందినగిరిజన యువత,,మావోయిస్టుల కల్లబొల్లుమాటలు విని మావోయిస్టు పార్టీలో చేరిన గిరిజన యువత అంటూ మావోయిస్టుల చేతిలో హతమైన గిరిజనులు,పోలీసులు వారి ఫోటోలతో పోస్టర్‌ను పలు ప్రాంతాల్లో అంటించారు.యువతీ యువకుల్లారా మీరు మావోయిస్టు బూటకపు మాటలునమ్మి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు..పోలీసులు వారు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను వినియోగించుకుని మీరు అభివృద్ది చెంది మీ గ్రామాల్ని కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని మీ గిరిజన సహోదరులుగా కోరుతున్నామంటూ అల్లూరి గిరిజన స్ఫూర్తి సంఘ సభ్యులు అంటూ పోస్టర్‌ను వివిద ప్రాంతాల్లో అంటించారు.

## హుకుంపేట గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





పాడేరు,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం హుకుంపేట మండల శాఖ ఎన్నికలు హుకుంపేట ఆశ్రమ పాఠశాలలో శనివారం గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు,ప్రధానకార్యదర్శి కె.నీలకంఠం ఆధ్వర్యంలో జరిగాయి.ఈఎన్నికలకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ హాజరయ్యారు.హుకుంపేట మండల శాఖ అధ్యక్షులుగా సాగరరాజశేఖర్,ప్రధానకార్యదర్శిగా ముదిలి కోటిబాబు,గౌరవ అధ్యక్షులుగా వంతినభ బాలాజీ,ఉపాధ్యక్షులుగా సోమెల కాశీ,కించేయి రాంబాబు,పాంగి సుమలత,సంయుక్త కార్యదర్శులుగా కిముడు రత్నకుమారి,గెమ్మెలి ప్రతిభా నాయుడు,పి.శేషాద్రి,గంజాయి శ్రీను,కోశాధికారిగా సోమెలి మత్స్యలింగం,మహిళా ప్రతినిధులుగా వి.విజయలక్ష్మి,కె.భవానీ,సభ్యులుగా కె.దొన్ను,కె.సూర్యకాంతం,ఎం.కోటిబాబు,సలహదారులుగా హెచ్‌ఎంలు ఎస్.నాగభూషణంనాయుడు,జి.పండునాయుడు,కుడుముల వెంకటరమణ ఎన్నికయ్యారు.

## ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల వేధింపుపై భీమిలి స్టేషన్‌లో ఫిర్యాదు





భీమునిపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

భీమిలి మండలం తాళ్లవలస జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు విద్యార్ధినులను వేధింపులకై భీమిలీ పోలీస్ స్టేషన్తో కేసు నమోదు జరిగింది. విద్యార్థినులు ప్రధానోపాధ్యాయులు తమని వేధిస్తున్నారని తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లిదండ్రులు శివు సంక్షేమ శాఖకు చెప్పడంతో అధికారులు భీమిలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయానికి సంబంధించి బాలికలు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యార్థులు, తల్లిదండ్రులు భీమిలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సత్యనారాయణ రెడ్డిని వేధించిన విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. బాధితుని తల్లిదండ్రులు తన కుమారుడిని మత్తు మందులు స్నేహితులు ఇచ్చేదాకా బలవంతం చేశారని వారు మాదక ద్రవ్యాలు వాడుతున్నారని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. సాంకేతికలో ఐటిలు చదువుతున్న సత్యనారాయణ రెడ్డిని వేధించిన అనిష్, రోహిత్ కార్తీ_క్ మనోహర్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థి సత్యనారాయణ రెడ్డిని స్థానిక ఎన్ఆర్ఓలో చికిత్స పొందుతున్నాడు.

## ఇక ప్రతిరోజూ సచివాలయ స్థాయిలో 'స్పందన'

### పగటిపూట వీధిదీపాలు వెలిగితే చర్యలు - డిఎల్‌పిఓ కుమార్



కొయ్యూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఇక ప్రతిరోజూ గ్రామసచివాలయస్థాయిలో స్పందన నిర్వహించి, ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించాలని పాడేరు డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని మూలపేటపం చాయితీలోని చెత్తనుండి సంపద తయారీకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ కేంద్రాన్ని వినియోగంలోనికి తేవాలని ఇఓఆర్డీ పైడంనాయుడు, అలాగే పంచాయితీ కార్యదర్శిలను ఆయన ఆదేశించారు. ఈ సంధర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతిరోజూ స్పందన కార్యక్రమం నిర్వహించడం వలన గ్రామాల్లోని సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సచివాలయసిబ్బంది ఉదయంపూట క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని, మధ్యాహ్నం నుండి సచివాలయాల్లో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పంచాయితీల్లోని శివారుగ్రామాలను సైతం విధిగా పర్యటించి ఆ గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. పగటిపూట గ్రామాల్లో వీధిదీపాలు వెలిగితే సంభంధిత కార్యదర్శులపై చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. తాగునీరు సరఫరా సక్రమంగా చేపడితే గ్రామాల్లో వ్యాధులు ప్రబలటం తగ్గుముఖం పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా 15వ ఆర్థికసంఘనిధులు, సర్పంచ్‌ల గౌరవవేతనాలు విడుదలకు చర్యలు తీసుకోవాలని మూలపేట, దౌనూరు పంచాయితీల సర్పంచులు వెంకటలక్ష్మి, భవాని కోరారు. కార్యక్రమంలో పలువురు పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షెడ్యూల్డు ఏరియాలో ఉద్యోగాలు ఆదివాసీలకే..

### లేదంటే యుద్ధమే- ఆదివాసీ జెఏసి నేతల హెచ్చరిక



కొయ్యూరు, సెప్టెంబర్3, ప్రభాతవార్త

షెడ్యూల్డ్‌ప్రాంతంలోని ఆదివాసీల ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలని లేదంటూ యుద్ధం తప్పదని ఆదివాసీజెఏసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్ట డంరాజుబాబు, జిల్లా కన్వీనర్ రామారావుదొర, సలహాదారు సొనాయిగంగరాజు ఒకప్రకటనలో హెచ్చరించారు. ప్రపంచ ఆదివాసీదినోత్సవానికి పాడేరు విచ్చేసిన డిప్యూటిసిఎం, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడికరాజన్నదొర మాట్లాడుతూ జిఓనెం.3పై రివ్యూపిటిషన్ వేసామని, షెడ్యూలుప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసీలకే అని ప్రకటించారని కాని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఉద్యోగాలు నిమిత్తం కలెక్టర్ నోటిఫికేషన్ కూడా జారీచేసారు. మొత్తం ఉద్యోగాలన్నీ గిరిజనేతరులకే ఇవ్వడానికి జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఓ ప్రణాళిక సిద్ధంచేశారని వారు ఆరోపించారు. ఎపిరెసిడెన్షియల్ స్కూళ్లలో, కళాశాలల్లో గెస్టటీచర్సుతో పాటు మిగతా శాఖల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలన్ని గిరిజనేతరులతో నింపేసారన్నారు. ఇంకా మిగిలిన ఉద్యోగాలు కూడా నాన్‌ట్రైబల్స్‌తో నింపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఒకవైపు ప్రభుత్వం సుప్రీంకోర్టులో జీఓనెం.3పై రివ్యూపిటిషన్ వేసామని చెబుతుండగా మరోవైపు జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఓలు మొత్తం ఉద్యోగాలన్నీ గిరిజనేతరులతో నింపేస్తున్నారన్నారు. ఏజన్సీప్రాంతంలో పనిచేస్తున్న ఆదివాసీ ఉపాధ్యాయులను అనవసర ఒత్తిళ్లకు గురిచేసి, అటుపై వారు సక్రమంగా విద్యచెప్పడంలేదన్న వాదనను తీసుకువచ్చి ఆ ఉద్యోగాలు గిరిజనేతరులతో నింపే ప్రయ త్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఆదివాసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఏకలవ్య స్కూళ్లలో టీచర్సుకై ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి జిఓనెం.3 ప్రాతిపదికన కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే మన్యాన్ని రణరంగంగా మార్చుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జెఏసిజిల్లా కోకన్వీనర్ జువ్వాది సూర్యనారాయణ, గిరిజన విద్యార్థి సంఘనాయకులు బూడిద మాధవరావు, కిరిసాని కిషోర్ పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫెసిలిటీని ప్రారంభించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

కోటక్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులందరికీ ఎస్ఐపీ ఎస్ టిపి, ఎస్ డబ్ల్యూ పి కోసం స్మార్ట్ ఫెసిలిటీని ప్రారంభించింది. ఈ ఫీచర్ సంప్రదాయ ఎస్ ఐపీ, ఎస్ టిపి, ఎస్ డబూల్యపి ఫెసిలిటీని ఒక అడుగు ముందుకు తీసుకువెళుతుందని కోటక్ మహేంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ గ్రూప్ ప్రెసిడెంట్ నీలేష్‌షా చెప్పారు. ఇక్కడ ఇన్వెస్టర్ల ఇన్‌స్టాల్‌మెంట్ (ఎస్ ఐపీ, ఎస్ టిపి, అయితే) లేదా విత్‌డ్రా మార్కెట్ వాల్యుయేషన్ ఆధారంగా మారుతుందన్నారు. ఈ కొత్త సదుపాయం అన్ని ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకాలు, ఈక్విటీ ఇండెక్స్ ఫండ్లు కోటక్ ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్‌లకు అందుబాటులో ఉందన్నారు. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం పెట్టుబడి పెట్టడానికి ఈక్విటీ వాల్యుయేషన్ ఆధారిత పెట్టుబడి విధానం కోసం చూస్తున్న పెట్టుబడిదారులకు కోటక్ మ్యూచువల్ ఫండ్ తాజా స్మార్ట్ ఫెసిలిటీ సహాయపడుతుందని చెప్పారు.

## బాలాజీనగర్‌లో మహాఅన్నదాన కార్యక్రమం

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



గణేష్ ఉత్సవాల్లో భాగంగా శనివారం 21వ వార్డు పరిధిలో బాలాజీనగర్‌లో మహాఅన్నదానం కార్యక్రమం కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని ముందుగా గణేష్ మండపాన్ని సందర్శించి స్వామివారి పూజ నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు కాసేపు వడ్డించారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రవికుమార్, మంగరాజు, వాసుపల్లి సంతోష్, శ్రీధర్, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్ ప్రకటనలపై అభ్యంతరాలు తెలిపిన నాగజగదీష్



అనకాపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు యనమలను రాష్ట్రం నుంచి బహిష్కరించాలని మంత్రి అమర్నాథ్ ప్రకటనలు చేయడం సిగ్గుమాలిన చర్య అని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రరావు అమర్నాథ్‌పై విరుచుకుపడ్డారు. విధ్వంశాల సృష్టికర్త అభివృద్ధి నిరోధకుడు అయిన జగన్మోహన్‌రెడ్డి మెప్పుకోసం అమర్నాథ్ మాట్లాడితే ఊరుకునేది లేదని నాగజగదీష్ హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని దమ్ము ధైర్యం ఉంటే తక్షణమే విడుదల చేసి ప్రజల ముందుకు రావాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా ఏర్పడి ఆరు మాసాలు కావస్తున్న ఒక్క అభివృద్ధి కార్యక్రమం గానీ రహదారులు గుంతలు కప్పడం గాని కొత్త రోడ్లు వేయడం గాని వేసిన రోడ్డుకే మరలా శంకుస్థాపన చేయడం మీకు మీరే సాటి మూడు సంవత్సరాల్లో ప్రజలపై పన్నుల భారం వేయడం తప్ప వికేంద్రీకరణ పేరుతో జగన్నాటకం ఆడడం తప్ప చేసేది ఏమి లేక ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేయడం పరిపాటి అయిందని సామాన్యులపై ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం మూడుసార్లు ఆర్టీసీ చార్జీలు పెంచడం పె ట్రోల్ డీజిల్ ధరలు పెంచడం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వీటిని ఆరికట్టలేని అసమర్ధులు మీరా ఈ రాష్ట్రానికి పాలకలని నాగజగదీష్ మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలు జీవన ప్రమాణాలు పెరగలేదని సంక్షేమ పథకాలు ఇస్తూ పన్నుల జీవన ప్రమాణాలు పెరగలేదని సంక్షేమ పథకాలు ఇస్తూ పన్నుల రూపంలో ప్రజలను నడ్డి విరుస్తున్నారని ముఖ్యమంత్రి చిన్నాన్న వివేకానందరెడ్డి హత్యపై నోరు మెదపక దోషులను రక్షించడానికి ప్రయత్నాలు చేయడం అమ్మకు చెల్లికి చిన్నన్న కుటుంబానికి న్యాయం చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కాదా అని నాగజగదీష్ ప్రశ్నించారు. అధికారం చేపట్టిన తర్వాత పోలవరం, అమరావతి రాజధాని నిర్మణం సాగునీటి ప్రాజెక్టులు సర్వనాశనం చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న చక్కెర కర్మాగారంలను నాశనంచేసిన ఘనత మీదేనని మీ నియోజకవర్గంలో ఉన్న తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని పునాదులతో సహా అమ్మకానికి పెట్టిన ఘనత మీకే దక్కుతుందన్నారు. స్వర్గీయ వివి రమణ స్థాపించిన కర్మాగారం నట్టేట ముంచి దోచుకోవడానికి ప్రయత్నం చేయడం ముమ్మాటికి నిజమనని ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు నిదర్శనమని నాగ జగదీష్ అన్నారు. ఈ రాష్ట్రం నుంచి వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్మోహన్‌రెడ్డిని అమర్నాధ్‌నే బహిష్కరించవలసి వుంటుందని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని పరిపాలనై దృషి పెట్టి ప్రజలకు మేలు చేయడానికి ప్రయత్నించాలని లేకపోతే ప్రజలు మీకు గోరి కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

## ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఏర్పాట్లుపై మేయర్, జీవీయంసీ కమిషనర్ సీరియస్

ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఎక్కడికక్కడే ఏర్పాటు చేయడంపై మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవియంసీ కమిషనర్ లక్ష్మీశా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం స్థానిక 13వ వార్డు జెఎన్ఎన్‌యుఆర్ఎం నగర్, పైనాపిల్‌కాలనీ, సీఐడీ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణతో కలిసి పర్యటించారు. ఆ సమయంలో వివిధ ప్రాంతాల్లో ఇంకా ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలు ప్రదర్శించి ఉండడాన్ని చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పినా వినరా,,, మీలో మార్పు రాదా... ప్లాస్టిక్ వల్ల అనర్థాలోస్తున్నాయని చెబుతున్న పట్టించుకోరా అంటూ మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని రాష్ట్రంలో బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే బాధ్యులపై చర్యలు చేపట్టాలని, ఫ్లెక్సీలు వ్యాపారులకూ నోటీసులివ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వార్డులో జరుగుతున్న ఆక్రమణల్ని గుర్తించి వెంటనే వాటిపై చర్యలు తీసుకొని ఆక్రమణల్ని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు గ్రీన్ తెరలు ఏర్పాటు చేయాలని, బిల్డింగ్ ప్లాన్ ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాపించకుండా యాంటీ లార్వా ఆపరేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని, సచివాలయం కార్యదర్శులు, వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు ఎప్పుడు పొడిగా ఉంచుకోవాలని మంచి నీరు నిల్వ ఉంచరాదని దోమతెరలు ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి శాస్త్రీ, జోనల్ కమిషనర్ రాము, ఇఇ మత్స్యరాజు, డీఈ వంశీ, ఏఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, ఏసీపీ శాస్త్రీ, వైకాపా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఆధార్ సేవలు




ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ కాలనీ ఉన్న వైయస్సార్ పార్కు కార్యాలయంలో శనివారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వింఏఆర్డీఏ చైర్పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరై ఆధార్ సేవలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధార్ కార్డు మార్పులు, చేర్పుల కోసం వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారి కోసం తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్ సునీతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేంద్రంలో నూతన ఆధార్ కార్డులు, ఆధార్ కార్డులో చిరునామా, ఫోన్ నెంబర్లు, బయోమెట్రిక్ మార్పులు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భావకవిత్వ విమర్శ వాఙ్మయ విచారం అనే గ్రంథం ఆవిష్కరణ

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



1960లో అప్పటి స్వాతంత్ర్య సమయోధుడు తెన్నేటి విశ్వనాధంతో స్థాపించబడ్డ విశాఖ సారస్వత వేదిక సారథ్యంలో మరో ఆణిముత్యం వంటి గ్రంథం ఆవిష్కృతించబడింది. విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించబడిన కార్యక్రమానికి నగరంలో ఉన్న కవులు, రచయితలు, విమర్శకులు విచ్చేశారు. గ్రంధకర్త డాక్టర్ కందాళ సీతారామచంద్రమూర్తి రచించిన భావకవిత్వ విమర్శ వాఙ్మయ విచారం అనే గ్రంథ సమాజానికి ఎంతో హితవైందని ఆహ్వానితులు కొనియాడారు. గ్రంధకర్త మాట్లాడుతూ గ్రంధకర్త డాక్టర్ కందాళ సీతారామచంద్రమూర్తి రచించిన వేల పుస్తకాలు ఉచితంగా పౌరగ్రంధాలయానికి అప్పగించడం జరిగిందని అన్నారు. ఆయన ఆర్యోగ్యం సహకరించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గ్రంధకర్త శిష్యుడు మాట్లాడుతూ అంతటి మహనీయుని వద్ద శిష్యరికం చేయడం తన పూర్వజన్మ సుకృతం భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డా.దామెర వెంకట సూర్యారావు, వెలమల సిమ్మన్న, డా.మరడాన సుబ్బారావు, చదలవాడ శ్రీవత్స బాలగురునాధన్, రెంటాల శ్రీవెంకటేశ్వరరావు, మంగు శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో గీతం విద్యార్థుల హవా

### జేపి మోర్గాన్‌కు భారీ వేతనంతో విద్యార్థుల ఎంపిక



రుషికొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ బహుళజాతి, దేశీయ ఐటి కంపెనీలు నిర్వహిస్తున్న ప్రాంగణ నియామకాలలో గీతం విద్యార్థుల హవా కొనసాగుతోంది. ఐటీవేల ప్రముఖ ఇ-కామర్స్ అమెజాన్ కంపెనీ 26 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు అత్యధిక వేతనంతో ఉద్యోగాలు ప్రకటించగా మరో అమెరికన్ కంపెనీ శనివారం నలుగురు విద్యార్థులకు భారీ వేతనాలు ఆఫర్ చేసింది. అమెరికాలోని న్యూయార్క్ కు చెందిన పురాతన ఆర్థిక సంస్థ జేపి మోర్గాన్ గీతంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో నలుగురు విద్యార్థులను రూ. 17.75 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజర్ మార్యూన్ ఎంపికైన వెల్లడించారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ సమయం ఇంటర్వ్యూలు, నిపుణులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ఈ విజయానికి కారణం అని తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులను గీతం కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ శిరీష, కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ సైనల్ అభినందించారు.

## 102 అడుగుల వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న మంత్రి అమర్నాధ్

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక దొండపర్తిలో ఏర్పాటుచేసిన 102 అడుగుల భారీ విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు హైదరాబాద్‌లోని ఖైరతాబాదులో అతి భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసే వారిని రాష్ట్ర విభజన తర్వాత ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి కమిటీ సభ్యులను మంత్రి అమర్నాధ్ అభినందించారు. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి వినాయకుని ఆశీస్సులు తీసుకోవాలని ఆయన కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు తీసుకుంటున్న చర్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సర్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక సీతమ్మధారలో వైఎస్ఆర్‌సిపి ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి కెకెరాజు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని మంత్రి అమర్నాధ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపతికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె కె రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డులో నలభై తొమ్మిది లక్షల తొబ్బయివేలు రూపాలయులు వ్యయంతో వార్డులో భూగర్భ మురుగునీటి పైప్ లైన్ పనులు నిర్మాణం కొరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు



కార్పొరేటర్ అల్లు శంకరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఈఈ శ్రీనివాస్, వార్డు మేధవులు గ్రామ పెద్దలు బాపునాయుడు, పరదేశి నాయుడు, లాలం జానకీరామ్, సిరికి నాయుడు, రాయుడు, లాయర్ సత్యానారాయణ, ఎస్ చంద్రశేఖర్, ఢిల్లీ రావు, అయినింటి రవికుమార్, చక్రదర్ బర్ల అప్లనాయుడు, కిన్నిరా ఆనంద, సింహాద్రి, పొందురు, లాయర్ వెంకటరమణ, జనపరెడ్డి వెంకటరావు, రమణ, పోతురాజు, బర్ల రామానాయుడు, రాజారావు అప్పారావు, శ్యామలా సత్యవేణి, ఎస్ కనకమహాలక్ష్మి దార్ల లక్ష్మి కె ఆరుణ, మందపాటి వెంకటలక్ష్మి, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిరావు సేవలు ప్రశంసనీయం

### ఏపీఈపీడిసిఎల్ సిఎండి సంతోషరావు

అల్లిపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త



ఏపీఈపీడిసిఎల్ సిజిఎంగా పదవీవరమణ చేసిన జి.చిరంజీవిరావుని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి కె సంతోషరావు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా సిఎండి ఆయన సేవలను కొనియాడుతూ జి.చిరంజీవిరావు 36 సంవత్సరాలు పాటు అంకిత భావంతో నిబ్ధతతో సేవలందించారని, ముఖ్యంగా విశాఖ నగరానికి ప్రతిష్టాత్మకంగా నిలిచే భూగర్భ విద్యుత్ వ్యవస్థ సిజిఎంలు ఏ వి వి సూర్యప్రతాప్, వి విజయలలిత, డి సుమన్‌కళ్యాణి, సి శ్రీనివాసమూర్తి, ఎస్ మసిలామని, బి రామచంద్రప్రసాద్, జె శ్రీనివాసరావు, ఎ వెంకటేశ్వరరావు, ఎం రామకృష్ణ, సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ బి సత్యనారాయణ, కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొని చిరంజీవిరావును ఘనంగా సన్మానించారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో హుండీ లెక్కింపు



అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోని హుండీలు శనివారం లెక్కింపు కార్యక్రమం జరిగింది. 44 రోజులకు గాను హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు వివరాలను వెల్లడించారు. నగదు హుండీ 32 లక్షల 27వేల 939/- రూపాయాలగా బంగారం 91 గ్రాముల 100 మిల్లి గ్రాములుగా, వెండి 990 గ్రాములుగా లెక్కింపు జరిగింది. ఫారన్ కరెన్సీ యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 64 డాలర్లగా, ఆస్ట్రేలియా 10 డాలర్లగా, సింగపూర్ 20 డాలర్లగా, యుఏఈ ఎనబై డిరామ్స్, సేండాంగ్ 100 డిరామ్స్, కెనడా 20డాలర్లు, ఇంగ్లాండ్ 5పౌండ్స్, ఈరో 10 ఈరోపియన్ లుగా వచ్చినట్లుగా హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యానిర్వహాణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు బొదిలపాటి సత్యరూపవాణి, ఏం ధనలత, బి అనూరాధ, ఎస్ సతీష్, వి. మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, వి రాంబాబు, సహాయ కార్యదనిర్వహాణాధికారి హుండీ లెక్కింపునకు విశాఖపట్నం దేవదాయ ధర్మదాయశాఖ, పి యస్, యన్ మూర్తి, ఈవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పవిత్రోత్సవాలు:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగబోవు పవిత్రోత్సవములు జరుపుటకు దాతల ద్వారా వచ్చిన పవిత్రదేవాలయ అర్చకులు పరిశీలించి సంప్రోక్షణ చేసి సిద్దంగా ఉంచడమైనది, పవిత్రోత్సవాలు కారణంగా ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం 11 గంటలకు సాయంత్రం 6గంటలకు మరియు ఎనిమిదో తేదీ ఉదయం 5 గంటలకు జరుగు పంచామృత అభిషేక సేవ, అంతరాలయ దర్శనం నిలుపుదల చేయడమైనది.

## ఏపీ సర్వే, భూమి రికార్డుల శాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షునిగా పంపన

### డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ సర్వే భీమిని డివిజన్‌కు నియామకం

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే, భూమి రికార్డుల శాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షునిగా పంపన కనకబాబుని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ భీమిని డివిజన్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ ఆఫీస్‌లో జాయింట్ కలెక్టర్ విశ్వనాధుని మర్యాదపూర్వకంగా పంపన కనకబాబు, ఇతర సర్వే ఎంప్లాయిస్ అందరూ కలవడం జరిగింది. ఈ సందర్భంగా జెసి పంపన కనకబాబుని అభినందించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోబడిన పానకబాబు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో గల సర్వేయర్లు అందరి సంక్షేమం కొరకు నిరతందరం పాటుపడుతూ ఉంటానని, భూమి సర్వే విషయంలో ఎక్కడ ఏ విధమైనటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. 90 సంవత్సరాలు నుంచి సర్వేయర్‌గా వివిధ హోదాల్లో పనిచేసిన తనకు తన ప్రతిభను చూసి ఎలక్షన్స్ లేకుండానే విశాఖ జిల్లా అధ్యక్షునిగా నియమించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, బాలకృష్ణ ట్రెజర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి సమస్యలు వున్నా వెంటనే సంప్రదించాలని ఫోన్ నెంబర్ 9618130406కి ఫోన్ చేయాలని కోరారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎఈఓగా పులి రాంబాబు



### కాంట్రాక్ట్ పద్ధతిపై నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో కాంట్రాక్ట్ పద్ధతిపై సహాయ కార్యనిర్వాహణాధికారిగా పులి రాంబాబును నియామకం చేస్తూ రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ అదనపు కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. దేవస్థానంలో దీర్ఘకాలికంగా సేవలందించిన పులి రాంబాబు గతనెల 31న పదవీ విరమణ పొందారు. సీనియర్ అయిన రాంబాబు సేవలను దేవస్థానానికి అందించేందుకు... ఆయన కోరిక మేరకు ఏడాది పాటు కాంట్రాక్ట్ పద్ధతిపై సహాయ కార్యనిర్వాహణాధికారిగా రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ నియామకం చేసింది.

## కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన విద్యాకమిషనర్ పోలా భాస్కర్

అల్లిపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త



కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ శనివారం డా.విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వచ్చి చక్కగా విద్యను అభ్యసించి కళాశాలకు తల్లిదండ్రులను మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చా.డా.శాస్త్రి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.పి లత, ఐక్యూసీ కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలిత, స్టాఫ్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు డా.సిహెచ్ విష్ణుమూర్తి, డా.పి ఉమామహేశ్వరరావు, ఇంగ్లీషు విభాగాధిపతి డా.జి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఆత్మీయ స్వాగతం

### 43వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు



అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు వెంకటేశ్వర కాలనీ-2, సచివాలయం నందగిరినగర్ చెక్కుడ్రాయి బిల్డింగ్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 43వ వార్డు కార్పొరేటర్ పి.ఉషశ్రీతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమ్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు నిజాయితీగా నిష్పక్షపాతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే కాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర బాణాల శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు కెపి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు రాయుడు శ్రీను, 43వ వార్డు నాయకులు బత్తుల తిరుపతిరావు నరసయ్య కైలాస్, రాము, ఖాదర్, రంజాన్ వల్లి, ఎం రాణి, రమ, సింహాచలం, బాధ శ్రీను, చిన్నారావు, సీనియర్ నాయకుడు బాబ్జి చిరంజీవి, చిన్నా, రాఘవులు, సునీల్ యం గోపి పి గోపి, కోడూరి సుశీల, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరిలోవలో మేయర్ చేతుల మీదుగా అన్నసమారాధనలు



ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆరిలోవలో వివిధ ప్రాంతాల్లో అన్నసమారాధనలు నిర్వహించారు. స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో సుమారు 3వేల మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు హాజరై వాళ్ళు చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, వంశీకృష్ణ యువసేన ధూళి రఘు, కార్యదర్శి గుణుపురు శ్రీనివాసరావు, మగడ రమేష్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. 11వ వార్డులో గణేష్ యూత్ అప్సర కాలనీ, ఎస్టీ కాలనీ, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో మేయర్ దంపతులు చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భక్తులకు స్వయాన్న నా చేతులతో అన్న ప్రసాద వితరణ చేయడం ఎంతో అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు.

## రఘు శ్రీనివాస్‌కు ఘన నివాళి

అల్లిపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



విధి నిర్వహణలో రఘు శ్రీనివాస్ సమర్ధవంతమైన సేవలు అందించారని విశాఖ నగర డీసీపీ ఆనందరెడ్డి కొనియాడారు. నగర పోలీసు కమిషనరేట్లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రఘు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతిని ఘనంగ నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి డీసీపీ ఆనందరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డీసీపీ చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ వారియర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరామ్ భద్రగిరి, ఈవెంట్ మేనేజర్ దిలీప్, ఉదయభాస్కర్, సీనియర్ జర్నలిస్టు ఎం కృష్ణకిషోర్, కోలా శ్యామ్ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐఐఎంఎస్ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు



అల్లిపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

ఎన్ఆర్ఐఐఎంఎస్ తగరపువలస వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10.30 నుంచి 11.30 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలలో భాగంగా మెడికల్ కాలేజీ నుంచి బయలుదేరి తగరపువలస బస్‌స్టాండ్ వరకు నడిచి ర్యాలీ నిర్వహించారు. వలయాకారంలో ఏర్పడి నేత్రదాన సంబంధిత నినాదాలు చేసి సంబందింత కరపత్రాలు దారిపోడుగునా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, నారి నేత్ర సంబంధిత విభాగం వైద్యులు, వైద్యవిద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది చురుకుగా పాల్గొని పరిసర ప్రాంత జనానీకి నేత్రదానం ప్రాముఖ్యతను ఆవశ్యకతను చాటి చెప్పారు.

## జోన్-3లో 'నాడు-నేడు' పనులను ప్రారంభించిన మేయర్ గొలగాని

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి స్మార్ట్ సిటీ నిధులతో 'నాడు-నేడు' కింద ప్రతి స్కూల్‌కు మౌళిక వసతులు కల్పిస్తునాన్నరని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జోన్-3 పరిధిలోని 15, 18, 19, 22, 26వ వార్డుల్లోని వివిధ ప్రాంతాల్లో సుమారు రూ.7.4 కోట్లు విలువ కలిగిన అభివృద్ధి పనులను తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అక్కరమాని నిర్మల, ఆయా వార్డుల కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, విద్యార్థుల చదువులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి కొరకు పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పనకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో స్మార్ట్ సిటీ నిధుల నుంచి 'నాడు-నేడు' కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో తాగునీరు, క్లాస్ రూములు, మరుగుదొడ్లు, పుస్తకాలు పెట్టుకునేందుకు గదులు, స్టోర్ రూమ్, ఉపాధ్యాయ గదులు, ఆట స్థలాలు అభివృద్ధి తదితర పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిని ఉత్తమ పౌరులకు తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఈఈ(ప్రాజెక్ట్స్) సుధాకర్, సచివాలయం సెక్రటరీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అప్పారి గిరి, గేదెల నాగరాజు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

కంప్యూటర్ ఆపరేటర్‌కు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-09-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312



## వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే: రామలక్ష్మి

**భీమునిపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

భీమిలి జోన్ తగరపువలస 1,2 వార్డుల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ఉండటం వలన స్థానిక ప్రజలు డెంగీ మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ 1,2 వార్డుల అధ్యక్షులు శీరపు రామలక్ష్మి అన్నారు. గతంలో భీమిలి మున్సిపాలిటీగా ఉన్నప్పుడు పారిశుధ్య సిబ్బంది ఎంతమంది ఉండేవారో జీవీఎంసీ పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా అంతే పారిశుధ్య సిబ్బంది ఉన్నారని తక్షణమే అదనపు సిబ్బందిని నియమించాలని రామలక్ష్మి డిమాండ్ చేశారు. పెరిగిన జనాభా అవసరాల దృష్ట్యా అదనంగా పారిశుధ్య సిబ్బందితో పాటు పర్యవేక్షకులని నియమించాలని, డంపింగ్ యార్డుకు చెత్తను తరలించ టానికి వాహనాలు కొనుగోలు చేయాలని నమ్మివాని పేటలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను విస్తరిం చాలని బీజేపీ అధ్యక్షులు రామలక్ష్మి డిమాండ్ చేశారు.

## రేపటి నుంచి గృహ సంపర్క్ అభియాన్

**భీమునిపట్నం, సెప్టెంబర్3 ప్రభాతవార్త**



జిల్లా పార్టీ అదేశాల మేరకు నియోజకవర్గంలో వున్న ప్రతీ ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తను రానున్న 10 రోజులలో వారి వారి ఇంటికి వెళ్ళి కలుసుకొని వారి యోగ క్షేమాలను తెలుసుకొనే కార్యక్రమాన్ని (గృహ సంపర్క్ అభియాన్) భీమిలి నియోజకవర్గంలో రేపటి నుంచి ప్రారంభించేందుకు శనివారం భీమిలి పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటు భుక్త రామానాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నియో జకవర్గంలో వున్న పార్టీ ముఖ్య నాయకులు, శక్తి కేంద్ర ప్రముఖులు, క్రియాశీలక కార్యకర్తలు చేయనున్నారని రామానాయుడు తెలియజేశారు. జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, మండలాధ్యక్షులు కంటుభుక్త సునీత, శీరపు రామలక్ష్మి, ఉత్తరాంధ్ర కిసాన్ మొర్చా సోషల్ మీడియా నాయకులు పివివి ప్రసాదరావు, మండల ప్రధాన కార్యదర్శులు బడే విజయ్ కుమార్, కురిమెళ్ళ కవిత, బుత్తల రాజు, మండల ఉపాధ్యక్షులు పోలుబోతు విజయ, చెన్నా రాము, పెదగాడ విజయ, బిజేపి నాయకులు రేఖ కరుణా రావు, నల్లి సత్యం, చిల్లా త్రినాధరెడ్డి, జి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## మొదటి ఏపీ ఓపెన్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ బ్రోచర్ విడుదల



**భీమునిపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం పరిధి మధురవాడ మారికవలస జీవీఎంసీ కళ్యాణ మండపంలో శనివారం అక్టోబర్ 16న జరగబోవు ఫస్ట్ ఏపీ ఓపెన్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ 2022 బ్రోచర్ను చీఫ్ ఆర్గనైజర్ టి.సాయికుమార్ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.

## ఘనంగా వినాయక అన్న సమారాధన

**భీమునిపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం వేములవలస గ్రామం ఎస్సీ బీసీ కాలనీలో శనివారం వినాయక చవితి పురస్కరించుకొని శ్రీ వరసిద్ధి వినాయక మండపం దగ్గర భారీ అన్న సమారాధన కార్యక్రమం కె.ఆర్.బి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌బి యూత్ కమిట, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గుండు చిన్న బాబు వేములవలస గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఈ క్రాప్‌ను వేగవంతం చేయాలి



**మాడుగుల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఈ క్రాప్‌ను మరింత వేగవంతం చేయాలని చీడికాడ మండల వ్యవసాయ అధికారి ఈఆర్ ఏ.శ్రీనివాసరావు రైతులకు సూచించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక సచివాలయంలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతులు తప్పకుండా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్ 12వ విడత రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద డబ్బులు రావాలంటే ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈనెల 7లోగా ఈ కేవైసీ చేయించుకుంటేనే పీఎం కిసాన్ నగదు జమవు తుందని రైతులందరూ రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. హార్టికల్చర్ అసిస్టెంట్ ఏ.రమణ ప్రకృతి వ్యవసాయ, సచివాలయ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## భారీగా అన్నసమారాధన

**పాడేరు, సెప్టెంబరు3, ప్రభాతవార్త**



పాడేరు పట్టణంలోని శ్రీనివాస్ లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన మోద వర సిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాకురురాంబాబు, శంకర్, సతీష్, గణేష్, శ్రీను, నర్సింగారావు, తిరుమల, తరుణ్, కృష్ణ, డి.ప్రసాద్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంటీలోవ గ్రామంలో పర్యటించిన ఎంపిడిఓ



**పాడేరు, సెప్టెంబరు3, ప్రభాతవార్త**

పాడేరు ఎంపీడీవో నవీన్ దేవపురం పంచాయితీ పరిధిలో గల ఆంటీలోవ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా త్రాగునీరు పడుతున్నాయని గ్రామ పంచాయితీ సర్పంచ్ ఫిర్యాదు చేయడంతో శనివారం ఆ గ్రామంలో ఎంపిడిఓ సందర్శించారు. అక్కడ ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆంటీలోవ ఉన్న త్రాగునీరు ట్యాంక్ తనిఖీ చేశారు. అలాగే దేవపురం గ్రామ సచివాలయం, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రలకు సంబంధించిన రిజిస్టర్లను ఎంపిడిఓ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వివోఆర్ఓ, పంచాయితీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**యలమంచిలి, సెప్టెంబర్3 ప్రభాతవార్త**



యలమంచిలి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జె.లక్ష్మణ్ రావు శనివారం మండలంలోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యలమంచిలి పట్టణంలోని స్టేషన్ రోడ్ స్కూలు, జంపాలం, సోమలింగపాలెం స్కూల్లను తనిఖీ చేసి స్కూల్లో పిల్లలకు సరైన సమయంలో వస్తున్నారా లేదా పాఠశాలలోని పిల్లల విద్యను ఎలా బోధిస్తున్నారు, పాఠశాల శుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే రీతిలో బోధన ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించి జగ నన్న గోరుముద్ద పథకాన్ని దగ్గరుండి పిల్లలకు అందించారు.

## ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్

**యలమంచిలి, సెప్టెంబర్3 ప్రభాతవార్త**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నేరములకు సంబంధించిన ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 14500కు ఫిర్యాదు చేయవలసిందిగా యలమంచిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జై జనార్దన్ రావు తెలిపారు. నాటు సారా అక్రమ మద్యం, గంజాయి ఇసుక, పేకాట కోడిపందాలు మత్తు పదార్థాలు వినియోగం వంటి నేరములకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజల నుండి సేకరించుటకు, తక్షణం పరిష్కరించుటకు ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో 14500 టోల్ ఫ్రీ నెంబర్‌ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ప్రజలు ఎవరైనా దీనికి సమాచారం ఇవ్వాల్సిందిగా యలమంచిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జైజనార్దన్‌రావు తెలిపారు.

## ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చొరవతో డిప్యూటేషన్‌పై అధ్యాపకులు నియామకం



**అరకులోయ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రత్యేక చొరవ చూపి సమస్యలకు తక్షణ పరిష్కారాన్ని చూపారు. ప్రధానంగా కళాశాలలో డిప్యూటేషన్‌పై అధ్యాపకులను నియమించేలా కృషి చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డిగ్రీ కళాశాల సమస్యలపై ఎమ్మెల్యే గత మూడు రోజులుగా కళాశాలలో పర్యటించి విద్యార్థులతో మాట్లాడి వారి ఆవేదనను అర్థం చేసుకున్నారు. ఇదే విషయంపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే, చెట్టి పాల్గుణ తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అన్ని సబ్జెక్టులకు డిప్యూటేషన్‌పై అధ్యాపకులను నియమించడంలో భాగంగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నతో క్షుణ్ణంగా చర్చించి, అధ్యాపకుల నియామకాన్ని సాధ్యపరిచారు. ఈ మేరకు శనివారం మరోసారి కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థినీ, విద్యార్థులతో సమీక్షించి, ప్రధానంగా ఉన్న అధ్యాపకుల సమస్య పరిష్కారం అయ్యిందని, డిప్యూటేషన్‌పై అధ్యాపకులను ప్రభుత్వం నియమించిందని, దానికి సంబంధించిన అఫీషియల్ ప్రొసీడింగ్ సర్క్యులర్ పూర్తి వివరాలతో కళాశాల ప్రిన్సిపల్ భరత్ కుమార్ నాయక్‌కు పంపించడం జరిగిందని తెలియజేశారు. కాగా ఇతర సమస్యలైన, తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీగోడ నిర్మాణం వంటి సమస్యలను త్వరలోనే పూర్తి చేయడానికి మరింత శ్రద్ధ తీసుకోబోతున్నట్లు విద్యార్థులకు భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు తమ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు, ప్రిన్సిపల్ భరత్ కుమార్‌నాయక్, పిఎసిఎస్ చైర్మన్ బూర్జ హస్తినకుమార్, హుకుంపేట జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, వార్డు సభ్యులు షేక్ యాసిన్, సీనియర్ నాయకులు సమర్ది రఘునాధ్, మండ్య కేడ్డి బాలరాజు, శెట్టి రామారావు అరకులోయ వర్తక సంఘ సభ్యులు మయూరి రాజు పాల్గొన్నారు.

## మాధవధారలో భారీ అన్నదానం

**మాధవధార, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



మాధవధారలో శనివారం భారీ అన్నదానం ఘనంగా జరిగింది. వినాయక చవితి పంచ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శ్రీ కనకమహాలక్ష్మి కమిటీ ఆధ్వర్యంలో 50సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమంగళీ జ్యువెలర్స్ అధినేత మూల గోవిందరావు ఆర్థి క సహాయంతో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు సభ్యులు పేర్కొన్నారు. సుమా రు 2000 మంది ఈ మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు. సాయం త్రం మాధవధార పురవీధుల గుండగా వినాయకుని ఆర్కే బీచ్‌కి తీసుకువెళ్లి నిమర్జనం చేస్తా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కున చంద్రరావు, కున త్రినాధ, సన పల సన్యాసిరావు, సిపాన ప్రసాద్, మూల గోవిందరావు, కంచరాన ప్రసాద్, అన్నిపు వరబాబు, అన్నిపు అనంత, పప్పల గౌరీ శంకర్, నంబల అప్పలరాజు, నంబాల కుమార్ పాల్గొన్నారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై సదస్సు



**మాధవధార, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గాజుల రేగ పరిధిలో వున్న సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై, మహిళా సాధికారతపై ప్రముఖ డా.బి.నీలిమ ప్రసూజ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యం, ఋతుచక్రం, మానసిక భయం అనే అంశాలపై లోతుగా విశ్లేషించారు. మనుషులలో మానసిక ఒత్తిడికి గల కారణాలను విశ్లేషిస్తూ ఆ ఒత్తిడిని ఎలా జయించాలి అనే దానికి సూచనలు ఇచ్చారు. ఆడ పిల్లల రుతుక్రమం గురించి దానికి గల సైంటిఫిక్ రీజన్స్ గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు వారికి కలిగిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ రావు పాల్గొని డా.బి.నీలిమ ప్రసూజని సత్కరించారు.

## భారీ అన్న సంతర్పణ

**గొలుగొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



గొలుగొండ యూపీ స్కూల్ వెనుక కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. శనివారం నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమంకు రాజేష్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. వినాయకునికి పూలమాలలతో అలంకరించారు. యూత్ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించారు. రాజేష్‌ను దుశ్శాలువతో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు సత్కరించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగేలా అప్పలనాయుడు, గొలుగొండ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పి రమేష్ నాయకులు చిట్టిబాబు భూపతి లోవరాజు భాష నారాయణరావు,, లోవరాజు మాస్టర్, గండేపల్లి రాము, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసమే : ఎమ్మెల్యే గణేష్



**గొలుగొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుండు పాల పంచాయితీ శివారు కొత్తూరులో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసమేనని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలను పార్టీల కతీతంగా అర్హత కొలమానంగా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికే చేరుతుందని తెలిపారు. ప్రతిపక్షాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయని తాము ఎందుకు ఇంతటి ప్రజా సంక్షేమాన్ని అమలు చేయలేక పోయామని మదన పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమం అర్హులందరికీ అందిస్తున్నాం కాబట్టే నేడు మీ గడపకు రాగలుగుతున్నామనీ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జెడ్పిటిసి వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి, సర్పంచ్ రాజు, మండలంలో గల పలువురు సర్పంచులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నుర్మతీలో మొక్కల పంపిణీ

**జి.మాడుగుల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



గంజాయి సాగు ఎక్కువ ఉండటం వల్ల అమాయక ప్రజలు గంజాయి మత్తులో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వం ఆలోచింప చేసి శనివారం అల్లూరి జిల్లా, పాడేరు నియోజకవర్గం, జి.మాడుగుల మండలం, నుర్మతి గ్రామ పంచాయితీ కేంద్రములో రైతులకు గంజాయి ప్రత్యామ్నాయ పంటగా మహాత్మా గాంధి గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చట్ట విరుద్ధం అయిన గంజాయి సాగు వద్దు - చట్ట రీతి అయిన మొక్కలు పెంపకం ముద్దు అని అన్నారు. రైతులకు ప్రభుత్వము నుండి ఇచ్చే కొబ్బరి, బత్తాయి నిమ్మ కాయ, నారింజ పంటలను రైతులు పండించాలని కోరారు. ఎవరికో వచ్చే లాభం కోసం గిరిజన బిడ్డలెందుకు జైళ్లలో మగ్గాలని ఇక నుంచి గంజాయికి దూరంగా ఉండాలని కోరారు. నుర్మతి స్థానిక సర్పంచ్ టీ.సూరిబాబు, జెడ్పీటీసీ వెంకట లక్ష్మి, ఎంపీపీ పద్మ, పిఎసీఎస్ చైర్మన్ మత్స్య కొండబాబు, మార్కెట్ ఛైర్‌పర్సన్ గాయత్రి, సర్పంచ్ పోరం అధ్యక్షులు రామకృష్ణ, ఎంపిటిసిలు దొర, అప్పల కొండ పాల్గొన్నారు.

## గంజాయి పంటలు వద్దు - ఆరోగ్య పంటలు ముద్దు

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలోని వంచులా పంచాయితీలోని చామగడ్డ గ్రామంలో రైతులకు ఆపరేషన్ పరివర్తనలో భాగంగా రైతులు గంజాయి పంటలకు దూరంగా ఉండాలనే ఆలోచనతో గంజాయి సాగు జోలికి పోకుండా వాటి స్థానంలో ఇతర పంటలు పండించాలని ఉద్దేశంతో ఎన్ఆర్ఈజీఎస్ వారి సహాయంతో జీకేవిధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి రైతులకు నిమ్మ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. యువత మత్తుకు బానిసై బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అది రైతులు పరిగణలోకి తీసుకొని, గంజాయి సాగుకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. చట్టాన్ని ధిక్కరించి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా పోషకాహార మహోత్సవం



**నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

నక్కపల్లి సెక్టార్ పరిధిలో ఉన్న అన్ని సెంటర్లు అనుసంధానంతో శనివారం ప్రతిష్టాత్మకంగా మండలంలోని వెదుళ్ల పాలెం సెక్టార్‌లో పౌష్టికాహార మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సర్పంచ్ వెదుళ్ల వరలక్ష్మిలు ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలతో కూడుకున్న ఆహారాన్ని తీసుకుంటే పుట్టే బిడ్డ, పెరిగే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని పాలిచ్చే తల్లుకూడా ఆహార పద్ధతులు పాటించాలనికోరారు. అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను వీసం నానాజీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెదుళ్ల పాపారాణి, రమణ, ఉపసర్పంచ్ దేశెట్టి జయలక్ష్మి, ఎఎన్ఎం కె.నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## డిఇవో రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు

**నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



విద్యార్థుల ఎదుగుదలతోపాటు జిల్లాలో ఉన్న పాఠ శాల అభివృద్ధికి, టీచర్ల అభ్యున్నతకు కొన్ని సం.లుగా పనిచేస్తూ ఉమ్మడి జిల్లాలో ఉత్తమ ప్రసంశలు అందుకున్న జిల్లా విద్యాశాఖాధికారి ప్రస్తుత అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డిని ఆ గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలకు వచ్చిన లింగేశ్వరరెడ్డిని పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, గునుపూడి సర్పంచ్ అయినంపూడి పేర్రాజు (బాబు), ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజులు పాఠశాల అభివృద్ధికి మీ సేవలు అమోఘమంటూ వీరు సత్కరించారు.



## కరణం కృష్ణమూర్తికి ఘన సత్కారం

**నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

బిగ్ హెల్ప్ సంస్థ ద్వారా మండలంలో పలు ఉన్నత పాఠశాల అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్న సంఘ సేవకులు, మాజీ సర్పంచ్ కరణం చినకృష్ణ మూర్తిని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వర రెడ్డి ఘనంగా సత్కరించారు. చినకృష్ణవహరి చేసిన సేవలను అభినందించారు. హెచ్ఎం కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు, ఉపసర్పంచ్ అప్పలరాజు చైర్మన్ మొల్లి శ్రీను, ట్రైలర్ రాంబాబు, ఎంఇవో డివిడి ప్రసాదు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## జిల్లాలో ఒక మోడల్ పాఠశాల వేంపాడు : జెడ్పీ జిల్లా విద్యాశాఖాధికారి

**నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లాలోనే ఒక మోడల్ పాఠశాలగా మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ పాఠశాలను చూడవచ్చునని, ఈ పాఠశాల జిల్లా విద్యా కేలండర్‌లో కనిపిస్తుందని, అందరికి ఆదర్శంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని వేంపాడు ఉన్నత పాఠ శాలలో యుఎస్ఎకె చెందిన ఎన్.మైథిలి, ఎన్.జగన్మోహన్ మూర్తి, షేక్ చాంద్‌పాషాలతో పాటు సీన్‌రేజ్ గ్లోబల్ ట్యూల్స్ సంస్థలు ముందుకొచ్చి సుమారు 6 లక్షలతో 500 మంది విద్యార్థులకు ఉపయోగపడేటట్టు భోజనశాలను ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలను, పరిసరాల పరిస్థితులను ఉపాధ్యా యులు తీరుతెన్నులను పరిశీలించిన ఆయన ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావును తోటి ఉపాధ్యాయులను అభినందిస్తూ ఇటువంటి శ్రీనివాసరావు అన్ని పాఠశాలల్లో ఉంటే ఎంత బాగుండేదో ఆయన కృషి పట్టుదల ఎక్కడకెళ్లినా తను ఏదో చేయాలనే తపనకు చేతులెత్తి జోడించి నమస్కరించాలని, శ్రీనివాసరావు ఏ పాఠశాలలో పనిచేసినా ఇదే ఆయన దగ్గర కనిపి స్తుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయం చేసేదాతలను మరచిపోకూడదని వారి స్ఫూర్తితో భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలు ఎంతో మందిని భాగ స్వామ్యం చేస్తూ ముందడుగు వేయాలన్నారు. ఉన్న ఊరును, చదువుకున్న పాఠశాలను మరచి పోకూడదని, ఏ రంగంలో స్థిరపడినా మానవత్వంతో సహాయం చేసే గుణాన్ని అలవర్చు కోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉండి బాగా చదివి సమాజానికి ఉపయోగ పడేవిధంగా సామాజిక ధృక్పధంతో ముందడుగు వేయాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యా ర్థులకు మెళకువలతో కూడుకున్న విద్యను బోధించాలని సూచించారు. పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు మాట్లాడుతూ జిల్లాలోని వేంపాడు పాఠశాలకు మంచి గుర్తింపు నిచ్చినందుకు, పాఠశాలను ఈ స్థాయికి తీసుకొచ్చిన హెచ్ఎం శ్రీనివాసరావుతో గతంలో పనిచేసి హెచ్ఎంలకు ఈ గ్రామం రుణపడి ఉంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎప్పుడు కృషి చేస్తామని, దాతల సహకారంతో ఎన్నో చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డివిడి ప్రసాదు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, బిగ్ హెల్ప్ సహాయకులు కరణంచినకృష్ణ మూర్తి, స్కూల్ చైర్మన్ మొల్లి శ్రీనివాసరావు, పల్లా రాంబాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పర్మిషన్లు ఉన్నా కూల్చివేయడం తప్పు : కోరాడ రాజబాబు



**భీమునిపట్నం, సెప్టెంబర్3 ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం పరిధి మధురవాడ జీవీఎంసీ ఐదవ వార్డు పరిధి సాయిరాం కాలనీలో పట్టా ఇచ్చి పరిమిషన్లన్నీ ఉన్నా కూడా రెవెన్యూ వాళ్లు అక్రమంగా కూల్చిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించి పట్టాను పర్మిషన్లను చూసి కూల్చివేయడం ముమ్మాటికి తప్పుడు చర్య అని కబ్జాలు అక్రమ కట్టడాలు వైసిపి వాళ్ళు చేసి సక్రమంగా ఉన్నటువంటి వాటిని కూల్చివేయడం తగదని ఈ కూల్చివేతకు సంబంధించిన వారు తగిన మూల్యం చెల్లిస్తారని భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గోడి అరుణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి ఎస్‌టిసెల్ దాలెం దొర పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లోడగల జానకిరామ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి సరుకులు పంపిణీ

**చోడవరం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

అంతర్జాతీయ వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కే సి గుప్తా జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ నెల ఒకటో తేదీ నుంచి జరుగుతున్న వాసవి వారోత్సవాల్లో భాగంగా మూడో రోజున శనివారం చోడవరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దానిలో భాగంగా చీడికాడ మండలం అప్పలరాజుపురంలో గల శ్రీ లలితాదేవి వృద్ధాశ్రమానికి కిరాణా సరుకులు కూరగాయలు బియ్యం బస్తా అందజేశారు. క్లబ్బు ప్రతినిధి కేశవరపు బాలాజీ బృందం సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పూసర్ల రామకృష్ణ, కోశాధికారి మణికొండ, క్లబ్బు ప్రతినిధులు చక్రవర్తి కేశవరపు బాలాజీ, సుతాపల్లి శ్రీనివాస్, కేశవరపు కాంతు, చందు, ఉదయ్, భత్తుల శేఖర్, ఎలమర్తి అప్పయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని వేంపాడులోని ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న రెండో విడత నాడు నేడు పనులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ఎఇ ప్రసాదు, ఎంఇవో డివిడి ప్రసాదులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)



విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గణేషుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నరవ గోవిందరావు, శ్రీశైలపు ప్రసాద్, దిగుమర్తి సంతోష్, బేతర కెజియారాణి, అప్పలబత్తుల సురేష్ తదితరులు పాల్గొన్న దృశ్యం (పాడేరు, ప్రభాతవార్త)



## ఆకట్టుకుంటున్న శివతాండవ వినాయక విగ్రహం

భీమునిపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

భీమునిపట్నం జీవీఎంసీ మూడో వార్డు పరిధి గొల్ల వీధిలో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పదిహేను అడుగుల శివ తాండవ వినాయక విగ్రహం భీమిలీ ప్రజల అందర్నీ ఆకట్టు కుంటుంది. అంతేకాకుండా ఈ నెల 11న పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు కమిటీ వారు తెలిపారు.

## మహిళా పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన నాగరాణి

భీమునిపట్నం, సెప్టెంబర్3 ప్రభాతవార్త

ఏపీ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నాగరాణి శనివారం భీమునిపట్నం మహిళా పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. కళాశాలకు చెందిన వివిధ బ్రాంచిలు, స్టాఫ్ వివరాలు, స్టూడెంట్స్‌కి అందుబాటులో ఉన్న లేబొరేటరీస్ గురించి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న తరగతి గదులు, లాబ్స్, లైబ్రరీ, వర్కుషాప్ హాస్టల్ సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో మాట్లాడి తగిన సూచనలు చేశారు. కంప్యూటర్ ల్యాబ్స్‌కు కంప్యూటర్స్ సమకూర్చుటకు హామీ ఇచ్చారు. కళాశాలలో మొదటి విడతలో ఏర్పాటు కానున్న స్కిల్ హబ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారి డా.ఎంవి రామకృష్ణ, జిఐపి ఇ ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ, డా.సి.హెచ్ మురళీ కృష్ణ, భీమునిపట్నం మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పాడి రైతులు గడ్డి విత్తనాలు వినియోగించుకోవాలి

మాడుగుల సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



పాడి రైతులు అందరూ గడ్డి విత్తనాలు సద్వినియోగం పరుచుకోవాలని చీడికాడ మండల పశు వైద్యాధికారిని డా.జి.గాయత్రి దేవి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె మండలంలోని జైతివరం గ్రామంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో పాల్గొని పాడి రైతులతో ఉద్దేశించి మాట్లాడుతూ 14న జైతవరం గ్రామంలో ఎదకు రాని తొలిచూలు పశువులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పాడి రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. సూపర్ సర్పంచ్ కోడూరు గోవిందరావు, విఆర్ఒ గౌరీ శంకర్, వార్డు మెంబర్ ఎం.శ్రీరాములయ్య, పాల సంఘం డైరెక్టర్ డోకల రాజు, పశుసమర్థక సహాయకులు ఎం.శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## నోటరీ అఫిడవిట్ లేకుండా మ్యూటేషన్ చేయండి : కలెక్టర్

పాడేరు, సెప్టెంబరు3, ప్రభాతవార్త

గిరిజనులకు వారసత్వ ఆధారంగా భూముల మ్యూటేషన్ చేయడానికి నోటరీ కోసం పట్టు పట్టకూడదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూపట్టాదారు పాస్ బుక్‌ల చట్టం 1971, సిసిఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్‌లో జారీ చేసిన సూచినల ప్రకారం మ్యూటేషన్‌కు నోటరీ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్ కింద మ్యూటేషన్ దరఖాస్తులు ప్రాసెస్ చేయడానికి నోటరీ అఫిడవిట్ సమర్పించాలని జిల్లాలో తహశీల్దారులు పట్టుపడుతున్నారని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడంతో ఆమేరకు చర్యలు తీసుకున్నారు. వెబ్ ల్యాండ్ అడంగల్ మ్యూటేషన్ కోసం కుటుంబ సభ్యుల సభ్యత్వ ధృవీకరణ జారీ విషయంలో సిసిఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ సూచనలు అమలు చేయాలన్నారు. దరఖాస్తు దారులకు మ్యూటేషన్ ధృవీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని అన్నారు. మ్యూటేషన్ దరఖాస్తుతో పాటు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం సమర్పిస్తే విచారణ అవసరం లేదన్నారు. దరఖాస్తుదారునికి మ్యూటేషన్ అర్హత ఉన్నది లేనిది రుజువు చేయవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందన్నారు. అదేవిధంగా దరఖాస్తుదారు మరణించిన వ్యక్తికి చట్టపరమైన వారసుడు కానప్పుడు మాత్రమే మ్యూటేషన్ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ నేపథ్యంలో తహశీల్దారులందరూ గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు క్షేత్రస్థాయి సిబ్బందికి మ్యూటేషన్ దరఖాస్తులపై విచారణకు తగిన సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను పక్కాగా అమలు చేయాలని ఆదేశాలు ఉల్లంఘిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జైలు శిక్ష

యలమంచిలి, సెప్టెంబర్3 ప్రభాతవార్త



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 8మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని శనివారం వారిని కోర్టులో హాజరుపరచగా వారిలో 4మందికి జైలు శిక్ష విధించడం జరిగిందని, మిగతా నలుగురికి రూ.10,000 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలకు కూడా ప్రమాదాలు జరుగుతాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతీరోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## బొగ్గు లారీలో చెలరేగిన మంటలు

యలమంచిలి, సెప్టెంబర్3 ప్రభాతవార్త

విశాఖపట్నం నుండి జంగారెడ్డిగూడెం బొగ్గులోడుతో వెళ్తున్న లారీ యలమంచిలి జాతీయ రహదారి సమీపంలో ఒక్కసారిగా లారీలో మంటలు చెలరేగడంతో రోడ్డు పక్కన ఆపి డ్రైవర్ ప్రాణ భయంతో పరుగులు తీశాడు. ఇంతలోనే బొగ్గులోడుతో ఉన్న లారీ మొత్తం కాలి బూడిదైంది. అర్ధరాత్రి ఈ ప్రమాదం జరగడంతో అగ్నిమాపక అధికారులకు పోలీసులు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్సై ఆమన్‌రావు తెలిపారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

యలమంచిలి, సెప్టెంబర్3 ప్రభాతవార్త

యలమంచిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు అంగన్వాడి కార్యకర్త మినీ అంగన్వాడీ కార్యకర్త ఆయా పోస్టులు ఖాళీ భర్తీ చేయడం కొరకు దరఖాస్తులు కోరుచున్నామని ఐసిడి ఎస్ ప్రాజెక్టు అధికారి ఇంద్రాదేవి తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ యలమంచిలి రాంబిల్లి, అచ్యుతాపురం మండలాలలో పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నామని పేర్కొన్నారు.

## స్పెషల్ క్యాంపస్ డే నేడు

యలమంచిలి, సెప్టెంబర్3 ప్రభాతవార్త

యలమంచిలి తహశీల్దార్ రాణి అమ్మాజీ ఆదివారం 4 సెప్టెంబర్ బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ల లోనే ఉండి ఓటర్లకు ఆధార్ లింక్ చేయు దరఖాస్తు 6బి కొరకు స్పెషల్ క్యాంప్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బూత్ పరిధిలో గల ఓటర్లకు 6బి దరఖాస్తులపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఆదివారం ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు బిఎల్వోలు పోలింగ్ స్టేషన్‌లోనే అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎఫ్ఓసీ

మాధవధార, సెప్టెంబర్3 ప్రభాతవార్త

ఎస్ఎస్‌టిఎల్‌లో ఏదైనా ఎలక్ట్రికల్ కంప్లైంట్ వచ్చినట్లయితే, వారు ఎప్పుడైనా ఎఫ్ఓసీ (ఫ్యూజ్ ఆఫ్ కాల్స్) నంబర్‌కి కాల్ చేయవచ్చని అధికారులు తెలిపారు. జోన్ 2 డివిజన్లో ఉన్న కంచరపాలెం, మురళి నగర్, మాధవధార, ఎన్ఏడి, శీలానగర్, గాజువాక, ఆటోనగర్, వాడిపూడి, శ్రీహరిపురం, మల్కాపురం ప్రాంతాలు ఏపీఈపీడీసీఎల్ యొక్క 1912 నంబర్‌ను సంప్రదించాలి. విద్యుత్ సరఫరా, తప్పు బిల్లింగ్, పోల్ డ్యామేజ్ మొదలైన విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కంచరపాలెం, 9440903815, మరిపాలెం 9440903813, ఎస్ఎస్‌టి 9440903817, మురళీనగర్ 9493177859/0891-2700855, గాజువాక 9493177843, మిందీ 94935 45608, చినగంట్యాడ 9440903824, ఆటోనగర్ 9493177848, వడ్లపూడి 9490614713 /0891-2517200, మల్కాపురం 9440903822 /0891-2740783, శ్రీహరిపురం 94409 03820 / 0891-2577526, పెదగంట్యాడ(టి) 9490614704, పెదగంట్యాడ(ఆర్) 73825 85836 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

## ఉపమాకలో వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

నక్కపల్లి, సెప్టెంబర్3 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని ఉప్మాకలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపిటీసీ సభ్యులు కొలనాటి బుజ్జి కొప్పిశెట్టి వెంకటరమణ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. పలువురు వైకాపు నాయకులు ఉన్నారు.

## పల్లెల్లో పవన్ జన్మదిన వేడుకలు

నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను మండలంలోని పలు పల్లెల్లో అభిమానులు జనసైనికులు ఘనంగా నిర్వహించారు. మెరక ప్రాంతంలో పార్లమెంట్ నియోజకవర్గ జనసేన నాయకులు గెడ్డం బుజ్జి చేతుల మీదుగా కేకులు కట్టింగ్ నిర్వహించారు. రాజయ్యపేటలో జనసైనికులు భారీ ర్యాలీ నిర్వహించి పేదలకు రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిలిసిపోయిన బ్రిడ్జిలు పూర్తి చెయ్యాలి : జెడ్పీటీసీ గంగరాజు



అనంతగిరి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని నాన్ షెడ్యూల్ పంచాయితీలలో గరుగుబిల్లి, గుమ్మకోట పరిధిలో గల భీమవరం గరుగుబిల్లి బ్రిడ్జిలు వెంటనే పూర్తి చెయ్యాలని జెడ్పీటీసీ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ రెండు విజయనగరం అల్లూరి సీతారామరాజు జిల్లాలకు అనుసంధానం బ్రిడ్జిలు మధ్యలో నిలిచిపోవడంతో ఇరు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని ఒత్తిడి తీసుకురాగా ప్రభుత్వం నుండి రావలసిన బిల్లు లు రాలేదని చెబుతున్నారని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జి పనులు పూర్తి చెయ్యా లని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం నాయకులు జ్యేష్ఠ వెంకటరమణ, రాకోటి శ్రీను, గన్న రావు గరుగుబిల్లి మాజి సర్పంచ్ కొర్రా సుశీల, తెలుగుదేశం పార్టీ నాయకురాలు కొర్రా నిర్మల విజయనగరం జిల్లా కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాము వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రమాద బీమా నగదు అందజేత



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మరణించిన పూజారి హరి కుటుంబానికి వైయస్సార్ బీమా నగదును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ భర్త జల్లిపల్లి మూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ సంయుక్తంగా అందజేశారు. ముంచంగిపుట్టి మండలం దారెల పంచాయితీ తలింభ గ్రామానికి చెందిన పూజారి శివ గత నెల 7న ప్రమాదవశాత్తు గెడ్డ దాటుతుండగా మృతి చెందారు. బాధితుడు భార్య పూజారి సత్యమ్మకు ప్రభుత్వం అందజేసిన తొలి విడత సొమ్ము పదివేలను జల్లిపల్లి మూర్తి, మల్లికార్జున్ శనివారం అందజేశారు. త్వరలోనే మిగిలిన నాలుగు లక్షల 90 వేల రూపాయలు అందజేస్తామని మూర్తి తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు జయదేవ్, పులి రాజు, గ్రామవాలంటీర్ హనుమంతు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత్తు పంటకు ప్రత్యామ్నాయంగా రాజ్మా విత్తనాల పంపిణీ

గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలంలో గుమ్మిరేవుల రైతు భరోసా కేంద్రం వద్ద ఆపరేషన్ పరి వర్తనలో భాగంగా జికెవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి మధు సూదన్ రావు ఆధ్వర్యంలో 90 శాతం రాయితీతో రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. సీఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ గిరిజన రైతాంగం గమనించి చట్ట వ్యతిరేకమైన గంజాయి పంటకు దూరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతులందరికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకొని వ్యవసాయమే ముద్దుగా సాగు చేసుకోవాలని కోరారు. గుమ్మిరేవుల సర్పంచ్ కమల, సీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జ్, రైతులు పాల్గొన్నారు.



## గడపగడపకు కార్యక్రమం

చింతపల్లి (నర్సీపట్నం)సెప్టెంబర్3 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమర యోధుడి నివాస యోగ్యం కాని గృహాన్ని సందర్శించి గత నెలలో అల్లూరి సీతారామరాజు శత జయంతి సమావేశం నిర్వహించిన క్షత్రియ సేవా సంస్థ వారికి తెలియ చేసి నూతన గృహం మంజూరు చేయిస్తానని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ, బంధబయలు గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధుడు తగ్గి వీరయ్య దొర మనవడుని కలిసి యోగ క్షేమాలు అడిగి తెలు సుకున్నారు. స్థానిక సర్పంచ్ చింతర్ల సునీల్, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, మండల మైనారిటీ అద్యక్షులు ఎస్‌కె పెదనాగూర్, కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కె నాజర్‌వల్లి (బిబిసి), లోతుగెడ్డ, చౌడుపల్లి ఎంపీటీసీలు బాబూరావు, మీనా కుమారి, వార్డు మెంబర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో జగనన్న అభివృద్ధి బాట

ముంచంగిపుట్టు, సెప్టెంబర్3 ప్రభాతవార్త



వనుగుమ్మ గ్రామ పంచాయితీ పన్నెండు గ్రామ పరిధిలో గల తర్లగూడా, దబుగుడా, మొకపుట్, పనస, దొరగుడా వైస్.ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కి ఆధ్వర్యంలో శనివారం సెల్ సిగ్నల్ ఏర్పాట్లు కోసం గ్రామ ప్రాంతాల అభివృద్ధి కోసం సరిహద్దు ప్రాంతానికి గ్రామ కంఠ స్థలాలు లేనందున సెల్ సిగ్నల్ సరిపోయే సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించారు. సర్వేయర్స్ వార్డుమెంబర్స్ గ్రామ వలంటీర్లు వైసీపీ యువ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినాయకునికి బాలరాజు ప్రత్యేక పూజలు



చింతపల్లి (నర్సీపట్నం)సెప్టెంబరు 3 ప్రభాతవార్త

మండలం కేంద్రములో ఉన్న వివిధ గణేష్ మండ పాలను సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మండపాలలో జరుగుతున్న అన్న సమా రాధన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించే కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన వెంట బెన్ని, సాయి, హంస రాజు పాల్గొన్నారు.

## గిరి రైతులకు మొక్కల పంపిణీ

చింతపల్లి (నర్సీపట్నం)సెప్టెంబర్ 3ప్రభాతవార్త

గిరిజనులు అత్యాశకు పోయి గంజాయి పంట పండించిన కేసుల్లో ఇరుక్కొని జైలు పాలు కావద్దని, వాణిజ్య పంటలు పండించుకుని ప్రశాంతంగా జీవనం సాగించాలని ఇన్‌చార్జి సిఐ సన్యాసి నాయుడు అన్నారు. శనివారం చింతపల్లి, అన్నవరం పోలీస్ స్టేషన్ల పరిధిలోని బలపం పంచాయితీ, సబ్బపల్లి, ఎగువ జనభ గ్రామాల్లో గంజాయి పంటకు ప్రత్యామ్నాయంగా సాగు చేసుకొనుటకు జిల్లా ఎస్పి సతీష్ కుమార్, చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు చింతపల్లి పోలీసులు, వ్యవసాయ శాఖ సమన్వయంతో ఆయా గ్రామాలకు చెందిన సుమారు 50 మంది గిరిజన రైతులకు 1,120 జీడి మొక్కలు, 1,400 కి.లోల రాజ్‌మా విత్తనాలు అందజేశారు. చింతపల్లి ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ అలీ, అన్నవరం ఎస్ఐ సాయి కుమార్, స్థానిక సర్పంచ్ కె రమేష్ నాయుడు, ఎంపీటీసీ బచ్చుల మత్యమ్మ, వ్యవసాయశాఖ అసిస్టెంట్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఎన్‌వీఎస్ ఆచార్యులు

నక్కపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న ఎన్‌విఎస్ ఆచార్యులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయ అసిస్టెంట్ విభాగంలో ఆచార్యులు మాస్టారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ పురస్కారం అందుకోనున్నారు. నక్కపల్లి మండలంలో ఆచార్యులు మాస్టారు పేరు వినగానే వృత్తే దైవంగా భావించి పనిచేస్తారని చెబుతుంటారు. ఒక వైపు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ మరో వైపు ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాల్లో ఆచార్యులు మాస్టారు భాగస్వాములవుతారు. కోవిడ్ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేగాకుండా తాను పని చేస్తున్న నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆదర్శవంతమైన గ్రంథాలయాన్ని కూడా నడుపుతున్నారు. నిరంతరం నిస్వార్థమైన సేవలందిస్తున్న హైస్కూల్ తెలుగు పండిట్ ఎన్‌విఎస్ ఆచార్యులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే బాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డివిడి ప్రసాద్, హైస్కూల్ హెచ్ఎం రాణి లలిత, ఉపాధ్యాయులు డివిఎస్‌రావు, చలపతిరావు, తోడపు వెంకట రమణ, కుందూరు రాజు, ప్రగడ శివాజీ, వెంకట్రావు, పద్మావతి ఆల్ ఇండియా భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్టు ఏపీ సెక్రటరీ దవరసింగి రాంబాబు అభినందనలు తెలియజేశారు.

## గంజాయి విక్రయాలపై ఎస్.ఈ.బి కొరడా

### -రైల్వేస్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

గంజాయి విక్రయాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను గుర్తించి జైలుకు పంపిస్తున్నారు. తాజాగా సింహాచలం రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న మహిళను, సప్లై చేసిన వ్యక్తిని సెబ్ సిబ్బంది అరెస్టు చేశారు. సింహాచలం రైల్వే స్టేషన్‌లో కొందరు వ్యక్తులు గంజాయిని సేవిస్తున్నారని శనివారం సెబ్ సిబ్బందికి సమాచారం అందింది. పోలీస్ కమిషనర్, సెబ్ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు సెబ్ సర్కిల్-4 సిఐ సిహెచ్ వివిఎస్ ప్రసాద్, సిబ్బందితో కలిసి సింహాచలం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉదయం 10.45 గం.లకు దాడులు నిర్వహించారు. పిడుగు వసంత అనే మహిళ ఐదు పేపర్ ప్యాకెట్ల ఎండు గంజాయితో సెబ్ సిబ్బందికి పట్టుబడింది. విచారణ అనంతరం సుంకర లక్ష్మణ అనే వ్యక్తి ఎండి గంజాయిని పేపర్ ప్యాకెట్లు రూపంలో ఆమెకు ఇచ్చి విక్రయిస్తున్నట్టు బయటపడింది. ఇందుకుగాను లక్ష్మణ్ కొంత డబ్బు ఆమెకి ఇస్తున్నట్టు సెబ్ సిబ్బంది గుర్తించారు. సుంకర లక్ష్మణ్‌ను అరెస్టు చేసి, 10 పేపర్ ప్యాకెట్ల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం అరుకు ప్రాంతంలో ఉంటున్న శ్రీను, నాగ అనే వ్యక్తుల నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసి, అక్కడే పేపర్ ప్యాకెట్లను సిద్ధం చేసి ఒక్కో పేపర్ ప్యాకెట్‌ను రూ.300 చొప్పున విక్రయిస్తున్నట్లు లక్ష్మణ్ సెబ్ సిబ్బందికి తెలిపాడు. అదుపులోకి తీసుకున్న వసంత, లక్ష్మణ్‌ల నుండి మొత్తంగా 15 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో ప్యాకెట్‌లో 15 గ్రాముల గంజాయి ఉండగా, మొత్తం 15 ప్యాకెట్లు కలిపి 225 గ్రాముల గంజాయి ఉన్నట్టు సెబ్ సిబ్బంది వెల్లడించారు. నిందితురాలు పిడుగు వసంత, ఆమె భర్త పిడుగు శ్రీనివాసరావు, సుంకర లక్ష్మణలపై ఒక హత్యకేసు ఉన్నట్టు సెబ్ సీఐ సిహెచ్ వివిఎస్ ప్రసాద్ వెల్లడించారు. పిడుగు శ్రీనివాసరావు ఇప్పటికే ఒక గంజాయి కేసులో అరెస్టు అయ్యి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం నిందితులు వసంత, లక్ష్మణలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు తెలిపారు. సెబ్ సీఐ సిహెచ్ వివిఎస్ ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో పోలీసులు దృష్టి సారించారు. ఈ మేరకు విశాఖ పోలీస్ కమిషనర్, ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లాఆదేశాల మేరకు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కేజీహెచ్ మెయిన్ గేట్, ఇన్ గేట్, ఓపిగెట్ ఫుట్పాత్‌ల ఆక్రమణలను పరిశీలించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఫుట్‌పాత్‌ల మీద షాపులను నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలకు కారణంగా నిలిచే దుకాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ట్రాఫిక్-1 సర్కిల్ సిఐ సూరినాయుడు, మహారాణి పేట ట్రాఫిక్ ఎస్సై మహ్మద్ ఖాదర్ భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చతికిల పడిన టీడీపీ

7వపేజీ తరువాయి

ప్రతిపక్షంగా తన పాత్రను టిడీపీ సవ్యంగా పోషించలేకపోతుందన్నారు. చినబాబుకు పరిపక్వత లేదనుకుందాం, పోనీ 72 ఏళ్ల చంద్రబాబు ఏమైనా టీడీపీని సమరశీల ప్రతిపక్షంగా ముందుకు దూకించగలుగుతున్నారాని ఆయన ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, చెప్పి పార్టీ మీటింగ్‌లో చంద్రబాబు అన్నారంటే ఆయన మైండ్ సెట్ ఏమాత్రం మారలేదని స్పష్టమవుతుందన్నారు. 44 ఏళ్ల రాజకీయ అనుభవం పెట్టుకుని ఆయన పనికిమాలినమాటలు పార్టీ నేతలతో మాట్లాడుతున్నారంటే ఆంధ్రా జనం ఏమనుకోవాలని ఆయన అన్నారు. పోలీసులు లేకుండా రండి, మీ అంతుచూడడానికి ఒక నిమిషం చాలు అని పాలకపక్షానికి ఆయన సవాలు విసిరారు అంటే పుష్కరకాలం దాటీ సీఎం పదవిని వెలగబెట్టినది చంద్రబాబేనా? అనుమానం కలుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

# హుకుంపేటలో భారీ వర్షం

7వపేజీ తరువాయి

నుంచి పాడేరు వచ్చే వాహనాలు, అలాగే పాడేరు నుంచి అరకు వెళ్లే వాహనాలు రాకపోకలు స్థంభించుకుపోవడంతో ప్రయాణికులు సుమారు నాలుగు గంటల వరకూ అక్కడే ఉండిపోవలసి వచ్చింది.బ్రిడ్జిపై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటంతో బ్రిడ్జికొట్టుకుపోయి ఉంటుందని అనుకున్నారు. వరద ఉధృతత తగ్గడంతో బ్రిడ్జికి ఎటువంటి నష్టం వాటిల్లకపోవడంతో శనివానం సాయంత్రం 6 గంటల నుంచి వాహనరాకపోకలు యధావిధిగా తిరిగాయి. ఈ వర్ద ఉధృతతకు పెదగరుడువు-మాసాడ బ్రిడ్జి గానీ కొట్టుకుపోయి ఉంటే వాహన రాకపోకలు పూర్తిగా స్థంభించుకుపోయి ఉండేవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వారంలోగా కేజీబీవిల్లో నియామకాలు పూర్తి

7వ పేజీ తరువాయి

పరిష్కరించేందుకు అవుట్‌రింగ్ చేస్తున్నామని డిఇవో చెప్పారు. అనంరతరం రెండో విడత నాడు నేడు పనులను మధ్యాహ్నం భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. డిఇఓ లింగేశ్వరరెడ్డి హెచ్ఎం కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎంఇవో డివిడి ప్రసాదు, ఆయనతో పాటు పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గునుపూడి సర్పంచ్ అయినంపూడి పేర్రాజు (బాబు), చైర్మన్ మొల్లి శ్రీను, పల్లా రాంబాబు (ట్రైలర్), మాజీ సర్పంచ్ కరణం చినకృష్ణమూర్తి, కళ్లేపల్లి బుజ్జి (వరహాలరాజు), డిఇఓ కార్యాలయ వెంకటేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

## 12వ వార్డులో జగనన్న విద్యాకానుక పంపిణీ



ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రభుత్వ పాఠశాలలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, బూట్లు, పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మంచి నాణ్యత కలిగిన వస్తువులు అందజేయడం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల కోసం చేస్తున్న కార్యక్రమాలు అమ్మవొడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి విద్యాకానుక ఇలా ప్రతి పథకం చాలా మంచి పథకాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, వంశీకృష్ణ యువసేన దూళీ రఘు, నక్క శ్రీను తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో అన్నప్రసాద వితరణ

### ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



జీవీయంసీ 9వ వార్డు పరిధిలోగల సంజయ్‌గాంధీ కాలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతుల మీదుగా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని ప్రసాదం స్వీకరించేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు బుదుమూరి గోవింద్, 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, గ్రామ అధ్యక్షులు ఒమ్మి రాజు, ఐటిడిపి ఇంచార్జు బాదరు బాలరాజు, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విశాఖ వేలీ స్కూల్ విద్యార్థులు



ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ప్రతి ఏడాది వేడుకగా జరిగే హెరిటేజ్ క్లబ్ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు నాయకత్వ బాధ్యత ప్రధానం వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం ఇంటాక్ హెరిటెజ్ తరుపున డా॥ డి రాజశేఖర్‌రెడ్డి, డా॥ మయాంక్‌కుమార్ డీఈఓ, డా॥ సురేంద్ర కమార్ బుక్తి, ఏడ్వార్డ్ పాల్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానాచార్యలు డా॥ ఈశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, చరిత్ర, పర్యావరణం మొత్తం సమాజాభివృద్ధికై బాధ్యత గత పౌరులుగా మా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నేదే మా పాఠశాల విజన్, మిషన్ అని తెలిపారు. విద్యార్థులు తమ బాధ్యతను గుర్తించి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తమ ప్రసంగంలో తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీలక కేసులన్నిటిలో నేరగాళ్లకు శిక్షలు పడాల్సిందే

## ● శిక్షల శాతం పెంపుదలపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జంట నగరాల పరిధిలో నమోదవుతున్న కీలక కేసుల్లో నేరగాళ్లకు పడుతున్న శిక్షల శాతాన్ని మరింత పెంచే విషయమై కొత్వాల్ ఆనంద్ పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం సమీక్షించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసులసహా అన్ని కీలక కేసుల్లో నేరగాళ్లకు కచ్చితంగా శిక్షలు పడాల్సిందేనని అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు, న్యాయవ్యవస్థలో భాగంగా వున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో మరింత సమ న్వయం చేసుకోవాలని ఆయన కోరారు.
పోలీసు అధికారులు కేసుల నమోదు వరకే పరిమితం కాకూడదని, విచారణను వేగవంతం చేయడంతోపాటు అన్ని ఆధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచాలని, అప్పుడే నేరగాళ్లకు శిక్షలు పడతాయన్నారు. ముఖ్యంగా పోక్సో, ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, డ్రగ్స్ కేసుల విషయంలో కేంద్ర హోం శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.
సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఎఆర్ శ్రీనివాస్, సిసిఎస్ జాయింట్ సిపి గజారా వు భూపాల్, ఉత్తర, దక్షిణ, మధ్య, తూర్పు మండలాల డిసిపిలు చందనాదీప్తి, సాయి చైతన్య, రాజేష్‌చంద్ర, సునిల్‌దత్‌లతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శైలజ, సాంబశివరెడ్డి, దుర్గాజి తదితరులు పాల్గొన్నారు.



శిక్షల శాతం పెంపుదలపై పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్

# గాంధీజీ స్ఫూర్తితో మా తాత నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తమ ఫ్యామిలీలో కూడా గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేశారంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌లో చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ ఒక ఫొటోను షేర్ చేశారు. ఈ సందర్భంలో ఫొటోలో ఉన్నది తాతయ్య (తల్లి తరఫు) జె.కేశవరావు అని వెల్లడించారు. ఈ సందర్భంగా పలు వివరాలను వెల్లడించారు. గాంధీజీ బోధనలతో ఉత్తేజం పొంది తెలంగాణ తిరుగుబాటు ఉద్యమంలో 1940లో నిజాంకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు సమరయోధిగా గుర్తింపు ఇచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నాయకులు ఎంతమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్నారన్నారు. వారికి సంబంధం లేని విషయాలను కూడా తమదని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారన్నారు. కాగా ఈ ఫొటోలో కెటిఆర్, కవిత, ఎంపి సంతోష్‌లు ఎలా ఉన్నారో చూడవచ్చు.

### గండిపేట పార్కు ప్రారంభానికి సిద్ధం: ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

:హైదరాబాద్ నగర శివారుల్లోని గండిపేట జలాశయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈ పార్కులో యాంఫీ థియేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. గండిపేట పార్కును అద్భుతంగా తీర్చిదిద్దిన అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ అరవింద్‌కుమార్‌కు, హెచ్‌ఎండిఏ బృందానికి మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. అందరమైన హైదరా బాద్ నగరానికి ఈ పార్కు మరింత శోభను తీసుకుని వస్తుందని కెటిఆర్ ట్వీట్ చేశారు. గండిపేట పార్కును 5.50 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చి దిద్దారు. రూ.35.60కోట్ల వ్యయంతో పార్కును ఏర్పాటు చేశారు. సెంట్రల్ పెవిలియన్, టికెటింగ్ కౌంటర్‌లు, ఎంట్రెస్‌ప్లాజా, వాక్‌వేస్, ఆర్ట్ పెవిలియన్, ఫ్లవర్ టెర్రస్, పిక్‌నిక్ స్పేసెస్, ఓపెన్‌ఎయిర్‌థియేటర్, ఇన్నర్ యాక్సెస్‌రోడ్, కిడ్స్‌ప్లే ఏరియా, ఫుడ్‌కోర్టులను రూ.35.60కోట్లతో నిర్మించారు.

# డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** డెంగ్యూతో ఇంటర్ విద్యార్థిని మృతిచెందిన సంఘటన శనివారం పెద్దశంకరంపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ప్రియాంక కాలనీకి చెందిన కోట మానస (17), గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. శనివారం పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొగా రక్తకణాలు బాగా తగ్గినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మానసను సంగారెడ్డి లోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మానస మృతి చెందింది. పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగి పనిచేస్తున్న కోట సాయిలు, ఉమలకు ముగ్గురు సంతానం. ఇందులో 2 కుమార్తెలు, 1 కుమారుడు ఉన్నారు. మృతురాలు మానస స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది.



మానస (ఫైల్)

# 16న మల్టీప్లెక్స్‌ల్లో రూ.75కే సినిమా

### 4వేల కంటే ఎక్కువమంది వచ్చే థియేటర్లకే ఈ ఆఫర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మల్టీప్లెక్స్‌లో సినిమాను చూడాలని చాలా మంది ప్రేక్షకులు కోరుకుంటారు. అయితే ప్రస్తుతం ఉన్న టికెట్ రేట్లకు భయపడి మల్టీప్లెక్స్‌ల్లో సినిమా చూసేందుకు ప్రేక్షకులు ధైర్యం చేయడం లేదు. అలాంటి వారందరికీ మల్టీప్లెక్స్‌లో తక్కువ ధరకు సినిమా చూపించాలని మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఐఏ) నిర్ణయించింది. ఈ నెల 16వ తేదీన నేషనల్ సినిమా డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న మల్టీప్లెక్స్‌లలో టికెట్ రేటును 75 రూపాయలతోనే ప్రేక్షకులు సినిమా చూసేందుకు వీలును కల్పిస్తున్నట్లు ఎంఐఏ ప్రకటించింది. ఈ క్రమంలో హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో ఉన్న పీవీఆర్, ఐనాక్స్, ఏషియన్ వంటి మల్టీప్లెక్స్ థియోటర్లలో ఈ డిసౌంట్ రేటును అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ ఒక్క రోజు మాత్రమే తగ్గింపుతో పాటు, 4 వేల కంటే ఎక్కువ మంది సినీ ప్రేక్షకులు వచ్చే థియేటర్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

# కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్ధాలే : మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌వి అన్నీ అబద్దాలేనని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి విమర్శించారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి కార్యా లయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో సాగు పెట్టుబడిని రెట్టింపు చేశారని, ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నడ్డి విరచారన్నారు. పిఎం కిసాన్ నిధి కింద ఇచ్చే 6 వేల రూపాయలు రాష్ట్రంలో 33 వేల మంది రైతులకే ఇస్తున్నారని చెప్పారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామన్న మోదీ ఇప్పుడు దాని ఊసెత్తడం లేదని విమర్శించారు. వరి ధాన్యాన్ని కొనుగోలుకు తిరస్కరించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్వామినాధన్ సిఫారసుల మేరకు మద్దతు ధరలు ఇస్తామని, 60 యేళ్లు దాటిన రైతుకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు.

# బొగ్గు టెండర్ల నుండి వైదొలగిన అదానీ గ్రూప్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఎపి జెన్‌కో) బొగ్గు కొనుగోలు టెండర్ల ప్రక్రియ నుండి అదానీ గ్రూప్ తప్పుకుంది. గతంలో జారీ చేసిన మూడు టెండర్ల ప్రకటనల్లో కీలకంగా వ్యవహరించిన అదానీ సంస్థ ఇప్పుడు తప్పుకోవడంతో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్, చెట్టినాడు సంస్థలు పోటీ బిడ్‌లు దాఖలు చేశాయి. రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి సంస్థ (ఎపిపిడిసిఎల్) పిలిచిన టెండర్లకు చెట్టినాడు ఒక్కటే బిడ్ వేసింది. 31 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు రాష్ట్ర విద్యుత్ ఉత్పతిత సంస్థ రెండు వేర్వేరు టెండరు ప్రకటనలు జారీ చేసింది. సాంకేతిక బిడ్‌లను అధికారులు తెరవగా, ప్రైస్ బిడ్‌ను ఈ నెల 5వ తేదీన తెరవ నున్నట్లు ఎండీ శ్రీధర్ తెలిపారు. జెన్‌కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు 18 లక్షల మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి 13 లక్షల మెట్రిక్ టన్నుల మేర బొగ్గును కొనుగోలు చేయాలని ఎపి జెన్‌కో నిర్ణయించింది. ఈ సారి ఈ టెండెండర్లలో ట్రైడెంట్ కెంఫర్ లిమిటెడ్ కొత్తగా పోటీలోకి రావడం విశేషం.



# భారత్, బోట్స్‌వానాల మధ్య అగ్రికల్చర్, టూరిజం విస్తరణ

### ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు హైదరాబాద్ వేదిక: రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** భారత్, బోట్స్‌వానాల దేశాల మధ్య అగ్రికల్చర్, టూరిజం, వ్యాపార వాణిజ్య సంబంధాలు విస్తరించడంతోపాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరిచేందుకు సమ్మిట్‌లు దోహపదపడతాయని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం నగరంలోకి ఒక హోటల్‌లో ఇండియా–బోట్స్‌వానా సమ్మిత్ ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హైకమిషనర్ గిల్బర్ట్ షిమానే మంగోలేతోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా హానరరీ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది శెట్టి ఉదయ్‌సాగర్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా హైకమిషనర్ మాట్లాడుతూ ఆఫ్రికా ఖండంలోని దిగువ తూర్పున ఉన్న దేశం బోట్స్‌వానా అని, ఇక్కడ గ్రేట్ సఫారీ, వైల్డ్‌లైఫ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రిపబ్లిక్ ఆఫ్ బోట్స్‌వానా హానరరీ కౌన్సిల్‌గా నియమితులైన ఉదయ్‌కుమార్‌సాగర్‌ను అభినందించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేందుకు హైదరాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెరిక సురేష్ హైకమిషనర్‌కు ముత్యాలహారాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత దాసోజు శ్రవణ్, ఆర్‌టిసి ఎండి సజ్జనార్, సినీనటుడు సుధీర్ పాల్గొన్నారు.

### అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకుంటే జనం క్షమించరు: లక్ష్మణ్

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుంటే టిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు క్షమించరని బిజెపి పార్లమెంటరీ కమిటీ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన మీడియా మాట్లాడుతూ సెప్టెంబరు 17ను పెరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారా? లేదా అనేది ఆయన విజ్ఞత అని తెలిపారు. ఎంఐఎం ఒత్తిడితోనే విమోచన దినోత్సవాన్ని కెసిఆర్ టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి పరిమితం చేశారన్నారు. ఎనిమిదేళ్లుగా సెప్టెంబరు 17ను ఎందుకు నిర్వహించడం లేదో కెసిఆర్ తెలంగాణ ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ తీరు వలన అమరుల కుటుంబాలు క్షోభిస్తున్నాయన్నారు.

# అవకాశవాద రాజకీయం చేస్తున్న టిఆర్‌ఎస్, బిజెపి: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్‌ఎస్, కేంద్రంలో బిజెపిలు ప్రజల మనోభావాలను పట్టించుకోవడం లేదని, కానీ పచ్చి అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నాయన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంరు 17న అధికారికంగా నిర్వహిస్తామని వీళ్లు ఏరోజు చెప్పలేదన్నారు. నేనంటే నేనని పోటీ పడుతున్నాయని, పచ్చి అవకాశవాద రాజకీయాలకు పాల్పడతున్నాయన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు

# మునుగోడులో గౌడ సామాజిక వర్గానికే టికెట్ కేటాయించాలి

### మోకుదెబ్బ జాతీయ కమిటీ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మునుగోడులో అత్యధిక ఓటర్లు కలిగిన గౌడ సామాజిక వర్గానికే అన్నిపార్టీలు టికెట్లు కేటాయించాలని అలాగే ఆష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందే కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అలాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నజిల్లా మార్చాలని గౌడజనహక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ అధ్యక్షతన జాతీయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కేటాయించిన ఆత్మగౌరవ భవనాలు అన్ని నిర్మాణాలు కొనసాగుతుంటే గౌడ ఆత్మగౌరవ భవనం పనులు ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించి సొసైటీ లేదా పబ్లిక్ ట్రస్ట్ గా మార్చాలన్నారు.
అలాగే కల్లుగీత వృత్తికి ఇన్సూరెన్స్ మెడికల్ నిబంధనలను వెంటనే తొలగించి రైతుభీమాలాగా అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ట్యాంకబండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని పెండింగ్ లైసెన్స్‌లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్య క్షులు పల్లె ఉపేందర్‌గౌడ్, కోశాధికారి బాలమల్లేశంగౌడ్, రాష్ట్ర నాయకులు కిరణ్‌గౌడ్, మమతా గౌడ్, నిర్మలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం ఘనంగా చేపట్టాలి

## ● సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సెప్టెంబరు 17న తెలంగాణ రాచరిక పాలల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన రోజు అని, బ్రిటీష్ రాచరిక పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే 1948 సెప్టెంబరు 17న హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం రాచరిక పాలన నుంచి స్వాతంత్ర్యం వచ్చిందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్‌నెహ్రూ, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకున్నారన్నారు. దేశంలో స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు యేడాదిపాటు జరిగినట్లే తెలంగాణలో కూడా యేడాదిపాటు తెలంగాణ విలీన వజ్రోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలన్నారు.
ఈ తెలంగాణ విలీన వజ్రోత్సవాల సందర్భంగా నెహ్రూ, పేటల్‌లతోపాటు తెలంగాణ విముక్తి పోరాటం చేసిన స్వామి రామానందతీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పివి నర్సింహారావు, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలమ్మ తదితర నిజం వ్యతిరేక తెలంగాణ విముక్తి పోరాటంలో ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గౌరవించుకునేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. యేడాదిపాటు వారి పోరాటాలు, త్యాగాలపై నేటి యువతరానికి గుర్తు చేసేవిధంగా స్ఫూర్తినిచ్చే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ త్యాగధనుల వారసులను గుర్తించి వారిని తగిన విధంగా సన్మానాలు చేపట్టాలన్నారు.

### ఎన్నికల్లో లబ్ధి కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహణ: విహెచ్

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఎన్నికల్లో లబ్ది కోసమే బిజెపి తెలంగాణ విమోచన దినం నిర్వహిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల తరువాత బిజెపికి విమోచన దినం ఎందుకు గుర్తుకు వచ్చిందన్నారు.
బిజెపి, టిఆర్‌ఎస్‌ల మధ్య సంబంధాలు బాగున్నప్పుడు విమోచన దినం నిర్వహించాలనిపించలేదా? అని నిలదీశారు. చిత్తశుద్ది ఉంటే టిఆర్‌ఎస్ అవినీతి అక్రమాలు బయటపెట్టి, వాళ్లను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ అయినా నెరవేరిందా అన్నారు. జెపి, టిఆర్‌ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ డ్రామాలు చేస్తున్నారన్నారు. సెప్టెంబరు 17న ఈ రెండు పార్టీలు చేస్తుందన్న నాటకంలో భాగమే అన్నారు. అమాయక ప్రజలను మోసం చేసేందుకు బిజెపి కొత్త డ్రామాలను తెర లేపుతుందన్నారు. అన్ని రంగాల్లో ధరలను పెంచడం తప్ప ప్రధాని ఒక్క మంచి పనికూడా చేయలేదన్నారు.

# తెలుగు భాషను గౌరవించుకుందాం

## ● భరతశర్మ అష్టావధానంలో వక్తలు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** అవధాన బాలభాస్కర బిరుదాంకితుడు ఉప్పల ధడియం భరతశర్మ చేసిన అష్టావధానం ఆహుతులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. తెలుగుభాష సాహితీప్రియులందరు వేసిన పలుప్రశ్నలను గద్య, పద్యరూపం సహా పలు చంపకమాల, ఉత్పల మాలల ద్వారా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మ అందరి మన్ననలు పొందారు. శనివారం నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ సైన్సెస్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ అష్టావధానం కార్య క్రమానికి కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, అవధానం సంధానకర్తగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహరించారు. కేశవ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె.సోమేశ్వరరావు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా.. పృచ్ఛకుల్లో వద్దూరి ఆంజనేయులు (నిషిద్ధాక్షరి అంశం) పైన, వెలుదండ సత్యనారా యణ (సమస్యా పురాణం), గొడవర్తి సంధ్య (దత్తపది) ఎన్.శివప్రసాద్ (వర్ణన), గోనకొండ సుబ్రహ్మణ్యం (న్యస్తాక్షరి), కెఎల్ అన్నపూర్ణ (ఆశువు), ఆచార్య వేణు(వార గణనము), జి.మల్లికార్జున్‌రెడ్డి (అప్రస్తుత ప్రసంగం)లు పాల్గొని అష్టావధానాన్ని మరింతగా రంజింపజేశారు. ఈ సందర్భంగా కేశవ స్మారక శిక్షాసమితి అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ అష్టావధానం తెలుగు భాష నుడికారాలతో ముడిపడి ఉందన్నారు. ఇది మనిషి మెదడుకు మరింతగా పదును పెడుతుందన్నారు. ముఖ్యంగా ప్రచ్ఛకుల ప్రశ్నలు, వ్యంగ్యాలు, అసందర్భాలు అన్నీ కలగలిపి ఒక విశేషమైన రూపాన్ని ఇవ్వడం ఉప్పల ధడియం భరతశర్మ వంటి చిన్నారులకు ఆశామాషీ అంశం కాదన్నారు. వేరే భాషల్లో ఈ అవధాన ప్రక్రియ వేరు.. మన తెలుగుభాషలో అవధాన ప్రక్రియ వేరన్నారు. తెలుగుభాష అవధానంలో పెద్ద మహాసాగరాన్ని కూడా చిన్నకుండలో చూపమంటారని, అవధానం అంటే అదే అని అన్నారు. అంతకుముందు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పదహారేళ్ల చిరు ప్రాయంలోనే తెలుగుభాషపై గట్టిపట్టు సాధించి అలవోకగా అష్టావధానం చేస్తున్న ఉప్పల ధడియం భరతశర్మ నేటితరం యువతకు ఆదర్శనీయమైన బాలుడని అన్నారు. 16 యేళ్ల చిరుప్రాయంలో ఉన్న భరతశర్మను చూస్తుంటే ఎవరికైనా ముచ్చటగొల్పక తప్పదన్నారు. తెలుగు భాషను, నుడికారాన్ని గౌరవించుకునే సంస్కృతి మన తెలుగువారికే తప్ప మరో కరికి ఉండదన్నారు. పృచ్ఛకుల ప్రశ్నల ద్వారా అవధానంలో కొత్తకొత్త ప్రయోగాలు చేస్తుంటేనే తెలుగుభాషకు మరింత గౌరవం పెరుగుతుందని కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అందుకే నేటితరం చిన్నారులకు తెలుగుభాషను నేర్పాలని, ఆ భాషను గౌరవించేలా చేయాలని అష్టావధానం సంధానకర్త డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి సూచిం చారు. కాగా ఈ సందర్భంగా అష్టావధానం చేసిన ఉప్పల ధడియం భరతశర్మను ఘనంగా సన్మానం చేశారు.



# కౌలు రైతులకు రుణఅర్హత కార్డులు ఇవ్వాలి

### 317 జిఒ ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

### ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఎం నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి శనివారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావును ప్రగతిభవన్‌లో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలురైతులున్నారని.. వారి ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం భూమి సాగవుతుందని.. వారందరికీ 2011 కౌలురైతుల చట్టం ప్రకారం రుణార్హత కార్డులను ఇవ్వాలని కోరారు. అలాగే 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇప్పటి వరకు 13 లక్షల ఎకరాలకుగానూ 3.5 లక్షల మంది హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని.. సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత 8 సంవత్సరాల నుంచి వ్యవసాయ కార్మికుకు కనీస వేతనాల జీవో సవరించలేదని .. రోజు కూలీ రూ. 600 ఉండేవిధంగా వెంటనే జీవోను సవరించాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. జీవో నంబర్ 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని.. ఉపాధ్యా యులకు బదలీలు, పదోన్నతులు చేపట్టి.. ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలన్నారు. ధరణి పోర్టల్‌లో సవరణలు చేసి.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిఎంను కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. సిపిఎం నేతలు సమర్పించిన సమస్యలు అన్ని న్యాయమైనవేనని.. పోడుభూముల సమస్యలను త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీఎం కేసీఆర్ చెప్పినట్టు సీపీఎం నేతలు తెలిపారు.

# దొడ్డిదారి ప్రమోషన్లతో నిరుద్యోగులకు తీరని అన్యాయం

## ● గ్రూప్-2 పోస్టులను 2వేలకు.. గ్రూప్-4 పోస్టులు 25వేలకు పెంచాలి

## ● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డిదారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి గ్రూ2 పోస్టులు 2వేలకు ..గ్రూప్ 4పోస్టులు 25వేలకు పెంచాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్2 సర్వీసుల్లో 24 ప్రభుత్వ శాఖల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 12 ప్రభుత్వశాఖల పోస్టులను మాత్రమే నోటిఫై చేశారని అందులోనూ పోస్టులను కూడా పూర్తి స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద నోటిఫై చేయకుండా పాక్షికంగా నోటిఫై చేశారన్నారు. ముఖ్యంగా సాంఘీక సంక్షేమశాఖలో ఏఎస్‌డబ్లూఓ, బిసి సంక్షేమశాఖలో ఏబిసిడబ్లూఓ, గిరిజన శాఖలో ఏటిడబ్లూఓ ఇలా 12 ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్2 సర్వీస్ పోస్టులను నోటిఫై చేయలేదన్నారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను లెక్కించడంలో కొంందరు ఉన్నతాధికారులు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గత ఆరుసంవత్సరాలుగా ఎంతమంది రిటైర్డ్ అయ్యారు ? ఎంతమంది ప్రమోషన్లు పొందారు ? కొత్త పోస్టులు ఎన్ని సృష్టించబడ్డాయనే లెక్కలు లేకుండా పోయాయన్నారు. జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25లక్షల మంది డిగ్రీ, పి,జి ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో చదివిన విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారన్నారు. కావున అధికారులు ఖాళీగా ఉన్న అన్నిపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, పగిళ్ల సతీష్, సి.రాజేందర్, టి.ఆర్ చందర్, శివకుమార్, దీపికా బిల్లా, బత్తుల మల్లేష్‌యాదవ్, భాస్కర్ ప్రజాపతి,నిఃల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన సూర్యనారాయణ

పాలకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



భావితరాలకు ఉత్తమ పౌరులుగా, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఒకే ఒక్క ఉపాధ్యాయునికే వుంది. అటువంటి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారు ఈ మాస్టర్. ఉత్తమ బోధన అందించడమే కాకుండా తాను పనిచేస్తున్న పాఠశాలలకు మౌళిక సదుపాయాల కల్పన, నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు అందించడమే కాకుండా అత్యవసర సమయంలో తనకు తోచిన వైద్య అవసరాలను కూడా తీర్చడం ఈయన నైజం. ఎన్నో మార్లు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, ప్రశంసాపత్రాలు కైవసం చేసుకున్నారు. అయితే ఈ యేడాది రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై పలువురి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. 2022 ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన ఈయన పేరు గోగుల సూర్యనారాయణ. ఈయన స్వగ్రామం పాలకొండ మండలం ఎన్.కె.రాజపురం. సూర్యనారాయణ మాస్టారు 2002లో ఉపాధ్యాయవృత్తిలో చేరారు. మొట్టమొదటిగా భామిని మండలంలో భామిని కాలనీ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా వృత్తిలోచేరారు. ఈ పాఠశాలలో 14 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే తన ప్రతిభతో చక్కటి బోధనను అందించి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుని 105మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు శ్రమించారు. ప్రస్తుతం ఇదే పాఠశాల ఒక మోడల్ ప్రైమరీ పాఠశాలగా పేరొందింది. ఇక్కడ గిరిజన పిల్లలకు ప్రతి ఏడాది తన సొంత ఖర్చులతో బట్టలు, పుస్తకాలు, పెన్నులు, వైద్య అవసరాలు తీర్చేవారు. తరువాత 2009లో పాలకొండ మండలం వాటపాగు పాఠశాలకు బదిలీపై వచ్చి అక్కడ తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో పాఠశాల రూపురేఖలనే మార్చేశారు. పాఠశాలలో వాల్‌పెయింట్స్, రన్నింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే సుమారు ఎకరా స్థలాన్ని ఆటస్థలముగా మార్చి జిల్లాలో ఒక ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దడంలో ప్రధాన భూమిక వహించారు. పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహం, సర్వేపల్లి రాధాక్రిష్ణ విగ్రహాలను ఏర్పాటు చేయడంలో సహకరించారు. అలాగే 2017లో పాలకొండ మండలం ఓని పాఠశాలకు బదిలపై రావడం జరిగింది. ఈ పాఠశాలను కూడా తనవంతు కృషి చేస్తున్నారు. ఈయన స్నేహితుడు సురేష్‌కుమార్ సహాయంతో పాఠశాలకు రంగులు వేయించి సరికొత్త కాంతులు నింపారు. అలాగే ఎనిమిదోతరగతి విద్యార్థులకు ఆంగ్ల నిఘంటువులను సొంత నిధులతో అందించారు. ఈయన సిసిఆర్‌టి న్యూఢిల్లీ వారి సహకారంతో హైదరాబాద్ పప్పెట్రీ వర్క్‌షాప్, మాడ్యూల్ రైటింగ్, చర్యాత్మక పరిశోధనలో పాల్గొన్నారు. 2002 సూర్యనారాయణ పనిచేసే భామిని పాఠశాల ఉత్తమ స్కూల్‌గా ఎంపికకగా, 2003లో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2005లో ఎస్సీ ఈఆర్‌టి డైరెక్టర్‌తో సన్మానం, 2007లో విశాఖ మేయర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం, 2009లో గురుదేవోభవ, 2010లో ఆచార్యదేవోభవ, 2010లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్, డిఇఒ ఎల్.వైకుంఠరావు చేతల మీదుగా అందుకోవడం జరిగింది. మరలా ప్రస్తుతం 2002 రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా కైవసం చేసుకున్నారు. ఇంతటి ఘనత సాధించిన సూర్యనారాయణ మాస్టారును మండల విద్యాశాఖాధికారి, ఓని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, వైస్ ఎంపిపి కనపాక సూర్యప్రకాష్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## సంక్షేమ ఫలాలు అందించడంలో అలసత్వం వద్దు

### కమిషనర్ రామారావు

పాలకొండ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



సంక్షమ పథకాలు అందించడంలో అలసత్వం విడనాడాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరు నిబద్ధతో పనిచేయాలని పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ నడిపేన రామారావు సచివాలయాల సిబ్బందికి క్లాస్ పీకారు. శనివారం నీలమ్మకాలనీ సచివాలయ అడ్మిన్‌లు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సర్వీసులు సరైన సమయంలో పరిష్కరించాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎ వెల్లకుండా చూడాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ విధానం పాటించాలని అలాగే వాలంటీర్లు ప్రతి ఒక్కరు వారానికి 3 రోజులు బయోమెట్రిక్ వేయాలన్నారు. ఆ ప్రకారమే జీతాలు చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ విభాగాన్ని సక్రమంగా నిర్వర్తించాలని, ప్రజలకు అందుబాటులో వుండాలని, వారితో మమేకమై సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో విఆర్ఒ ధనలక్ష్మి, అడ్మిన్‌లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో కంటే అన్నదానం మిన్న

### ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీనివాసరావు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని ఎస్ఎంపురంలో వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సూర శ్రీనివాసరావును గ్రామస్తులు, యువత పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండేళ్లుగా కరోనా కారణంగా వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించకపోవడం ఈ ఏడాది యువత పెద్దసంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి సమాజం పట్ల బాధ్యతగా మెలగాలన్నారు. ప్రజల విఘ్నాలు తొలగించి ప్రతి ఒక్కరు ఆనందంగా వుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరం కుటుంబ సభ్యుల వితరణ

శ్రీకాకుళం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



దివంగత మున్సిపల్ మాజీ చైర్మన్ అంధవరపు వరం జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ ట్రస్టుకు రూ.25వేలు వితరణను వరం కుటుంబ సభ్యులు శనివారం అందజేశారు. సత్యసాయిబాబా నిత్యాన్నదాన పథకంలో భాగంగా అన్నపూర్ణ ట్రస్టు ద్వారా సర్వజన ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని అందజేస్తున్న విషయం తెల్సిందే. ఈ కార్యక్రమం మరింత విజదయవంతం కావాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, నేహా, సింధులు అన్నారు. ఈ మేరకు ఆర్థిక సహాయాన్ని అన్నపూర్ణ ట్రస్టు నిర్వాహకులు గంగులు రమణబాబుకు అందించారు. కార్యక్రమంలో పిల్లల నీలాద్రి, సూరు శంకర్, పంతులు ప్రకాష్, కిల్లా ఫల్గుణరావు, కిల్లాన మాధవరావు, సత్యసాయి సమితి జిల్లా అధ్యక్షుడు లింగరాజు ఉన్నారు.

## బాహుదా జలాలను సద్వినియోగపర్చండి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు, ప్రజానీకానికి తాగునీరు అందించే బాహుదా జలాలను సద్వినియోగపర్చేలా చర్యలు తీసుకోవాలని ఒడిశా రాష్ట్ర గృహ నిర్మాణ మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఉషాదేవి రాణిని కోరారు. ఈమేరకు విశాఖపట్నంలో ఆమె నివాసంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ గౌరవపూర్వకంగా కలిసారు. రెండు రాష్ట్రాల మధ్య జరిగిన నీటి ఒప్పందం మేరకు గత ఏడాది ఆంధ్రా, ఒడిశా ముఖ్యమంత్రులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, నవీన్‌పట్నాయక్‌లు తీసుకున్న నిర్ణయం మేరకు నదీ జలాలు విడుదలయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిటీ దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ కూడా పాల్గొన్నారు.

## సీడాప్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



రాష్ట్ర ఉపాధికల్పన అభివృద్ధి శాఖ సొసైటీ (సీడాప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ నెల 4న ఆదివారం మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గస్థాయిలో జరిగే మేళాలలో వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

## 10న పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ద్విచక్ర వాహనాలు వేలం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 10న పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో వేలం వేయనున్నట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు. ఏడు వాహనాలను వేలం పాట నిర్వహించేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పలాస యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పాట దక్కిన వ్యక్తిదారులకు పాటలో మినహాయింపు ఇస్తామని పాట దక్కని వారికి నగదు తిరిగి చెల్లిస్తామని చెప్పారు. పాట దక్కిన వారు జీఎస్‌టితో సహా చెల్లించాలని పాట దక్కించుకుని మిగతా నగదు చెల్లించిన వారికి డిపాజిట్ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయబడుతుందని తెలిపారు.

## 10వ తేదీ లోగా ఈక్రాప్ నమోదు చేయాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ఈ నెల 10వ తేదీ లోగా ఈక్రాప్ నమోదు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.త్రినాథస్వామి కోరారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ సహాయకులతో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిఎం కిసాన్ ఇకెవైసి 7వ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సోంపేట అసిస్టెంట్ డైరెక్టర్ జగన్మోహన్‌రావు, వ్యవసాయాధికారులు బి.నర్సింహమూర్తి, ఎం.శ్రీనివాస్‌బాబులు పాల్గొన్నారు. అంతకుముందు కొఠారి, శాసనాంలో వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి ఈక్రాప్ నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దుక్క ధనలక్ష్మి, కారంగి త్రినాధ్‌లు, సునీత, దీక్షిత్‌లు పాల్గొన్నారు.

## సితారతో కలిసి టీవీషోలో కనిపించనున్న సూపర్‌స్టార్ మహేష్‌బాబు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రెండుబ్లాక్ బస్టర్ లాంచ్ ఎపిసోడ్స్ ద్వారా 10 కంటెస్టెంట్ జోడీలను వీక్షకులకు పరిచయం చేసిన ఛానల్ ఇప్పుడు కాంపిటీషన్ ఫేస్‌ను ప్రారంభించనుంది. సూపర్‌స్టార్ మహేష్‌బాబు కాంపిటీషన్ ఫేస్‌ను 'ఫ్లాగ్ ఆఫ్' చేయబోతుండడగా తన కూతురు సితారతో కలిసి మొదటిసారి ఒక రియాలిటీ షోలో కనిపించనున్నారు. ఈ షోలో పాల్గొంటున్న ప్రతిభావంతులైన పోటీదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ కళలను నెరవేర్చుకేనే దిశగా అడుగులు వేస్తారని, అదే విధంగా ఈ షోకి తమను ఆహ్వానించిన జీ తెలుగుకి ప్రత్యేక ధన్యవాదాలు మహేష్‌బాబు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన సిఆర్‌పిఎఫ్ హవల్దార్

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని అక్కయ్యవలస గ్రామానికి చెందిన బి.అచ్యుతరావు సిఆర్‌పిఎఫ్‌లో హవల్దార్‌గా పని చేస్తూ ఆగస్టు 31న ఉద్యోగ విరమణ పొందారు. ఈయన 22 సంవత్సరాల పాటు దేశ సేవలో ఉన్నారు. పంజాబ్‌లో సిఆర్‌పిఎఫ్ అధికారులు ఈయనకు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ పొందిన రోజు స్వగ్రామం నుంచి సర్పంచ్ సుంకరి సుకన్య, జనార్ధనరావు తదితరులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవకు విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం

కొత్తూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలంలో పారాపురం, కౌసల్యాపురం, ఇరపాడుకు చెందిన ఎంపిపిఈఎస్ విద్యార్థులను దగ్గరలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో మెర్జ్ చేయాలన్న విద్యాశాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు పిల్లలను తరలిస్తున్న సమయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ ఆందోళనలు చేపట్టారు. ఇదే విషయమై పిల్లల తల్లిదండ్రులు పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా విద్యార్థుల యోగక్షేమాల దృష్ట్యా ఆమె తక్షణమే స్పందిస్తూ జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర, జిల్లా విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే అభ్యర్ధనను పరిశీలించిన అధికారులు మండలంలోని మూడు పాఠశాలలను యధావిధిగా ఆయా గ్రామాల్లోనే కొనసాగించాలంటూ మండల విద్యాశాఖాధికారికి సమాచారం అందినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మూడు పాఠశాలలు యధావిధిగా కొనసాగింపుకు స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి చూపించిన చొరవ, శ్రద్ధ పట్ల ఆయా పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జెడ్పీహెచ్ స్కూల్ ఎంపిడిఓ పరిశీలన

సంతకవిటి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మండలంలో సిరుపురం గ్రామంలో జెడ్పీహెచ్ స్కూల్‌ను ఎంపిడిఓ పరిశీలించడం జరిగింది. వంటలు ఎలా ఉన్నాయో చూడడం జరిగింది. అందరికీ సరిపడేటట్లు భోజనం వడ్డిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు రుచికరంగా వండి పెట్టాలని ఆయన సూచించారు. అలాగేనాడు నేడు పనులు ఎలా ఉన్నాయో చూడడం జరిగింది. గ్రామ సచివాలయంని కూడా పరిశీలించారు. ప్రతి ఒక్కరు పంట నమోదు చేశారో లేదో చెప్పడం జరిగింది. ఏ ఒక్కరు ఉండిపోయినా తర్వాత ఇబ్బంది పడతారని చెప్పడం జరిగింది.

## మహారాజ్ హాస్పిటల్‌కి వెళ్లి పెన్షన్ అందజేత

రేగిడి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్రత



మండలం మంగళపేట గ్రామానికి చెందిన క్లస్టర్ నెంబరు 9 గ్రామ వాలంటీర్ బూరాడ తులసి అదే గ్రామానికి చెందిన బోనెల దుర్గారావుకు విజయనగరం మహారాజ హాస్పిటల్‌కు వెళ్లి పెన్షన్ అందజేశారు. బోనెల దుర్గారావుకు అనారోగ్యం కారణంగా విజయనగరం మహారాజ హాస్పిటల్‌కు తీసుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న వాలంటీర్ తులసి విజయనగరం వెళ్లి దుర్గారావుకు పెన్షన్ అందజేశారు. హాస్పిటల్‌కు వచ్చి పెన్షన్ అందజేయడం పట్ల దుర్గారావు, వారి కుటుంబ సభ్యులు గ్రామ వాలంటీర్ తులసికి కృతజ్ఞతలు తెలిపారు.

## బైక్‌తో విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు మృతి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పాలనాయుడుపేట సమీపంలో రొయ్యల చెరువు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. మూలపేట గ్రామానికి చెందిన దారపు రామారావు (35) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై నౌపడ నుంచి మూలపేట వెళ్తుండగా మార్గమధ్యంలో పాలనాయుడుపేట సమీపంలో విద్యుత్ స్తంభానికి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ రామారావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కూలి పనులు చేసుకుంటున్న మృతుడు రామారావుకి భార్య అచ్చమ్మ, ఇద్దరు ఆడపిల్లలు అఖిల, రమ్య ఉన్నారు. అలాగే తల్లిదండ్రులు గురువులు సరోజిని కూడా ఉన్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. నౌపడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఎస్ఎఫ్ అధికారికి ఘనస్వాగతం పలికిన ప్రజలు

కంచిలి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



భారత బిఎస్ఎఫ్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం పలికారు. కంచిలి మండలం గొల్లబెలగాం గ్రామానికి చెందిన తొంప రామారావు అనే వ్యక్తి బిఎస్ఎఫ్‌లో విధులు నిర్వహించి పదవీ విరమణ కావడంతో మొదటిసారిగా సోంపేట రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. బిఎస్ఎఫ్‌లో 21 సంవత్సరాలు ఉద్యోగం చేశాడు. ఈయన ఉద్యోగ సమయంలో ఒడిశా మల్కన్‌గిరిలో నక్సలైట్లుతో విరోచితంగా పోరాడాడు. ఆ సమయంలో కాలికి బలమైన గాయాలయ్యాయి. అయినా దేశం మీద ఉన్న ప్రేమతో తిరిగి ఉద్యోగంలో చేరిన వెంటనే కాశ్మీర్‌లో మిలిటెంట్లుతో పోరాటం చేసి విజయం సాధించాడు. ఇతనికి కంచిలి, శ్రీరాంపురం, జాడుపూడి, జి.బెలగాం గ్రామస్తులు, స్నేహితులు బాజాభజంత్రీలతోఊరేగిస్తూ ఇంటికి తీసుకెళ్లారు. ఇతనికి చేసిన సన్మానానికి రామారావు కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్ అగర్వాలా పూలమాల వేసి అభినందించారు.

## పేద విద్యార్థుల పాలిట వరం శ్రీచింతామణి ట్రస్టు

కవిటి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:



పేద విద్యార్థుల పాలిట వరంగా శ్రీ చింతామణిచారిటబుల్ ట్రసు ట హైదరా బాబు(కవిటి)అంటూ ఘంటా పథంగా చెప్ప వచ్చు. ఇటీవల కాలంలో ఉద్దానం ప్రాంతంలో ఉత ్తమ విద్యార్థులుగా వెలుగొంది ఆర్థిక స్థోమత అంతంత మాత్రముగా ఉన్న విధ్యార్థులకు కల ్పతరువుగా శ్రీచింతామణి చారిబుల్‌ట్రస్టు హైదరాబాద్(కవిటి)వారి నిలిచారు. ఇప్పటికే పలువురు విద్యార్థులకు రెండు లక్షలకు పై చిలుక ఆర్థిక సహకారం అందించారు. అందులో బాగంగా శనివారంనాడు బచ్చల వాసుదేవ్(బల్లిపుట్టుగ) అలానే పత్రిపుట్టుగ బతకల ప్రసాద్‌లకు ఒక్కొక్కరికి 50వేల రూపాయిల చొప్పున కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆర్థిక సహకారం అందించారు. అలానే ఈ విద్యార్థులు ఉత్తమ చదువులకు కూడా భవిష్యత్తులో భరోసాగా నిలుస్తున్నారు శ్రీచింతామణి చారిటబుల్ ట్రస్ హైదరాబాద్(కవిటి)వారు. ఈ కార్యక్రమములో మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, పెద్దలు పొల్లాయి ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ పేడాడ రాజేశ్వరరావు, బెందాళం మల్లేశ్వరరావు, బాలక శ్రీనివాసరావు, గొండ్యాల విష్ణుమూర్తిలతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అవసరం

### సర్పంచ్ శ్రీరాంప్రసాద్

కవిటి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త



విధ్యార్థులకు విధ్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమములో పోటీ తత్వంలో ఎంతో అవశ్యకతం అంటూ బొరివంక సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్ అన్నారు. ఈమేరకు శనివారంనాడు మండలం బొరివంక గ్రామములో వినాయచవితి ఉత్సవాలను 40ఏళ్ళుగా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న సంద ర్భముగా ఈ ఏడాది విఘ్నేశ్వర మట్టి విగ్రహాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను రౌళీ జీవన్(నవ దాన్యాలతోచేసిన వినాయక విగ్రహం)అలానే ద్వితీయ బహుమతి బిసాయి నవీన్, తృతీయ బహుమతి బిసాయి ఇసాంత్‌లు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భముగా విజేతలకు సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఎంపిటిసి దుద్ది సతీష్, అలానే మాజీ ఎంపిటిసి బెందాళం విజయ క్రిష్ణ, ఉద్ధానం యూత్‌క్లబ్ అధ్యక్షులు లొట్ల దీనబందు, సీనియర్ పాత్రికేయులు మద్దిల కేశవరావులతోపాటు పాటు గ్రామపెద్దలు, యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి

### - కుమారునికి తీవ్రగాయాలు

రణస్థలం, సెప్టెంబరు 3ప్రభాతవార్త



విశాఖపట్నం సీటీ కొమ్మాదికి చెందిన భార్యభర్తలు బగాది షణ్ముఖరావు (55), విజయలక్ష్మి (48) రణస్థలం మండలంలోని పైడిభీమవరంసమీపంలో గల బ్రేడ్జిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. జెఆర్‌పురం ఎస్ఐ రాజేష్ తెలిపినవివరాల ప్రకారం మృతులు శ్రీకాకుళం జిల్లాలోని శ్రీముఖలింగంలో దేవాలయ దర్శించుకొనేందుకు తన కుమారునితో కలిసి కారుపై వెళ్లి దేవుని దర్శించుకొని తిరిగి విశాఖపట్నం వెళ్లున్న సమయంలో పైడిభీమవరం బ్రేడ్జిని కారు ఢీకోనడంతో ఈ ప్రమాదంసంబవించిందని ఈప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందగా కుమారునికి తీవ్రగాయాలైనట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న ఆయన తెలిపారు.

## ఆధ్యాత్మిక భావాలను పెంపొందించిన లక్షపత్రి పూజ

వీరఘట్టం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ప్రముఖ యజ్ఞ కర్త ఎస్.విఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో స్థానిక కూరాకుల వీధిలో శనివారం శ్రీకృష్ణా సేవా సంఘం నేతృత్వంలో భక్తులతో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించే విధంగా లక్ష పత్రి పూజను అత్యంత ఘనంగా నిర్వహించారు. యాజీ గారు ప్రత్యేకపూజలు నిర్వహించేందుకు విచ్చేసారంటే భక్తులలో భక్తి భావాలు ఉప్పొంగిపోతాయి. అటువంటి యాజీగారు ఆయన తండ్రి గారు గత 70 ఏళ్లగఆ లక్ష పత్రి పూజలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఎంతో ప్రాధాన్యమున్న లక్ష పత్రిపూజను ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని పురస్కరించుకుని జరుపుకోవడం ఆనవాయితీ. వివిధ రకాల పత్రులు కోసం రెండు రోజులు అడవుల వెంట తిరుగుతూ సేకరిస్తారు. ఈ పని ఎంతో కష్టంతో కూడుకున్నదైనప్పటికీ దైవబలంతో ఇష్టం సేకరించి ఆనందంగా పూజలు జరుపుతారు. యాజీ ఆధ్వర్యంలో 116 మంది దంపతులచే ప్రత్యేకంగా లక్ష పత్రి పూజను ఘనంగా జరిపించారు.

## రెండవ సిలెండర్ పొందండి... లక్కీడ్రాలో గెలుపొందండి

వీరఘట్టం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వీరఘట్టం శ్రీ వెంకటసాయి భారత్ ఏజెన్సీ వారు వినియోగదారులకు సరికొత్త ఆఫర్‌ను ప్రవేశపెట్టి ఆకట్టుకుంటున్నారు. అడిగిన వెంటనే రెండవ గ్యాస్ సిలెండర్ (డిబిసి)ని అందిస్తున్నామని మేనేజర్ అల్లాడ శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. అంతే కాకుండా లక్కి డ్రా ద్వారా ఉచిత బహుమతులను కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకటవ బహుతిగా మిక్సి, రెండవ బహుమతిగా గ్యాస్ స్టవ్, మూడవ బహుమతిగా కుక్కర్‌లను గెలుపొందిన వారికి అందివ్వనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవల్సిందిగా ఆయన కోరారు.

## సగటు వేతనం రూ.250 వచ్చేలా పనులు చేపట్టండి

ఆమదాలవలస, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం కూలీలకు 250రూపాయలు సగటు వేతనం వచ్చేలా క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలని, ఈ దిశగా అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వి.చిట్టిరాజు సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆమదాలవలస మండలంలో ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఆయన మండలాల సిబ్బందితో ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సగటు వేతనంలో జిల్లా వెనుకబడి ఉందని, దీనిని అధిగమించేందుకు ఇక ముందు చేపట్టే పనుల్లో కూలీలకు గరిష్ట వేతనం లభించే విధంగా పని ప్రదేశాలలో అవసరమైన మార్కింగ్ ఇచ్చి కూలీలతో పనులు చేయించాలని అన్నారు. పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని రైతులు గ్రామీణ ప్రజలకు ఉపయుక్తంగా ఉండే పనులను మాత్రమే చేపట్టాలని నిర్దేశించారు. ఉపాధి పనుల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలని కోరారు. ఈ సమావేశాల్లో ఎపిఓలు అప్పల నరసమ్మ, ఇసిలు జి.రాము, టెక్నికల్ అసిస్టెంట్లు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వంగరలో థ్యాంక్యూ సిఎం సార్

వంగర, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న సచివాలయం సిబ్బంది థ్యాంక్యూ సిఎంసార్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిపి ఉత్తరవెల్లి సురేష్‌ముఖర్జీ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపిటిసి, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది ముందుగా స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం మొదలు పెట్టారు. థ్యాంక్స్ సిఎం సార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపిపి యు.సురేష్ ముఖర్జీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విప్ ప్రతినిధి తెంటు జోగినాయుడు, వంగర మండల సచివాలయ సిబ్బంది, వైస్ ఎంపిపిలు కిమిడి ఉమామహేశ్వరరావు, పున్నాన సత్యన్నారాయణ, డైరెక్టర్లు బొంతు వెంకటరావు, నారాయణరావు, వంగర ఎంపిటిసి కనగల పద్మ, సర్పంచ్ కనగల భారతి, మద్దివలస సర్పంచ్ ఉత్తరవెల్లి గణేష్‌బెనర్జీ, ఎంపిడిఓ బిహెచ్ శంకరరావు, తహశీల్దార్ ఐజాక్, ఎంఇఓ వై.దుర్గారావు, డిప్యూటీ తహశీల్దార్ సుందరరావు, ఎంపిడిఓ సూపరింటెండెంట్ లోపింటి త్రినాధరావు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రతిభా స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు ఎంపిక

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



జాతీయ ప్రతిభా స్కాలర్‌షిప్ కోసం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు పలువురు విద్యార్థులు హాజరు కాగా వారిలో తంగి జగదీష్, నక్క ఉదయ్‌కుమార్, సాదు దేవి, పప్పు ప్రగ్యశ్రీ, పొందల భాగ్యశ్రీ, పేరిశెట్టి తేజేశ్వనిలు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఆరేళ్ల పాటు 12వేల రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం అందిస్తుంది. ప్రతిభ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామరాజు, వైసిపి నాయకులు దుర్గారావు, అట్టాడ కామేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన భవన సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని బమ్మిడి, నివగాం గ్రామ సచివాలయాల్లో నూతనంగా నిర్మాణమైన గ్రామ సచివాలయ మరియు రైతు భరోసా కేంద్ర భవన సముదాయాలను స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల సేవలు ఒకే చోట అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన బృహత్తర కార్యక్రమమే సచివాలయ వ్యవస్థ అని సేవల కోసం వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలతో కూడిన శాశ్వత భవన సముదాయాల కల్పనే ధ్యేయంగా సచివాలయ భవనాలు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఆమె వంశధార నదీతీర గ్రామమైన నివగాంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు సిహెచ్.సూర్యనారాయణ, బమ్మిడి సర్పంచ్ వంబరువెల్లి అరుణకుమారి, ఎఎంసి చైర్‌పర్సన్ ప్రతినిధి జి.వరప్రసాదనాయుడు, మండల వైకాపా అధ్యక్షులు ఎస్.ప్రసాదరావు, జెడ్పీటిసి కామక భాగ్యవతి, వైకాపా యువనేత బి.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, పి.సాధుబాబు వై.ధర్మారావు, ఎం.చక్రపాణి, వెంకటరావు, కె.రత్నం, వైకాపా నేతలు జి.ఆనందరావు, కె.త్రినాథరావు, వి.లక్ష్మినారాయణ, జి.నాగేంద్ర పంకజ్‌దాస్, కొత్తూరు సిఐ ఎం.గోవింద, ఎఎస్ఐ శివాజీరెడ్డి పాల్గొన్నారు

# 'లక్కీ లక్ష్మణ్'.. ఓ మేరీ జాన్ సాంగ్






చుట్టూ ఉన్నవారంతా నువ్వు లక్కీఫెలో అంటున్నా.. తాను మాత్రం ఎప్పటికీ అన్‌లక్కీఫెలోనే అని ఫీలయ్యే ఓ యువకుడి జీవితంలో జరిగిన పరిణామాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రం 'లక్కీ లక్ష్మణ్'.. దత్తాత్రేయ మీడియా పతాకంపై బిగ్ బాస్ ఫేం సోహైల్, మోక్ష జంటగా నటించారు.. ఎఆర్ అభి దర్శకత్వం వహించారు.. హరిత గోగినేని నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలోనే విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా ఈసినిమాలోని ఓ మేరీ జాన్ .. అనే సాంగ్‌ను డైరెక్టర్ చందుమొండేటి విడుదలచేశారు. హీరోయిన్‌కు సారీ చెప్పటానికి తన వెంటపడే లవ్‌సాంగ్ చాలా క్లాసీగా ఉంది.. అనురాగ్ కులకర్ణి చక్కగా ఆలపించారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు..

# పాన్‌ఇండియా మూవీగా 'రావణ కళ్యాణం'

సింహా ప్రధాన పాత్రలో హాల్సియాన్ మూవీస్,ఎంఎఫ్‌ఎఫ్ ముద్రాస్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం1గా జెవి మధు కిరణ్ దర్శకత్వంలో వహిస్తున్న చిత్రం రావణ కళ్యాణం... పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. సత్యదేవ్ కెమెరా స్విచ్చాన్‌చేశారు. సింహా తనయుడు అర్జున్ సింహా క్లాప్ ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో



ఏకకాలంలో తెరకెక్కనుంది.. ఈచిత్రాన్ని అరుణ్ సూరపనేని, కె.రేష్మి సింహా నిర్మిస్తున్నారు.. ఆలూరి సురేష్, సింహా సమర్పకులు.. సందీప్ మాధవ్,రాజేంద్రప్రసాద్, దీపికా , శత్రు, మధునందన్, కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సింహా మాట్లాడుతూ, ఇది చాలా ఆసక్తికరమైన కథ అన్నారు.. శాండీ ఈచిత్రంలో భాగం కావటం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. రధన్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, పాన్‌ఇండియాస్థాయిలో రూపొందిస్తున్నట్టు తెలిపారు.

# 'ఉగ్రం' భామగా మిర్నా మీనన్



హీరో అల్లరి నరేష్ , దర్శకుడు విజయ్ కనకమేడల సక్సెస్‌ఫుల్‌కాంబినేషన్‌లో రెండో చిత్రంగా ఉగ్రం రాబోతోంది.. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ క్యూరియాసిటీని పెంచింది.. ఫస్ట్‌లుక్‌లో అల్లరి నరేష్ శరీరం నిండా గాయాలతో ఫెరోషియస్‌గా కన్పించారు.. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే,.. ఈసినిమాలో హీరోయిన్‌గా మిర్నా మీనన్‌ను ఎంపిక చేశారు. మిర్నా గతంలో మోహన్‌లాల్ బిగ్ బ్రదర్ తోపాటు తమిళ, మలయాళ చిత్రాల్లో నటించింది.. తెలుగులో ఈమెకు ఇదో రెండో సినిమా.. దర్శకుడు విజయ్ కనకమేడల ఉగ్రం కోసం పవర్‌ఫుల్ కథను సిద్ధంచేశారు.. ఇందులో నరేష్‌ను చాలా డిఫరెంట్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు సాహు గారపాటి, హరీష్ పెద్ది షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 5గా నిర్మిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. తూము వెంకట్ కథను అందించారు.. అబ్బూరి రవి మాటలు రాస్తున్నారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# ఇండస్ట్రీకి ఓ బ్రహ్మాస్త్రం కావాలి: ఎన్టీఆర్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో భారీ బడ్జెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ 'బ్రహ్మాస్త్రం'.. మొదటి భాగంగా శివ.. ఆలియా భట్ హీరోయిన్‌గా నటిస్తోంది. స్టార్ స్టూడియో, ధర్మ ప్రొడక్షన్స్, ప్రైమ్ ఫోకస్, స్టార్ లైట్ పిక్చర్స్ బ్యానర్లపై రూపొందుతోంది.. ఈ భారీ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సెప్టెంబర్ 9న విడుదల కాబోతోంది.. ఈసినిమాప్రీరిలీజ్ ఈవెట్‌ను హైదరాబాద్ లోని పార్క్ హయత్‌లో గ్రాండ్‌గా జరిగింది.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, రాజమౌళిగారు ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారంటే ఏదో ఊరకనే కాదని అన్నారు. అయాన్ ఆల్‌రెడీ స్క్రిప్టు చెప్పారని అన్నారు. నాలుగేళ్లనుంచి రాజమౌళిగారు ఈ జర్నీలో భాగమై ఉన్నారని అన్నారు. ఈసినిమా విజువల్‌గా అందరినీ ఆశ్చర్య పరుస్తుందని అన్నారు. మౌనీరాయ్ అద్భుతంగా నటించిందన్నారు.. రణ్‌బీర్‌కపూర్, ఆలియాభట్‌లను చిన్నప్పటినుంచి చూస్తున్నానని, ఇపుడు నా స్నేహితులయ్యారని అన్నారు.భారీ చిత్రంగా ఈచిత్రం ఉండబోతోందని తెలిపారు. ఎన్టీఆర్ మాట్లాడుతూ, అమితాబ్‌గారి సినిమాల్లో ఆయన పాత్రల్లోని ఇంటెన్సిటీని ఎంతో ఇష్టపడతానని అన్నారు. ఆయనకు పెద్ద అభిమానిని అని అన్నారు. నన్ను నటుడిగా ఇన్‌స్పైర్ చేసింది ఆయనే అన్నారు.. నటుడిగా రణ్‌బీర్ ప్రయాణం ఈచిత్రంతో ఆగకూడదని భావిస్తున్నానని అన్నారు. మరెన్నో గొప్ప విజయాలను సాధించాలని



కోరుకుంటున్నానని, టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కరణ్ జోహార్, రాజమౌళిగారు కలిసి మన ఫిల్మ్ ఇండస్ట్రీని ఏకం చేశారని అన్నారు.. నాగార్జున గారు కూడ ఈచిత్రానికి బ్రహ్మాస్త్రంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం సినిమా ఇండియన్ ఇండస్ట్రీకి ఓ బ్రహ్మాస్త్రం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్ర సమర్పకుడు, ప్రముఖ దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ, మన పురాణాలు, ఇతిహాసాల్లో మనం వినే అస్త్రాల పవర్ గురించి తెలియజేసే చిత్రమన్నారు. నాగార్జున గారు ఈచిత్రంలో నంది అస్త్రం ధరిస్తారని అన్నారు. కార్యక్రమంలో రణ్‌బీర్ కపూర్, దర్శక, నిర్మాత కరణ్‌జోహార్, ఆలియా భట్, కె.మాధవన్, విక్రమ్ దుర్గల్, అపూర్వ మెహతా, మౌనీ రాయ్, నమిత్ మల్హోత్రా మాట్లాడారు.




# సత్యదేవ్ ఇన్‌టెన్స్ థ్రిల్లర్ 'కృష్ణమ్మ'

వైవిధ్యమైన పాత్రలు, సినిమాలు చేస్తూ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కిం చుకున్న హీరో సత్యదేవ్.. తాజా చిత్రం కృష్ణమ్మ చిత్రంలో నటిస్తు న్నారు.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచలం క్రియేషన్స్ బ్యానర్‌పై వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు.. కృష్ణ కొమ్మాలపాటి, కృష్ణమ్మ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మూవీని థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన కృష్ణమ్మ సిని మా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలను పెంచేసింది.. కాగా శనివారం ఈసినిమా నుంచి టైటిల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది. ఈ పాటకు మంచి స్పందన వచ్చింది.. నెట్టింట్ ట్రెండ్ అవుతోంది.. కాలభైరవ సంగీతం అందిం చారు..లక్ష్మణ్ కృష్ణ, అధీరా రాజ్, అర్చన, నందగోపాల్, రఘు కుంచె, తారక్, సత్యం నటిస్తున్నారు..



# విష్ణు విశాల్ క్రైమ్ థ్రిల్లర్ 'ఆర్యన్'

హీరో విష్ణు విశాల్ హీరోగా, ప్రవీణ్ కె దర్శకత్వంలో , దర్శకడు సెల్వరాఘవన్ కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం ఆర్యన్.. శ్రద్ధా శ్రీనాద్, వాణీభోజన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది.. శుభ్ర, ఆర్యన్ రమేష్ సమర్పిస్తున్నారు.. రేసీ మూమెంట్స్, ట్విట్స్‌లు , టర్న్‌లతో గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందుతోంది.. ఈచిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.. విష్ణు విశాల్



పోలీసు ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో హీరో ఖాకీ యూనిఫామ్‌లో పవర్‌ఫుల్‌పోలీసు ఆఫీసర్‌గా కన్పిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, అభిషేక్ జోసెఫ్ జార్జ్, మాలా పార్వతి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు.ఈ చిత్రం తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కాబోతోంది..

# ప్రేక్షకుడికి సరికొత్త అనుభూతి..

శర్వానంద్ 30వ సినిమాగా తెరకెక్కుతున్న చిత్రం 'ఒకే ఒక జీవితం'.. నూతన దర్శకుడు శ్రీ కార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. రీతూవర్మ, అమల అక్కినేని, ప్రియదర్శి, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చరన్స ఈచిత్రంతో తెలుగులోకి అడుగుపెడుతోంది.. ఎస్‌ఆర్ ప్రకాష్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. ఈసినిమా సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదల కానుంది..ఈ



నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది. ప్రముఖ నటి అక్కినేని అమల మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత తెలుగు సినిమా చేస్తున్నానని అన్నారు. మంచి కథనుతీసుకొచ్చి అందులో నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు కార్తీక్‌కు థాంక్స్ అన్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రభుగారు చాలా ధైర్యంగా మంచి కంటెంట్ ఇవ్వాలని ఉద్దేశ్యంతో ఈసినిమాను గ్రాండ్‌గా నిర్మిం చారని అన్నారు. శర్వానంద్‌కు తల్లిగా చేశానని అన్నారు. చాలా అద్భుతమైన ఎలిమెంట్స్ ఇందులో ఉంటా యన్నారు.. ఈసినిమా ముగ్గురి జర్నీ గురించి , ఆముగ్గురు కాలంతో ఆడుకుంటూ దాన్ని కరెక్ట్ చేసినపుడు విధి మాత్రం మారలేదు.. ఇది చాలా స్పెషల్ మూవీ అన్నారు. శర్వానంద్ మాట్లా డుతూ, ఒకే ఒక జీవితం మనసుని హత్తుకునే సినిమా అన్నారు. ఈసినిమా చూసిన తర్వాత ఇందులో ఉండే పాత్రలతోరిలేట్ అవుతామన్నారు. కార్తీక్ ఇందులో చాలా గొప్ప విషయం చెప్పారన్నారు.. మంచి వినోదాత్మకంగా ఉంటుందన్నారు. మదర్‌ఎమోషన్‌తోపాటు మంచి వినోదం ఇందులో ఉందని అన్నారు.. కార్యక్రమంలో రీతూవర్మ, శ్రీకార్తీక్, ప్రభు మాట్లాడారు.

# 'జరీ జరీ అంచుల పంచెకట్టు' సాంగ్



జ్యోతి, ప్రియ, ప్రశాంత్ నిర్మాతలుగా మదిన్ సంగీత సారథ్యంలో విజె శేఖర్ మాస్టర్ నృత్య దర్శకత్వంలో మానసన నాగులపల్లి, యాంకర్ విష్ణుప్రియ నర్తించిన 'జరీ జరీ పంచె కట్టు' ఫోక్‌సాంగ్‌ను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రఘు కుంచె, సుద్దాల అశోక్ తేజ, విజె శేఖర్ మాస్టర్, సాకేత్, రమణాచారి, ప్రసన్నకుమార్, పద్మిని నాగులపల్లి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, బిగ్‌బాస్ ఫేమ్స్ కాజల్, సన్నీ తదితరులు హాజరయ్యారు.. హీరో మానస్ మాట్లాడుతూ, సుద్ధాల అశోక్ తేజ గారితో లిరిక్స్ రాయించుకుని, శేఖర్‌మాస్టర్‌కు మాకు డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలోనే ఈ పాట చేయాలని పట్టుబట్టి చేసిన నివ్రితి వైబ్స్‌కు థాంక్స్ అన్నారు. ఒక యూట్యూబ్ సాంగ్‌ను ఇంత ఖర్చుపెట్టి చేశారని అన్నారు. కార్యక్రమంలో పద్మిని నాగులపల్లి, సన్నీ, కాజల్, సింగర్ సాకేత్ తదితరులు మాట్లాడారు.

# రెండు భాగాలుగా 'విడుతలై'

జాతీయ అవార్డుగ్రహీత దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో విలక్షణ నటుడు విజయ్ సేతుపతి వాతియర్‌గా , సూరి హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'విడుతలై'. ఆర్‌ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, రెడ్ జియంట్ మూవీస్‌పతాకాలపై ఎల్రెడ్‌కుమార్, ఉదయనిధి స్టాలిన్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌లో రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు.. మొదలు పెట్టినప్పటి నుంచి అనూహ్యమైన స్పందన అందుకున్న ఈచిత్రం ఇపుడు రెండు భాగాలుగా తెరకెక్కటం దీన్ని ఉదయనిధి స్టాలిన్ జియంట్ మూవీస్ పతాకంపై సమర్పించటంతో అంచనాలు పెరిగాయి.. నిర్మాతలు మాట్లాడుతూ, అద్భుతమైన నటీనటులు, సాంకేతిక వర్గంతో విడుతల మొదటిభాగం చిత్రీకరణ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే రెండో భాగంలోని కొన్ని సన్నివేశాలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ చిత్రం తమిళ పరిశ్రమలో ఇప్పటి వరకు తెరకెక్కిన భారీ చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు.. కళా దర్శకుడు జాకి నేతృత్వంలోని కళా బృందం రూ.10 కట్లో విలువైన రైలు ,రైలు బ్రిడ్జి సెట్ ఇపుడు అందరి దృష్టిని ఆకర్షించగా, ఇటీవల పిరుమలై ప్రాంతంలో పల్లెటూరి నేపథ్యంలో భారీ సెట్‌ను నిర్మించినట్టు తెలిపారు. ప్రస్తుతం కొడైకెనాల్‌లో ఉత్కంఠ భరిత



మైన సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోందని తెలిపారు. విజయ్ సేతుపతి, సూరితోపాట భవాని శ్రీ, ప్రకాష్‌రాజ్, గౌతమ్ మీనన్,రాజీవ్‌మీనన్, చేతన్ అగ్రతారలు నటిస్తున్నారని తెలిపారు. భారీ అంచనాల మధ్య తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న విడుతలై పార్ట్1 , పార్ట్2 విడుదల తేదీలను త్వరలో తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు.

# కార్పొరేట్ కళాశాల దూకుడు

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు!-ముందస్తుగానే తరగతులు! -పత్తా లేని విశ్వవిద్యాలయం అధికారులు!

విజయనగరం (ప్రభాత వార్త) :



రౌతుకొద్ది గుర్రం... అధికారిని బట్టి పాలన. నిర్ణయాలు తీసుకునేది పాలకులే అయినప్పటికీ వాటిని అమలు చేసేది అధికారులే. ప్రజాస్వామ్యంలో ఉద్యోగ స్వామ్యానికి అందుకే అంత ప్రాధాన్యత ఉంది. అధికారుల పనితీరు ప్రభావం పాలకులపై ప్రత్యక్షంగానే ఉంటుంది. విశ్వవిద్యాలయాల అధికారులు కూడా ఇందుకేమీ తీసిపోరని ఇదిగో ఈ సంఘటన మరోసారి రుజువు చేస్తోంది. నెల మొదటి తారీఖులో లక్షలకొద్ది జీతాలు తీసుకుని ఏదో కాలక్షేపం చేస్తూ బాధ్యతలను ఆడుతూ పాడుతూ అవసరానికి వాడుకునేలా పనిచేసే ఉద్యోగులే ఎక్కువమంది ఉన్నారన్నది జనమెరిగిన సత్యం. విశ్వవిద్యాలయం అధికారులు కూడా ఇందుకేమీ తీసిపోరని వేరే ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సాక్షిగా ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న వైనమిది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఒక కార్పొరేట్ డిగ్రీ కళాశాల వారం రోజుల నుంచి ప్రథమ సెమిస్టర్ తరగతులను యథేచ్ఛగా కొనసాగిస్తోంది. తమ కళాశాలలో ప్రవేశానికి ఆసక్తి చూపించిన విద్యార్థినీ, విద్యార్థులను రప్పించుకుని బోధన చేస్తోంది. వాస్తవానికి ఈ నెల 26వ తేదీ వరకు ప్రథమ సెమిస్టర్ తరగతులను నిర్వహించకూడదు. కానీ నియమాలు, నిబంధనలు తమకేమీ వర్తించవన్నట్లుగా సదరు కళాశాల యాజమాన్యం యథేచ్ఛగా తరగతులను నిర్వహించడం గమనార్హం. డిగ్రీ ప్రవేశాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో ప్రవేశ అవకాశాలను కల్పిస్తూ మొదటి విడతగా దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 10వ తేదీని గడువుగా నిర్ణయించింది. ఈనెల 14వ తేదీన వెబ్ ఆప్సన్‌లు పెట్టుకోవాల్సి ఉంది. ఆ తరువాత ఈనెల 22న కళాశాలలను ప్రభుత్వం విద్యార్థినీ, విద్యార్థులకు కేటాయిస్తుంది. తమకు కేటాయించిన కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 23, 24 తేదీలలో చేరాల్సి ఉంది. ఈనెల 26 నుంచి తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. దీని ప్రకారమే ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, అనుబంధ ప్రైవేటు కళాశాలల్లో డిగ్రీ ప్రథమ సెమిస్టర్ ప్రవేశానికి నోటిఫికేషన్ కూడా జారీ అయ్యింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 26 నుంచి మాత్రమే డిగ్రీ ప్రథమ సెమిస్టర్ తరగతులను నిర్వహించాలి. కానీ ఇందుకు భిన్నంగా కాంప్లెక్స్‌కు కూతవేటు దూరంలోని సదరు కార్పొరేట్ డిగ్రీ కళాశాల తగుదునమ్మ అంటూ వారం రోజుల నుంచి తరగతులను నిర్వహిస్తోంది. విద్యార్థినీ, విద్యార్థులను రప్పించుకొని మరీ తరగతులను బోధిస్తున్నారు. కాకినాడ కేంద్రంగా పలు శాఖలను కలిగి ఉన్న ఆ కార్పొరేట్ కళాశాల తీరు చూసి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఇతర కళాశాలల నిర్వాహకులు కూడా ఆశ్చర్యపోతున్నారు. ప్రభుత్వం ఈనెల 26 నుంచి కళాశాలలు ప్రారంభించాలని నిబంధనలు జారీ చేసినా ఇదేమిటని, ఎవరైనా ఒకరిద్దరు తల్లిదండ్రులు అడిగినప్పటికీ అవన్నీ తాము చూసుకుంటామని పిల్లలని కళాశాలకు పంపాలని చెప్పడం ఆ కార్పొరేట్ కళాశాలకే దక్కింది. కార్పొరేట్ కళాశాల అంత ధైర్యంగా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రథమ సంవత్సరం తరగతులను నిర్వహించడం వెనుక విశ్వవిద్యాలయానికి చెందిన అధికారుల మద్దతు ఉందన్న అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కాని పక్షంలో అంత ధైర్యంగా కళాశాల తరగతులను నిర్వహించడం సాధ్యం కాదన్న వాదన వినవస్తోంది. ఇటీవలనే డిగ్రీ కళాశాలల తనిఖీ జరిగింది. ఇందుకోసం కొంతమంది విశ్వవిద్యాలయం అధికారులు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. కళాశాలల తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంలోనే పరిశీలనకు వచ్చిన కొందరు అధికారులతో అండదండలను ఆ కార్పొరేట్ కళాశాల పొందినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్పొరేట్ కళాశాల ప్రధాన కార్యాలయం కాకినాడలో ఉండడంతో ఆస్థాయిలోనే లాలూచీ వ్యవహారమేదో జరిగి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కళాశాల తరగతులను నిర్వహించుకోవచ్చునని, ఫిర్యాదు వస్తే తాము చూసుకుంటామని విశ్వవిద్యాలయానికి చెందిన అధికారులు భరోసా ఇచ్చినట్లు భోగట్ట. ఈ ధైర్యంతోనే తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఇంటర్ ఫలితాలు ఈ ఏడాది బాగా తగ్గాయి. దీని ప్రభావం డిగ్రీ ప్రవేశాలపై పడింది. అన్ని కళాశాలల్లో ప్రవేశాలు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. ఆన్‌లైన్ ప్రవేశాలే అయినప్పటికీ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు వేటికవి తమ తమ అధ్యాపకులతో ముందస్తుగానే ప్రవేశాలను చేసుకున్నాయి. ఈ విషయంలో కూడా విశ్వవిద్యాలయం పూర్తిగా విఫలమైంది. అలా చేర్చుకున్న విద్యార్థినీ, విద్యార్థులను ఆన్‌లైన్‌లో ఆయా కళాశాలలే తమకు అనుకూలంగా నమోదు చేసుకుంటూ వచ్చాయి. ఈ తరహాలోనే సదరు కార్పొరేట్ కళాశాల కూడా పలువురు విద్యార్థినీ, విద్యార్థులను ముందస్తుగా చేర్చుకుంది. వారంతా చేజారిపోకుండా ముందుగానే తరగతులను నిర్వహిస్తున్నట్లు సమాచారం ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులు పత్తాలేరు. పదిరోజుల క్రితం విజయనగరానికి వచ్చి తనిఖీల పేరున చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. ప్రభుత్వ నిబంధనలు ఏమిటి? ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది సదరు అధికారులకే తెలియనిది కాదు. కానీ అన్ని ప్రైవేటు కళాశాలలకు క్లీన్ చిట్ ఇచ్చేశారు. దీని వెనుక లోగుట్టు ఏమిటన్నది ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. ఇదే ధైర్యంతో కార్పొరేట్ కళాశాల తరగతులను నిర్వహించడం పెద్ద విచిత్రమేమీ కాదని కొందరు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. విశ్వవిద్యాలయం తీరును బట్టే అనుబంధ ప్రైవేటు కళాశాలల పనితీరు ఉంటుందని ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. ప్రైవేటు కళాశాలలపై ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారుల చూసీ చూడనట్లు వ్యవహరించడమే ఈ దారుణాలకు కారణమన్న వాదన కూడా ఉంది. అయితే ప్రభుత్వ నిబంధనలనే బేఖాతరు చేస్తూ ఇంత బహిరంగంగా ఒక కళాశాల వ్యవహరించడం పాలకుల తీరుకు అద్దం పడుతోందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన రోటరీ క్లబ్




## నవతారోత్సవ్ యువజన కార్యక్రమాలు

విజయనగరం (ప్రభాత వార్త) :

రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా సెప్టెంబర్ నెలలో జరిగే నవతారోత్సవ్ యువజన కార్యక్రమాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. యువజన విభాగం డైరెక్టర్ కెఆర్కె రాజు, చైర్మన్ అశోక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు టీచర్స్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, విశిష్ట అతిథి మడిపల్లి రామారావులు పాల్గొన్న కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కృష్ణ గోపాల్ అగర్వాల్ కార్యదర్శి మనోజ్ కుమార్ కొల్లా క్లబ్ సర్వీస్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడుతుందన్నారు. రోటరీ క్లబ్ సభ్యులకు సమాజంలో ఎంతో విలువ ఉందని, రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో శాశ్వత కార్యక్రమాలుగా హెల్త్ సెంటర్, క్లైనిక్, భూమి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. యువత కూడా రోటరీ క్లబ్ సభ్యత్వం తీసుకుని రోటరాక్ట్ క్లబ్‌గా అవకాశం కల్పించడం వలన కాలేజీ విద్యార్థులు రోటరాక్ట్‌లో చేరి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. మడిపల్లి రామారావు మాట్లాడుతూ లక్షలాది రూపాయల వ్యయంతో యువజన మాసోత్సవాలు జరపడం నిజంగా గర్వపడే విషయమన్నారు. సుమారు పదివేల మంది పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఉండడం ఆనందదాయకమన్నారు. మొత్తం రోటరీ అంతర్జాతీయ జిల్లాలో 3020లో విజయనగరం సెంట్రల్ క్లబ్ రెండవ అతి పెద్ద క్లబ్‌గా నిలబడడం గడిచిన సంవత్సరం ఛాంపియన్ ఆఫ్ ద ఛాంపియన్ అవార్డుతో పాటు 28 అవార్డులు గెలుపొందడం సామాన్య విషయం కాదన్నారు. సభ్యుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. కెఆర్కె రాజు మాట్లాడుతూ ప్రతీ కార్యక్రమం కూడా చాలా ముఖ్యమైనదని, విలువైన బంగారానికి కూడా చేర్పు కావాలి అన్న చందంగా ప్రతిభ నిరూపించడానికి ఒక వేదిక కావాలని, ఆ వేదికను రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఏర్పాటు చేస్తోంది కాబట్టి విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అశోక్ మాట్లాడుతూ ఈ నెల రోజులలో 14 కార్యక్రమాలు సాంస్కృతిక, క్రీడా పోటీలు వివరాలను వెల్లడించారు. కేవలం జిల్లాస్థాయిలోనే కాకుండా ఉత్తరాంధ్రస్థాయిలో కూడా ధనుర్విద్య, వాజి, రోటరీ, సూపర్ సింగర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జీవితం ఉద్యోగ విరమణ చేసిన తరువాత రోటరీ సభ్యులను చేయుట మీదుగా సన్మానం చేశారు. సమావేశం అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు గ్రూప్ డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధి సర్వారావు గుప్త, కాపుగంటి ప్రకాష్, ఎం.శ్రీనివాస్, జయకృష్ణ, టిఎల్ఎన్ మూర్తి, పియూష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే రైతు సదస్సుకు బయలుదేరిన రైతు సంఘాల నేతలు

విజయనగరం (ప్రభాత వార్త) :



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈనెల 5న జరుగు సదస్సులో పాల్గొనడానికి విజయనగరం జిల్లా రైతు సంఘం నాయకులు శనివారం బయలు దేరి వెళ్లారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, గ్రీన్ ఫీల్డ్ రహదారి పోరాట కమిటీ కోఆర్డినేటర్ గులిపల్లి గంగునాయుడు, రైతు సంఘం జిల్లా నాయకులు కొరెడ్డి నారాయణరావు, సూరి దేవుడు, పి.సత్యనారాయణ, బంగారయ్య, పైడినాయుడు, శేఖర్, రాము, బంగారయ్య తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా కేంద్రాల తనిఖీ

పాలిపెంట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

రైతుభరోసా కేంద్రాలలో వ్యవసాయ అధికారి తిరుపతిరావు సోమవారం గురువునాయుడుపేట, పాంచాలి, మోసూరు గ్రామాల్లో గల రైతుభరోసా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సిద్ధం చేసిన ఎరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఇప్పటివరకూ 250 టన్నుల డిఏపి 480 టన్నుల యూరియా రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేశామన్నారు. పత్తి, వరి పంటలకు యూరియా అవసరమని ఆయన ఐదు రైతు భరోసా కేంద్రాల్లో యూరియాకు ఎలాంటి కొరత లేదని ప్రస్తుతం పొటాష్ ఎరువు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాలలో రైతులు ఎరువులు నిల్వ ఉంచడానికి సదుపాయాలు చూపించినట్లయితే గ్రామాలలోనే ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అవసరమైన మేరకు ఎరువులు నిల్వ ఉంచినట్లు తెలిపారు. అంతేకాకుండా పిఎం కిసాన్ ఇకెవైసి గడువును సెప్టెంబర్ 7వ తేదీవరకు ప్రభుత్వం పొడిగించినందున తప్పనిసరిగా రైతులందరూ ఇకెవైసి చేయించుకోవాలని ఇకెవైసి చేయించుకున్న వారికి మాత్రమే రైతుభరోసా వర్తిస్తుందని ప్రతి గ్రామసచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ వ్యవసాయ సహాయకులు ద్వారా పిఎం కిసాన్ ఇకెవైసి చేయించుకోవాలని సమీప మీసేవా కేంద్రాలలో కూడా ఇకెవైసి చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బాలకృష్ణ, దినేష్, శ్రీను పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ

బాడంగి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని రేజేరు రైతుభరోసా కేంద్రం జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు వి.తారకరామారావు సందర్శించారు. ప్రతి రైతు బాధ్యతగా రైతుభరోసా సిబ్బంది వద్దకి వచ్చి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పిఎం కిసాన్ లబ్ది కోసం ఇకెవైసి చేయించుకుని రైతులు ఈ నెల 7వ తేదీలోపు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన ఈ పంటని పరిశీలించి ఈ పంట నమోదు ఏ రైతు కూడా మిస్ కాకుండా నమోదు చేసి ఈ పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎడిఎ శ్యాంసుందర్, ఎఒ కె.శిరీష్, ఎఇఒ పుష్పలత, విఎఎ వి.సాయికుమార్ ఆయన వెంట ఉన్నారు.

# కుటుంబ డాక్టర్ పథకాన్ని విజయవంతం చేయాలి



పార్వతీపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న కుటుంబ డాక్టర్ పథకాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. శనివారం వివిధశాఖలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపథకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ సచివాలయం పరిధిలో ప్రజల ఆరోగ్య వివరాలు సంబందించిన పూర్తి సమాచారంతో గ్రామానికి వెళ్ళాలన్నారు. ఉదయం గ్రామంలో గల దీర్ఘకాలికవ్యాధిగ్రస్తులు, రక్తపోటు తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్స నందించాలని, మద్యాహ్నం ఇంటింటికి వెళ్ళాలని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన వారి ఆరోగ్యం పరిశీలించాలని, వయోవృద్దులు, నటువలేనివారికి చికిత్స అందించాలని తెలిపారు. ఆసుపత్రి, పట్టణాలకు వెళ్ళి పొందే వైద్యసేవలు ఇంటి వద్దనే పొందుతున్నామనే సంతృప్తి ప్రజలకు కల్పించాలని తెలిపారు. గర్బిణీ స్త్రీల వివరాలు నమోదు, ఆసుపత్రులు ప్రసవాలు తక్కువ కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రావివలస, సీతానగరం తదితర మండలాల ఆసుపత్రులలో ఒక్క ప్రసవం కూడా నమోదు కాకపోవడంపై వివరణ కోరారు. పాలకొండ డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు కావడంపై ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాల్సిందిగా ఆదేశించారు. ఇంటింటి సర్వే, స్ప్రేయింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజి, ఇతర ఆసుపత్రుల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తూ చిన్న చిన్న మరమ్మతు పనులు గల భవనాలను పది రోజులలో పూర్తి చేయాలన్నారు. రోడ్లు, భవనాల శాఖ చేపట్టిన పనులను సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలు నాణ్యత విషయంలో వైద్యాధికారులు ముందుగానే తనిఖీ చేసి సంతృప్తి చెందాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్యాధికారి బి.జగన్నాథరావు, ఆసుపత్రుల సమన్వయాధికారి బి.వాగ్దేవి, జిల్లా మలేరియా అధికారి కె.పైడిరాజు, ఎపిఎంఐడిసి ఇఇ సత్య ప్రభాకరరావు, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు వైద్యాధికారులు, 108 ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోముఖీ వంతెనను ప్రారంభించిన డిప్యూటీ సిఎం



సాలూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలో కుందులపదం గోముఖి నదిపై వంతెన నిర్మాణానికి భూమిపూజ చేసిన రోజున టిడిపి ప్రభుత్వం లాగా భూమి పూజ చేసి మరిచిపోయిన త్వరలోనే వంతెన ప్రారంభోత్సవానికి వస్తానని అప్పుడు చెప్పిన మాటలు నిజం చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మద్యన డిప్యూటీ సిఎం రాజన్నదొర గోముఖి నదిపై వంతెనను లాంచనంగా ప్రారంభించారు. శనివారం ఉదయం కందుల పథం గ్రామానికి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో చేరుకున్న ఉప ముఖ్యమంత్రి రాజన్నకు వైకాపా శ్రేణులు, ప్రజలు మేళతాళాలతో స్వాగతం పలికారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి వంతెన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట చేస్తున్నారని అందుకు నిదర్శనంగా ఏ ప్రభుత్వం చయలేని విధంగా నియోజకవర్గంలో వంతెనలు, గ్రామాల రహదారుల అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కందులపద గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీసి ఏవైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఎంపిడిఒ గొలల పలిల పార్వతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, సురేష్, ఎఎంసి చైర్మన్ దండి అనంతకుమారి, దండి శ్రీను, ఎంపిపి రాములమ్మ, గణపతి, మావిడి రంగునాయుడు, శ్రీనివాసనాయుడు, జరజాపు ఈశ్వరరావు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పిడుగుపడి మహిళ మృతి



వేపాడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

వేపాడ సమీపంలో పిడుగుపడి మహిళ మృతి చెందడంతో కృష్ణారాయుడుపేట గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. మండలంలోని కృష్ణారాయుడుపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి మురుకుర్తి రమణమ్మ (35) వేపాడ గ్రామానికి చెందిన శీర అప్పడు పొలంలో శనివారం కలుపుతీత పనిలో ఉండగా సాయంత్రం 4 గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అప్పన్నచెరువు ఆయుకట్టు పొలంలో పనిచేస్తున్న కూలీలు భయంతో సమీపంలోని గోకాడ వారి కళ్లాల వద్దకు పరుగులు తీశారు. ఇద్దరు మహిళలు కాస్త జోరుగా పరుగెత్తి వెళ్లగా వెనుకబడి వెళుతున్న రమణమ్మపై పిడుగు పడటంతో కాలిన గాయాలతో అక్కడికక్కడే కింద పడి మృతి చెందింది. మృతురాలు భర్త లక్ష్మణ గతంలో మృతి చెందగా కూతురు రేవతి ప్రస్తుతం ఏడో తరగతి చదువుతోంది. కాగా పిడుగుపడి మృతి చెందిన విషయం తెలుసుకున్న తహాశీల్దార్ కృష్ణంరాజు, ఎస్.ఐ రాజేష్ తదితరులు సంఘటనా చేరుకుని శవపంచనామా జరిపారు.

# బాధితుడ్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయం నుంచి బయటపడిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ ఒంటి అప్పారావును ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం పరామర్శించారు. గత నెల రోజులు క్రితం మండలంలోని బొడ్డవర గ్రామంలో పంచాయతీకి సంబందించి విద్యుత్ స్తంభంపై అప్పారావు వీదిలైట్లు ఏర్పాటు చేస్తుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ సరఫరా జరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అప్పారావును విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. అప్పారావు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఎమ్మెల్సీ రఘురాజు ఆదేశాలతో అప్పారావుకు ఆసుపత్రిలో మెరుగైన చికిత్సలందించారు. అప్పారావును అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్సీ రఘురాజు ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ మేరకు అన్ని వర్గాల ప్రజలు కలిసి చందాలుగా వేసుకుని సుమారు లక్ష రూపాయలు నగదును అప్పారావుకు వైద్య చికిత్సలు నిమిత్తం ఆర్థికం సాయం అందించారు. ఈయన వెంట వైసిపి నాయకులు బుద్దరాజు, మురళీమోహన్‌రాజు, దేవాపురపు దేముడు, కేత వీరన్న, చల్లా రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

రామభద్రపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖాదికారి శ్రీ వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి వెంట బొబ్బిలి డివైఇఒ తిరుపతినాయుడు, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి సన్యాసిరాజులు ఉన్నారు. తొలుత మౌలిక సదుపాయాలు నూతన భవన నిర్మాణం ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదోతరగతి విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. పదికి పది పాయింట్లు ఎందరికి వస్తుందో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ సమయపాలన, క్రమశిక్షణ పాటిస్తూ చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. ఈయన వెంటన సీనియర్ ఉపాధ్యాయులు సి.హెచ్.రమణ, కె.దాలినాయుడు, ఇతర ఉపాధ్యాయ బృందం ఉన్నారు.



విజయనగరం వార్త 25 Glorious years

# నూతన ఉపఖజానా కార్యాలయం ప్రారంభం

కురుపాం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

కురుపాంలో 108 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉప ఖజానా కార్యాలయంను మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శనివారం ప్రారంభించారు. తాలూకా వ్యవస్థలో కురుపాంలో ఉప ఖజానా కార్యాలయంను ఈ ప్రాంత ఉద్యోగుల శ్రేయస్సు కోసం అద్దె ఇంటిలో ప్రారంభించారు. తరువాత మండల వ్యవస్థ వచ్చిన తరువాత కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాల పరిధిలో ఉద్యోగులకు సేవలు అందిస్తుంది. అప్పటి నుంచి అద్దె భవనంలో ఉంటూ ఉద్యోగులకు ఉపయోగపడింది. ఎట్టకేలకు ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న కాలంలో నూతన భవనం నిర్మాణానికి కృషి చేసి కోటి, ఎనిమిది లక్షలు రూపాయలు మంజూరు చేశారు. ఉప ఖజానా కార్యాలయం నూతన శాశ్వత భవనం నిర్మించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ గార సుజాత, వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, జిల్లా ఖజానా అధికారి మోహనరావు, ఉప ఖజానా అదికారి శంకరరావు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో 5,6 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

నెల్లిమర్ల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఫుట్‌బాల్ మైదానంలో ఈ నెల 5,6 తేదీల్లో రాష్ట్ర స్థాయి ఆహ్వానపు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైసిపి నగర పంచాయితీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌశిక్ వెల్లడించారు. నెల్లిమర్లలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పోటీల వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఆరి తేరిన ఎనిమిది జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వారు వివరించారు. 5వ తేదీ సాయంత్రం ఫ్లడ్ లైట్ కాంతిలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయని, 6వ తేదీ రాత్రి పోటీలు ముగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు. విజేతలకు బహుమతులుగా 50 వేల రూపాయిలు, 35 వేలు, 25 వేలు, 15 వేల రూపాయిలను వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ బహుమతులుగా అందజేయనున్నామని చనమల్లు, చిక్కాల, ఈశ్వర్ కౌశిక్ వివరించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్, నెల్లిమర్ల మండల, పట్టణ వైసిపి సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు వితరణగా సమకూర్చిన క్రీడాదుస్తులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, జిల్లా కబడ్డీ ఆసోసియేషన్ కార్యదర్శి కాళ్ల సూరిబాబు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, తుమ్మలపేట పిఎసిఎస్ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, పోటీల నిర్వాహక కమిటి ప్రతినిధులు పతివాడ శ్రీనివాసరావు, పైడి కోటేశ్వరరావు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, వైసిపి నాయకులు సంచాన శ్రీనివాసరావు, బూర సత్తిబాబు, నెల్లిమర్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బోని సూర్యనారాయణ (నాయుడు) సీనియర్ క్రీడాకారుడు సారిపల్లి కృష్ణ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు మానుకోండి : ఎంపిపి జ్ఞానదీపిక హితవు

గజపతినగరం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు ఆ పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు మానుకుని, హుందాగా వ్యవహరించాలని వైకాపా నాయకురాలు ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, సర్పంచ్ బెల్లాన త్రినాథరావు హితవు పలికారు. శనివారం వారు స్థానిక ఎంపిపి చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఒక స్థాయి గల నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ఇసుక రవాణాలో తమ పాత్ర గురించి వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. దిగజారుడు మాటలు మానుకోవాలన్నారు. తమ బ్యాంకు అకౌంట్లలో 2.80 కోట్లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. తమ ఇద్దరి అకౌంట్లలో భూముల లావాదేవీలకు సంబదించి 70 లక్షలు వరకు మాత్రమే ఉందన్నారు. ఆ మాత్రం లావాదేవీలు తమకు కొత్తమీ కాదన్నారు. తమ ఎదుగదలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. తమకు ప్రజా సంక్షేమం, ప్రజలకు మంచి చేయాలన్నదే ధ్యేయమన్నారు. టిడిపి హయాంలో జెసిబిలతో ఇసుక తరలించి దోచుకున్న టిడిపి నాయకులు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

# గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి

మెంటాడ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

గిరిజన గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గిరిజన నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. నాలుగు జిల్లాల ప్రజలకు ప్రయోజనం కల్పించే గరుగుబిల్లి బ్రిడ్జి, రోడ్డు పనులు పూర్తి చేయాలని, ఆంద్ర రిజర్వాయర్, గిరిజన నిర్వాసితులకు చేపల సొసైటీ ఏర్పాటు చేయాలని ఆంద్ర బ్రిడ్జి నుంచి పనసవలస, కుంబివలస, పైడిపర్తి వరకు రోడ్డు నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు. గిరిజన సమస్యలను ప్రభుత్వం వెంటనే పట్టించుకుని గిరిజనులకు మౌళిక వసతులు కల్పించాలని అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తామరపల్లి సోములు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గొరె శ్రీనివాసనాయుడు, జిల్లా కౌలురైతుల సంఘం కార్యదర్శి రాకోటి రాములు, ఐద్వా మెంటాడ మండలం కన్వీనర్ చెవ్వూరి కృష్ణవేణి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము తదితరులు పాల్గొన్నారు.


APGVB
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం-535003.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ వేలం అమ్మకం నోటీసు

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి /ఆస్తులను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలో తనఖా పెట్టిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అది అను పద్ధతి" పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వెబ్‌పోర్టల్ (https://www.bankeauctions.com) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారము ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకము నిర్వహించబడును

ఋణగ్రహీత పేరు : శ్రీ ఉజ్జూరి కన్నయ్య, తండ్రి. సుబ్బారావు (ఖాతా నెం.73022591620)
డిమాండ్ నోటీసు తేది : 21.08.2017 స్వాధీనత ప్రకటన తేది : 02.11.2017
బకాయి మొత్తం : తేది.10.08.2017 నాటి నుండి బకాయి రూ.13,75,000/- (అక్షరాల పదమూడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే) + తేది.11.08.2017 నుండి ఒప్పందపూర్వక రేటు ప్రకారం చెల్లించదగు భవిష్యవడ్డీ + ఇతర అన్ని సంబంధిత ఖర్చులతో సహా.

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|
| షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా మరియు సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయము, మున్సిపాలిటీ పరిధిలోని ధర్మపురి నందు సర్వే నెం.లు.37/1, 37/2, 37/3, 37/4, 37/5, 37/6, 37/8, 37/9, 37/10, 37/11 మరియు 37/12 ప్రకారం చెప్పబడిన 8876 చ॥గ॥లు లేదా 7420.336 చ॥మీ॥లు విస్తీర్ణం నందు 25 చ॥గ॥లు లేదా 20.9 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల మొత్తం భూమి యొక్క ఆస్తి హద్దులు : తూర్పు : సర్వే నెం.35 లోని భూమి, పడమర : సర్వే నెం.50 లోని భూమి, ఉత్తరం : సర్వే నెం.36 లోని భూమి, దక్షిణం : సర్వే నెం.37/7 లోని నల్లా. షెడ్యూల్-బి : పైన చెప్పబడిన షెడ్యూల్-ఎ నందు వివరించిన స్థలము నందు నిర్మించబడిన ఎ-బ్లాక్ యొక్క 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎ-502 యొక్క ప్లింత్ ఏరియా 586 చ॥అ॥లు లేదా 53.26 చ॥మీ॥లు మరియు ఉమ్మడి ఏరియా 247 చ॥అ॥లు కలిగి ఉన్న ఆస్తి హద్దులు : తూర్పు : 6'6" కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎ-501, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎ-503. | రూ.7,50,000/- ; ధరావతు రూ.75,000/- ; బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- | తేది.19.09.2022 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు |

ధరావత్తు NEFT/ RTGS ద్వారా ఖాతా నెం. 95243022635, IFSC Code: APGV0002263, నకు చెల్లించవలెను. చెక్కులు / డిమాండ్ డ్రాఫ్టులు స్వీకరించబడవని దయచేసి గమనించవలెను.

బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయుటకు చివరి తేది మరియు సమయము : తేది.17.09.2022 సాయంత్రం 5.00 గం॥ల వరకు

నియమ నిబంధనలు

1) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మేరకు ఈ ఆస్తికి ఎట్టి తాకట్టు ఋణ భారములు లేవు. అయిననూ వేలము వేయుచున్న ఆస్తి / ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి చెందిన క్లెయిములు / హక్కులు / బకాయిలకు సంబంధించి బిడ్లు దాఖలకు ముందుగా తమ సొంత ఆసక్తిపై వ్యక్తిగత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన ఏ విధముగానూ బ్యాంకు తరుపు ఎట్టి ప్రాతినిధ్యము లేక బాధ్యతనూ సూచింపనేరదు. బ్యాంకునకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుతము ఉన్న మరియు భవిష్యత్తులోని తాకట్టు ఋణభారములతో ఆస్తి విక్రయించబడుచున్నది. ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిములు / హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటారు ఏ విధముగానూ బాధ్యులు కాజాలరు.
2) ఆస్తి ఖచ్చితంగా "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అది అను పద్ధతి" అను ప్రాతిపదికన" వేలం వేయబడును.
3) బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తి మరియు నిర్దేశములు గురించి తనఖీ చేసి మరియు తమను సంతృప్తి పరచుకొనుట బిడ్డర్ల బాధ్యత. బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయు చివరి తేదీ వరకు బ్యాంకు పనిదినములలో ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు సైట్ల వద్ద ఆస్తులను తనఖీ చేసుకొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు అనుమతించబడుదురు.
4) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా వెబ్ పోర్టల్ : https://www.bankeauctions.com ద్వారా ఆసక్తి గల బిడ్డర్లు తమ బయానా వివరాలు దాఖలు చేయవలెను. (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌లు https://www.bankeauctions.com తో తమ పేరు నమోదు చేసుకొనుట ద్వారా ఉచితముగా పొందవచ్చును.
5) అధీకృత అధికారి గారు బిడ్ ధర అనుమతించిన వెంటనే, విజేత అయిన బిడ్డరు వేలం పూర్తి అయిన రోజున, ధరావత్తు సరిచూచుకొని అమ్మకం ధరకు 25% విలువ అగునట్లు సొమ్ము చెల్లించవలెను. మిగిలిన 75% సొమ్మును అధీకృత అధికారి గారు వ్రాతపూర్వకంగా అనుమతించిన తేదీ లోగా లేదా అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా పూర్తిగా చెల్లించవలెను.
6) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ కల్పించుకొనుట, డేటా అప్‌లోడింగ్, బిడ్‌దాఖలు, ఇ-బిడ్డింగ్ విధానంపై శిక్షణలలో సహాయము పొందగోరు ఆసక్తి గల బిడ్డర్లు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సి-104, సెక్టార్-2, నోయిడా-201301 (యుపి), హెల్ప్‌లైన్ నెం. 91-120-4888888 లేదా పి.ధరణీకృష్ణ, మొబైల్ : +91-9948182222, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : support@bankeauctions.com, dharani.p@c1india.com వారిని సంప్రదించగలరు మరియు ఏదేని ఆస్తికి చెందిన విచారణకు అధీకృత అధికారి, శ్రీ పొలమరశెట్టి చిరంజీవి వెంకటేష్ (రీజనల్ మేనేజర్), మొబైల్ నెం.94901 53758 మరియు ఇ-మెయిల్ : rmvizianagaram@apgvbank.in పనిదినములలో కార్యాలయ పనివేళలో సంప్రదించండి.
7) తమ బిడ్డర్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com పై లభించు ఇ-వేలము నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరబడియున్నారు.
8) బ్యాంక్ వారు ఎలాంటి కారణం లేకుండానే ఇ-వేలం వాయిదా లేదా రద్దు చేసే హక్కు కలదు.

ఆస్తి తనిఖీ మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ : 98481 22517

తేది : 03.09.2022, ప్రదేశం : విజయనగరం — సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

4-9Pg10:Layout 1 9/4/22 12:09 AM Page 1



# పాక్‌తో భారత్ మరోసారి అమీతుమీ



## స్వల్పమార్పులతో భారత్ జట్టు సిద్ధం

## ఓటమి పాఠాలతో మెరుగుపడిన పాక్‌జట్టు

**దుబాయి:** పాకిస్థాన్ జట్టుతో భారత క్రికెట్‌జట్టు మరోసారి పోటీపడుతోంది. ఆసియాకప్ టోర్నీ సందర్భంగా మొదటిమ్యాచ్ గెలిచిన వారం రోజుల తర్వాత ఆదివారం ఈ రెండుజట్లు మళ్లీ హోరా హోరీ తలపడుతున్నాయి. తొలిమ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్ ఎనుంచి కూడా ఈ రెండుజనట్లు సూపర్4 దశకు చేరడంతోమరోసారి పోరు అనివార్యం అయింది. నాలుగోతేదీ జరిగే సూపర్‌ఫోర్ రెండోమ్యాచ్‌లో పాకిస్థాన్ జట్లు తాడోపేడో తేల్చుకుంటాయి. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతుంది. దుబాయ్ స్టేడియంలోనే ఈమ్యాచ్‌జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా వీరోచిత పోరాటంతో భారత్ తృటిలో ఓటమి తప్పించుకుంది. ఆ మ్యాచ్‌కు ఈమ్యాచ్‌కు ఇపుడు తేడా ఉంది. భారత్‌ను కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆతడి మోకాలిగాయం తిరగబెట్టడంతో ఆసియాకప్ మొత్తానికే దూరం అయ్యాడు. అదేసమయంలో భారత్‌ను ఓపెనర్ల ఫామ్ ఇబ్బందులు పెడుతోంది. కెఎల్‌రాహుల్, రోహిత్‌శర్మలు భారీ స్కోర్లను సాధించడంలో విఫలం అవుతున్నారు. వీటితోపాటు పేస్‌బౌలింగ్ కూడా భారత్‌ను కలవరపెడుతోంది. ఈటోర్నీకోసం భారత్ కేవలం ముగ్గురుపేసర్లనే పంపించింది. దీపక్‌చాహర్ ఉన్నా ఆతడు స్టాండ్‌బై ప్లేయర్‌గానే ఉన్నాడు. భువనేశ్వర్‌కుమార్ మాత్రమే పేస్‌లో రాణిస్తున్నాడు. ఆర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు ధారాళంగా పరుగులిచ్చేస్తున్నారు. వీటిని సరిచేస్తేనే పాక్‌పై భారత్ పైచేయి సాధిస్తుందని అంచనా. పాక్‌తో జరిగే మ్యాచ్‌కోసం భారత్ భారీ మార్పులు చేసే ఛాన్స్ ఉంది. హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌కు దూరం అయిన పాండ్యా తిరిగి జట్టులోకి వస్తాడు. గాయపడ్డ రవీంద్ర జడేజా స్థానంలోకూడా ఎవరిని పిలుస్తారన్నదే ఉత్కంఠగా ఉంది. రాహుల్‌కు మరో ఛాన్స్ ఉంటుందా అనేది కూడా తేలాలి. ద్రవిడ్ ఆలోచనను బట్టిచూస్తే ఆవేశ్‌ఖాన్‌పై వేటుపడే అవకాశం ఉంది. కెఎల్‌రాహుల్‌కు మరో అవకాశం దక్కవచ్చు. జడేజాస్థానంకోసం అక్షర్‌పటేల్, దీపక్ హుడాల్లో ఒకరు వస్తారు. పటేల్ జడేజాలాగే లెఫ్టార్మ్ స్పిన్నర్, ఎడమచేతి వాటం బ్యాటర్. స్పిన్నర్లను ఎదుర్కోవాలంటే ఎడంచేతి బ్యాటర్లు జట్టులో ఉండాలి. పంత్‌రూపంలో ఒకరు ఉన్నా మరొకబ్యాటర్ ఉంటే మంచిది. అదేక్రమంలోచూస్తే జడేజా స్థానంలో అక్షర్‌పటేల్ బరిలోకి దిగుతాడు. లేదంటే దీపక్ హుడాకు ఛాన్స్ దక్కుతుంది. అదేసమయంలో పాకిస్థాన్‌కూడా బలంగా ఉంది. రిజ్వాన్ సూపర్‌ఫామ్‌లో ఉండటం, ఫకర్‌జమాన్ కూడా ఫామ్‌లోకి రావడం జట్టుకు కలిసొస్తుంది. నసీంషా, రావూఫ్ షాదాబ్‌ఖాన్, నవాజ్‌రూపంలో జట్టులో నాణ్యమైన బౌలర్లుఉన్నారు. అయితే బాబర్‌ఆజమ్ ఫామ్ కొంచెం ఆందోళన కలిగిస్తోంది. మరోసారి రెండుజట్లమధ్య గట్టిపోటీ మాత్రం ఖాయం అనిచెప్పాలి. భారత్‌జట్టులో కెఎల్‌రాహుల్/దీపక్‌హుడా, రోహిత్‌శర్మతోపాటు కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రిషబ్‌పంత్, దినేశ్ కార్తీక్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, చాహల్, అర్షదీప్‌సింగ్‌లుంటారని అంచనా.



## టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పిన

# సెరెనా విలియమ్స్

**న్యూయార్క్:** టెన్నిస్‌లో ఒక శకం ముగిసింది. అమెరికన్ టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ టెన్నిస్‌కు వీడ్కోలుపలికింది. కొన్ని నెలలక్రితమేయుఎస్ ఓపెన్ తర్వాత టెన్నిస్‌కు గుడ్‌బై చెపుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం జరిగినమహిళల సింగిల్స్ మూడోరౌండ్‌పోరులో సెరెనా విలియమ్స్ 7:5, 6:7, 6:1తో ఆస్ట్రేలియా స్టార్ అజ్లా తొమిజనోవిచ్‌చేతిలో ఓటమి పాలయింద. మూడుసెట్లపాటు హోరాహోరీసాగిన ఈమ్యాచ్‌లో సెరీనాకు ఓటమి తప్పలేదు. 16 ఏళ్ల వయసులో అక్క వీనస్ విలియమ్స్ అడుగుజాడల్లో నడుస్తు సెరెనా ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్‌గా 1995లో అడుగుపెట్టింది. ఆరంభంలో పెద్దగా విజయాలు సాధించలేకపోయినా 1999లో యుఎస్ ఓపెన్ గ్రాండ్ స్లామ్‌ను నెగ్గి తన టైటిల్‌వేటను ప్రారంభించింది. తనకెరీర్‌లో ఏకంగా 23 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గి రికార్డు సాధించింది. టెన్నిస్ స్టార్లుగా ఉన్న రాఫెల్ నాదల్, నొవాక్ జోకోవిచ్, రోజర్ ఫెదరర్‌కూడా సెరెనాకంటే తక్కువ టైటిల్స్ నెగ్గినవారే. సెరెనా తన చివరి గ్రాండ్‌స్లామ్‌ను 2017లో సాధించింది. మార్గరెట్‌కోర్ట్ రికార్డును సెరెనా బద్దలు కొడుతుందని భావించినా ఒక్కటైటిల్ దూరంలో నిలిచిపోయింది. తన కెరీర్‌లో ఆస్ట్రేలియా ఓపెన్‌ను ఏడుసార్లు, ఫ్రెంచ్ ఓపెన్‌ను మూడుసార్లు వింబుల్డన్‌ను ఏడుసార్లు,యుఎస్ ఓపెన్‌ను ఆరుసార్లు నెగ్గింది. ఇక డబుల్స్‌లో అక్క వీనస్‌తోకలిసి బరిలోకి దిగిన ఆమె అక్కడా సంచలనాలు నమోదుచేసింది. డబుల్స్ విభాగంలో సెరెనా 14 గ్రాండ్‌స్లామ్‌లు నెగ్గింది. నాలుగు ఒలింపిక్ బంగారుపతకాలను కూడా సాధించింది. 2012లో సింగిల్స్‌లో పసిడిని నెగ్గిన ఆమె 2000, 2008, 2012లలో డబుల్స్‌లోనూ ఘనతసాధించింది. సెరెనా విలియమ్స్ 2017 సెప్టెంబరు ఒకటవ తేదీ పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండునెలల గర్భిణిగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలడం సెరెనాకే సాధ్యమయింది.

## సన్‌రైజర్స్ హెడ్‌కోచ్‌గా లారా



**చెన్నై:** భారత్ టి20 లీగ్‌లో హైదరాబాద్ ఫ్రాంచైజీ కొత్తసీజన్‌కు కొత్తకోచ్‌ను నియమించుకుంది. గత సీజన్‌వరకూ సలహాదారు బ్యాటింగ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వహించిన విండీస్ మాజీ ఆటగాడు బ్రియాన్ లారాను ప్రధానకోచ్‌గా నియమించింది.ప్రస్తుత ప్రధాన కోచ్ టామహూడీని హైదరాబాద్ ఫ్రాంచైజీ పక్కన పెట్టింది. ఈక్రమంలో టామ్‌మూడీ సేవలు ఏవిధంగా వినియోగించుకుంటుందో ఫ్రాంచైజీ వెల్లడించ లేదు. క్రికెట్ దిగ్గజం బ్రియాన్‌లారాను వచ్చేసీజన్ కోసం హైదరాబాద్ ప్రధానకోచ్‌గా నియమించామని ట్వీట్‌చేసింది. టామ్‌మూడీ ప్రధాన కోచ్‌గా ఉన్న 2013:2019వరకూ హైదరాబాద్ విజయాలతో దూసుకుపోయింది. 2016లో టైటిల్‌ను సొంతంచేసుకుంది. 2020, 21లో మూడీ హైదరాబాద్ ఫ్రాంచైజీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. ఇక గత సీజన్‌లో లక్ష్మణ్‌స్థానంలో మూడీ ప్రధాన కోచ్‌బాధ్యతలు తిరిగిచేపట్టాడు. అయితే గతసీజన్‌లో మాత్రం హైదరాబాద్ ఎనిమిదోస్థానంలో టోర్నీని ముగించింది. మూడీ కాంట్రాక్టును పొడిగించకుండా ఆతని స్థానంలో బ్రియాన్ లారాను నియమించింది. ఇప్పటికే రెండుదఫాలుగా మూడీ కాంట్రాక్టుపొడిగించిన సన్‌రైజర్స్ మూడోసారి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే టామ్‌మూడీ వచ్చే ఏడాదిజనవరిలో ప్రారంభం అయ్యే ఇంటర్నేషనల్ లీగ్ ట్వంటీ20కి డిజర్ట్ వైపర్స్ టీమ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఐపిఎల్,ఎఎల్టీకి ఒకేసారి సేవలు అందించడం కష్టం అవుతున్నందు వల్లనే టామ్ మూడీకూడా సన్‌రైజర్స్‌కు స్వస్తిచెప్పినట్లు తెలుస్తోంది.

## టీమిండియా లాడ్లాస్

### సంపద సృష్టిలో బిసిసిఐకి సాటిలేరు

### పాక్ మాజీ కెప్టెన్ హాఫీజ్ తలతిక్క వ్యాఖ్యలు



**కరాచి:** సంపదసృష్టిలో భారత్ క్రికెట్‌మండలి దానికదే సాటి. ఎవరైతే స్పాన్సర్‌షిప్ ఎక్కువ ఉండి క్రికెటర్లు బాగారాణిస్తారో వారికే ఆదరణ ఎక్కువ ఉంటుంది. బిసిసిఐనుంచి పెద్దమొత్తంలో రాబడి వస్తున్నందున అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)కూడా బిసిసిఐ విషయంలో సానుకూలంగా ఉంటోందని హాఫీజ్ ఆరోపించాడు. అలాగే భారత్ జట్టు ఆడే ద్వైపాక్షిక సిరీస్‌లకుకూడా పెద్ద ఎత్తున స్పాన్సర్స్ దొరుకుతున్నారని హాఫీజ్ చెప్పాడు. పాకిస్థాన్‌కి ఆవిధమైన సపోర్టు లభించడం లేదని హాఫీజ్ పెదవి విరిచాడు. సొసైటీలోఎవరైతే బాగా సంపాదిస్తున్నారో వారిని అందరూబాగాప్రేమిస్తారు. ఆతడిని ఎక్కువమంది ఇష్టపడుతుంటారు. దాంతో అందరినుంచి ఆతనికే ఎక్కువగా ముద్దులు కూడా వస్తాయి. భారత్‌కూడా ఇపుడు క్రికెట్‌లో ఎక్కువ సొమ్ములు ఆర్జిస్తోంది. టీమిండియా ఎక్కడ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడినాజాక్‌పాట్‌గా స్పాన్సర్‌షిప్ లభిస్తోంది. ఈ విషయాలు ఎవ్వరు కాదనలేని వాస్తవం, అందుకే టీమిండియాను లాడ్లాస్ అని పిలుస్తా. అని హాఫీజ్ వ్యాఖ్యలుచేయడంతో టీమిండియాఫాన్ మొత్తంరివర్స్ జోకులతో హాఫీజ్‌ను ఒక ఆటాడేసుకుంటున్నారు. షోలో యాంకర్ భారత్ బాగా ఆడుతోంది కాబటి వాళ్లు అందరికీ ఇష్టలయ్యారా లేక బాగా సంపాదిస్తున్నందుకా అని ప్రశ్నిస్తే ఆతడు అది రెండో విషయం అంటూ సమాధానం దాటవేసాడు.

## హైక్యాచ్‌తో ఫుట్‌బాలర్ గిన్నెస్ రికార్డు



**కాన్‌బెర్రా:** క్రికెట్‌లో హైక్యాచ్‌లు, హై ఓల్టేజి గోల్డెన్ డక్‌లు తరచూ చూస్తాం. అయితే ఫుట్‌బాల్‌లో హైక్యాచ్‌లు ఎప్పుడూ చూడలేదు. అలాంటిది గిన్నిస్ ప్రపంచరికార్డులు సాధించేదిశగా ఒక ఫుట్‌బాలర్ అత్యంత ఎత్తునుంచి వచ్చినబాల్‌ను ఒడిసిపట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన మాజీ ఫుట్‌బాల్ స్టార్‌బ్రెండన్ ఫెవోలా అత్యంతఎత్తునుంచి విసిరిన ఫుట్ బాల్‌ను అందుకుని రికార్డుసాధించాడు. హెలికాప్టర్‌లో వెళ్లిన బృందం దాదాపు 727.98 అడుగుల ఎత్తునుంచి బంతిని విసిరితే బ్రెండన్ పవోలా అలవోకగా పట్టుకున్నాడు. దీనితో 2021లో అమెరికన్ ఫుట్‌బాల్ ఆటగాడు రికార్డును బ్రేక్ చేసాడు. అంతకుముందు అమెరికన్ ఫుటల్‌బాలర్ రాబ్‌గ్రోన్‌కోవస్కీ 600 మీటర్ల ఎత్తునుంచి విసిరిన బంతిని అందుకుని గిన్నీస్ రికార్డునమోదుచేయగా తాజాగా ఆరికార్డును బ్రెండన్ పవోలా బద్దలుకొట్టి తనపేరిట లికించుకున్నాడు. దీనికి సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## వరల్డ్ నంబర్ 5 స్థానానికి భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనేది మరోసారి రుజువైంది. తన సామ్రాజ్యవాదంలో భారతవనరులను ఏకంగా 200 సంవత్సరాల పాటు కొల్లగొట్టిన బ్రిటన్ ఆర్థికంగా నేడు వెనకబడింది. ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదుగుతున్న భారత్ యూకేను వెనక్కి నెట్టింది. దీనిపై యావత్ భారత్‌తో పాటు వ్యాపారవేత్తలు కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 2008లో వచ్చిన ఆర్థిక మాంద్యం అనేక దేశాలను అతలాకుతలం చేసింది. దాని తర్వాత మళ్లీ కరోనా కారణంగా ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలుమళ్లీ మందగించాయి. వీటికి తోడు కోలుకుంటున్న సమయంలోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం ఊపందుకుంది. సరఫరా వ్యవస్థలు స్తంభించడం, ఇబ్బందులకు గురికావడం వల్ల ఉత్పాదకత మళ్లీ దెబ్బతింది. కరోనా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా అగ్రరాజ్యాలుగా పరిగణించబడే టాప్-10 దేశాల్లో భారీ మార్పు వచ్చింది. అయితే రష్యాకు మిత్రదేశంగా ఉన్న భారత్ సహా పలు దేశాలు మాత్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయి. దీంతో ప్రపంచంలోని టాప్-10 ఆర్థిక దేశాల జాబితాలో 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఇప్పుడు 6వ స్థానానికి పడిపోయింది. యూకేను వెనక్కినెట్టి భారత్ ఆస్థానాన్ని దక్కించుకుంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం అధ్వాన్న స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల కారణం గా 5వ స్థానంలో ఉన్న బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ 6వ స్థానానికి దిగజారింది. అక్కడి ప్రభుత్వం నుంచి చాలా మంది మంత్రులు రాజీనామా చేశారు. కొత్త ప్రధాన మంత్రి ఎవరు అనే రేసులో లిజ్ ట్రస్ ముందంజలో ఉండగా, బ్రిటన్ భారతీయుడైన రిషి సునక్ వెనుకంజలో ఉన్నారు.



## మూడో రోజూ తగ్గిన పసిడి ధరలు



**ముంబై, సెప్టెంబరు 3:** గత మూడు రోజులుగా బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ మూడు రోజుల్లో తులం బంగారంపై ఏకంగా రూ.900కుపైగా తగ్గింది. ఇక శనివారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాములకు రూ.170 వరకు తగ్గింది. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.46,550, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,780గాఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. చెన్నైలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,950గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.51,220 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,450 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,670గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,620గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,400గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,620గా ఉంది. ఇక వెండి విషయానికి వస్తే రెండు రోజులుగా తగ్గుముఖం పట్టినా, శనివారం మాత్రం స్థిరంగా కొనసాగాయి. అయితే ఇది తెలుగు రాష్ట్రాలకే పరిమితం ఢిల్లీలో మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.700 పెరిగింది. శనివారం న్యూఢిల్లీలో కిలో వెండి ధర రూ.52,300 కాగా, ముంబైలో రూ.52,300 వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.


# వాణిజ్యం

## రూ.1.14 లక్షల కోట్ల ఐటి రీఫండ్

**ముంబై, సెప్టెంబరు 3:** ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31, 2022 మధ్య 1.97 కోట్ల కంటే ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులకు రూ.1.14 లక్షల కోట్లకుపైగా టాక్స్ రీఫండ్‌లను జారీచేసినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) 1,96,00,998 కేసుల్లో రూ.61,252 కోట్ల రీఫండ్‌లను జారీ చేసింది. 1,46.871 కేసుల్లోరూ.53,158 కోట్ల కార్పొరేట్ పన్ను రీఫండ్‌లు జారీచేసినట్లు ఆ శాఖ వెల్లడించింది. యేడాది క్రితంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెల్లో కార్పొరేట్ పన్ను వసూళ్లు 34శాతం వేగవంతమైన వృద్ధిని కనబరిచినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. సిబిడిటి చైర్మన్ నితిన్ గుప్తా మాట్లాడుతూ, బడ్జెట్‌లో రూ.14.20 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం ప్రత్యక్ష పన్ను వసూళ్ల ట్రెండ్ చాలా ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు.




## చైనా లోన్ యాప్స్‌కు ఇడి షాక్




**బెంగళూరు, సెప్టెంబరు 3:** ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలు రేజర్‌పే, పేటిఎం, క్యాష్‌ఫ్రీ సంస్థలకు చైనీస్ లోన్ యాప్‌ల అక్రమ దందా సెగ చుట్టుకుంటోంది. కర్ణాటక రాజధాని నగరంలో ఆరు ప్రాంగణాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ భారీ సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో చైనీయుల నియంత్రణలో ఉన్న ఈ సంస్థల ఖాతాల్లోని రూ.17 కోట్ల విలువైన నిధులను స్వాధీనం చేసుకున్నట్లు ఇడి తెలిపింది. పేటిఎం పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్, రేజర్‌పే, క్యాష్‌ఫ్రీ పేమెంట్స్‌కు చెందిన బెంగళూరులోని పలు ఆఫీసుల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇడి శనివారం తెలిపింది. ఇండియాకు చెందిన వారి నకిలీ ఐడీలతో, డమ్మీ డైరెక్టర్లుగా అవతరించి అనుమానిత, చట్టవిరుద్ధమని ఆదాయాల్ని ఆర్జిస్తున్నారని ఇడి ఆరోపించింది. మొబైల్ ద్వారా తక్కువ మొత్తంలో లోన్ ఎరవేసి, ఆ తర్వాత వారిని తీవ్రంగా వేధించడం లాంటి వాటికి సంబంధించి అనేక సంస్థలపై, వ్యక్తులపై బెంగళూరు పోలీస్ సైబర్ క్రైమ్ స్టేషన్ దాఖలు చేసిన 18 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కేసును రూపొందించినట్లు ఇడి తెలిపింది. కాగా పేటిఎం, రేజర్‌పే సహా దేశంలోని పలు పేమెంట్ గేట్‌వే కంపెనీలపై ఇడి ఇప్పటికే నిఘా పెట్టిన విషయం విదితమే.

## విశ్వ విపణిలో క్రూడ్ ధరల పతనం




**ముంబై, సెప్టెంబరు 3:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 93.28 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 87.16 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. ఈ మధ్యకాలంలో స్థిరంగా ఉంటూ వచ్చిన క్రూడాయిల్ ధరలు శనివారం మాత్రం నేలచూపులు చూశాయి. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాహనదారులకు ఎలాంటి ఊరట కల్పించట్లేదు. 100 డాలర్ల దిగువన క్రూడాయిల్ ధరలు చేరితే సాధారణంగా ఇంధన ధరలను తగ్గించడం ఆనవాయితీగా భావిస్తుంటారు. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదు. చాలా రోజులుగా 100 డాలర్లకు దిగువనే బ్యారెల్ ధర కొనసాగుతున్నా కేంద్రం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడంపై దృష్టిసారించట్లేదు. శనివారం ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కి దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.28 నుంచి రూ.94.28 పైసలకు పడిపోయింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదయ్యాయి.

## లింక్డ్ ఇన్‌కు శంతను దేశ్ పాండే గుడ్‌బై

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఉద్యోగాల్లోకి కొత్తగా ప్రవేశించే ఫ్రెషర్లను ఉద్దేశించిచేసిన సూచన కారణంగా బాంబే షేవింగ్ కంపెనీ సిఇఒ శంతను దేశ్ పాండే తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, ఏకంగా ప్రొఫె షనల్స్ నెట్‌వర్క్ లింక్డ్ ఇన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఫ్రెషర్లు మొదట్లో 4-5యేళ్లపాటు, రోజుకు 18 గంటల పాటు పనిచేయాలని దేశ్ పాండే సూచించారు. దీనికి నెటిజన్లు విమర్శలతో విరుచుకుపడ్డారు. అంతేకాకుండా దేశ్ పాండే తల్లిదండ్రులకు సైతం మెస్సేజ్‌లు పంపుతున్నారు. దీంతో దేశ్ పాండే తన తాజా స్పందనను వ్యక్తం చేశారు. లింక్డ్ ఇన్ పై చివరి పోస్ట్ పెట్టారు. లింక్డ్ ఇన్‌పైఇదే నా చివరి పోస్ట్. నా పోస్ట్ బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి. సందర్భాన్ని, సూక్ష్మభేదాన్ని నేను అర్థం చేసుకున్నాను అని దేశ్ పాండేపేర్కొన్నారు. మీ కుమారుడు బానిస స్వభావం కలిగిన యజమాని అంటూ తన తల్లిదండ్రులకు కొందరు సందేశాలు పంపినట్లు వెల్లడించారు. నిజానికి కెరీర్ ఆరంభంలో అధిక సమయం పాటు కష్టించి పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టొచ్చని, తద్వారా మంచి పునాది వేసుకోవచ్చన్నదే దేశ్ పాండే ఉద్దేశ్యం. కానీ ఫ్రెషర్లు ఉద్యోగం- వ్యక్తిగత జీవనానికి సమ ప్రాధాన్యం ఇవ్వకుండా నిరుత్సాహపరుస్తున్నారంటూ కొందరు తప్పుబట్టడం ఆయన్ను బాధకు గురిచేసింది.

## బిల్‌గేట్స్‌కు భారత్ కోర్టు నోటీసులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికా దిగ్గజ వ్యాపారవేత్త బిల్‌గేట్స్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన కుమార్తె కరోనా టీకా వల్లే మరణించిందంటూ ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఈ తరుణంలో బిల్‌గేట్స్, సెరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ), డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా (డిజిసిఐ), మహారాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి బాంబే హైకోర్టు నోటీసులు జారీచేసింది. తన కుమార్తె మరణానికి 'వ్యాక్సిన్ డెత్' కారణ మంటూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇవ్వవలసిందిగా బాంబే హైకోర్టు పైన పేర్కొన్న వారికి నోటీసులు జారీచేసింది. ఆ వ్యక్తి తన అభ్యర్థనలో కుమార్తె మరణానికి కోవిషీల్డ్ టీకా కారణమంటూ నిందించాడు. భారతీయ వ్యాక్సిన్ తయారీదారు నుంచి రూ.వెయ్యి కోట్ల నష్టపరిహారాన్ని డిమాండ్ చేశాడు. సదరు వ్యక్తి అభ్యర్థనపై సమాధానం చెప్పాలంటూ కోర్టు బిల్‌గేట్స్, సీరమ్ ఇనిస్టిట్యూట్, డిజిసిఐ బాంబే హెచ్‌సి నోటీసు అందుకుంది. దీంతో ప్రపంచ కుబేరుడి పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. పిటీషనర్ దిలీప్ లున్వత్ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఈ పిటిషన్‌పై ప్రతివాదులు గా చేర్చబడ్డారు. ఆగస్టు 26న పిటీ షన్‌లోని ప్రతి వాదు లందరికీ న్యాయ మూర్తులు ఎస్వీ గంగాపూర్వాలా, మాధవ్ జామ్దార్‌లతో కూడినడివిజన్ బెంచ్ నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.